జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, ఏప్రిల్ 2024 ‖ ఎడిటర్ : మార్తి సుబ్రహ్మణ్యం



ముస్లింల రిజర్వేషన్ రద్దు ..

## జగన్ తప్పుడు ప్రచారం

నెల్లూరులో ముస్లిం సోదరులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

9లో..


### ఆంధ్రుల సాక్షిగా అంతా అబద్ధమే చెబుతాం...

# నిజం చెప్పం!

- తుస్సుమన్న జగన్ మేనిఫెస్టో
- మద్యనిషేధ హామీతోనే ఎత్తిపోయిన నమ్మకం
- మద్యనిషేధం తర్వాతనే ఓట్లు అడుగుతానన్న జగన్
- భగవద్గీత-ఖురాన్-బైబిల్‌పై ప్రమాణం
- సీపీఎస్‌పై మొదలైన మోసం మద్యపాన నిషేధం వరకూ
- జగన్‌కు తెలియక సీపీఎస్‌పై హామీ ఇచ్చారన్న సజ్జల
- మెగా డీఎస్సీపై నాలుకమడతేసిన జగన్
- అటకెక్కిన అవుట్‌సోర్సింగ్/కాంట్రాక్టు ఉద్యోగుల రెగ్యులరైజేషన్
- పోలవరంపై పనిచేయని జగన్, మంత్రుల కాకిలెక్కలు
- మేనిఫెస్టోను జనం నమ్మరంటున్న వైసీపీ అభ్యర్థులు



(మార్తి సుబ్రహ్మణ్యం)



'భగవద్గీతపై ఒట్టేసి అంతా నిజమే చెబుతా. అబద్ధం చెప్పను' ఇది కోర్టులో ప్రమాణం చేసే సందర్భం.

'భగవద్గీత, ఖురాన్, బైబిల్ సాక్షిగా అంతా అబద్ధమే చెబుతాం. నిజాలు అసలు చెప్పం'

– ఇది వైసీపీ అధినేత, ఏపీ సీఎం జగన్ తాజా తన పార్టీ మేనిఫెస్టో విడుదల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన సందేశం.

తమ అధినేత జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో చూసి వైసీపీ శ్రేణులే పెదవి విరుస్తున్నారు. ఎందుకంటే.. గతంలో ఇచ్చిన హామీలే 80 శాతం వరకూ నెరవేర్చలేదు కాబట్టి.

"సంపూర్ణమద్యనిషేధం చేసిన తర్వాతనే మళ్లీ మిమ్మల్ని ఓట్లు అడుగుతా. కేవలం దానిని స్టార్‌హోటళ్లకే పరిమితం చేస్తా. నా అక్కచెల్లెమ్మలు షిక్కటి షిరునవ్వులు షిందించాలి" అని గత ఎన్నికల ముందు చేసిన జగన్ చేసిన వాగ్దానం. అట కెక్కింది. మద్యపాన నిషేధం చేస్తానని భగవద్గీత–బైబిల్–ఖురాన్‌పై ఒట్టేసి, ఎన్నికలకు వెళుతున్న జగన్‌కు వాటిపై ప్రమాణం చేసే నైతక అర్హత ఎక్కడిదన్నది విపక్షాల ప్రశ్న.

పైగా గత ప్రభుత్వంలో కంటే రేట్లు పెంచి, నాసిరకం మద్యం జనంలోకి వదిలారు. తన పార్టీ 'పెద్దరెడ్లకు' డిస్టలరీస్ అప్పగించి, చెన్నై తమ్ముడు అనిల్‌రెడ్డి ఆధ్వర్యాన వేల కోట్ల ఆదాయం జేబులోకి మళ్లించారన్న విపక్షాల ఆరోపణకు, ఇప్పటిదాకా జవాబు ఇచ్చే ధైర్యం చేయలేకపోయారు. అదొక్కటే కాదు. సంక్షేమపథకాలకు మద్యం ఆదాయమే ప్రధాన మార్గంగా మార్చారు.

మద్యనిషేధం చేస్తామని హామీ ఇచ్చి.. మద్యం తాగాలని కోరిక లేకుండా షాక్ కొట్టేంత ధరలు పెంచామని అసెంబ్లీలో చెప్పి.. చివరకు మద్యనిషేధం లేకుండానే ఎన్నికలకు వెళుతున్న తమను, ప్రజలు ఎలా నమ్ముతారని వైసీపీ కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. 'పైన జగన్ సార్ ఏవో హామీలిస్తారు. దాని అమలుకోసం ప్రతిపక్షాలు నిల దీస్తాయి. ఇవన్నీ కింద స్థాయిలో పనిచేసే మాకు శిక్షలాంటివి. వాటిని అనుభవించేది మేమే. ఇప్పుడు మహిళలు మద్యనిషేధం ఏమైందని మమ్మల్ని నిలదీస్తుంటే సిగ్గుతో తల దించుకోవాల్సి వస్తోంది" అని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థులు వాపోతున్నారు.

గత ఎన్నికల ప్రచారంలో తామంతా అవుట్‌సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగులను సమీకరించి.. వారిని పాదయాత్రకు వచ్చిన జగనన్న దగ్గరకు తీసుకువెళ్లిన

మిగతా.. 2లో



## రాయలసీమ ద్రోహి

# జగన్ రెడ్డి

- మంత్రాలయంలో వలసలకు అడ్డుకట్ట వేస్తాం
- సూపర్ సిక్స్ - సక్సెస్ - జగన్ రెడ్డి మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్
- బోయ, కురబ సామాజిక వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చింది టిడిపినే
- జగన్ ప్యాలెస్ కొల్లగొట్టి పేదల పొట్ట నింపడమే క్లాస్ వార్
- రాజకీయ పిచ్చితో గత నెలలో 33 మంది పింఛన్ దారులను పొట్టన పెట్టుకున్న జగన్
- రాయలసీమలో పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసే బాధ్యత నాది
- మంత్రాలయం ప్రజాగళం సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

మంత్రాలయం,మహానాడు:

మంత్రాలయంలో మార్పు వస్తుంది. మంత్రాలయం నియోజకవర్గానికి రాబోయేవి అన్ని మంచి రోజులే. అది మీ అందరికి నా భరోసా. గురురాఘవేంద్ర స్వామి ఆశీస్సులతో రాష్ట్రానికి మంచి జరగాలి. ఖాధర్ లింగ స్వామి, ఉరకొండ ఈరన్న స్వామి ఆశీస్సులు కూడా మెండుగా ఉండాలి. గతంలో ఆ దేవాలయానికి రూ.8.50 కోట్లు ఇచ్చి అభివృద్ధి చేశాం. రేపు జరిగే ఎన్నికల్లో వైసీపీని చిత్తుచిత్తుగా ఓడించడానికి మీరంతా సిద్ధంగా ఉన్నారు.

మన మీటింగ్‌లు గలగల జగన్ మీటింగ్‌లు వెలవెల. దీనిని బట్టి గెలుపు కూటమిదే అని అర్థమౌతుంది. కురవ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తికి అభ్యర్థిగా అవకాశం కల్పించాం. అదే విధంగా మంత్రాలయానికి బోయ వర్గానికి చెందిన రాఘవేంద్ర రెడ్డిని ప్రోత్సహించాం. నాకు మంచి మిత్రుడు, పార్టీకి బాగా పని చేసిన వ్యక్తి తిక్కారెడ్డి. జగన్ రెడ్డివి అన్ని మోసాలే. మన సామాజిక న్యాయం మీరు చూస్తే పార్లమెంట్ కు కురవ అభ్యర్థి నాగరాజుకు ఇచ్చాం. అదే విధంగా ఎక్కువగా బోయ వర్గం ఎక్కువగా ఉన్నందున రాఘవరెడ్డికి ఇచ్చాం.

ఆదోనిలో డెంటల్ పార్థసారథికి ఇచ్చాం. ఆలూరులో లింగాయత్ వర్గానికి చెందిన వ్యక్తిని అభ్యర్థిగా నిలబెట్టాం. కుడమూరులో ఎస్సీ మాదిగకు ఇచ్చాం. పత్తిపాడు ఈడిగ వర్గానికి చెందన వ్యక్తికి ఇచ్చాం. కర్నూలులో వైశ్యలకు ఇచ్చాం. నంద్యాలలో ముస్లిం వర్గానికి చెందిన ఫరూక్ కి ఇచ్చాం. ఇదే నిజమైన సామాజిక న్యాయం.

మిగతా.. 9లో

ప్రజారాజ్యం విలీనానికి కన్నబాబే కారకుడు — తరువాయి 10లో

రిజర్వేషన్ల అంశంలో బీజేపీపై విషప్రచారం — తరువాయి 7లో


అధికార పార్టీకి దాసోహమైన డీజీపీ, చీఫ్ సెక్రటరీ — తరువాయి 7లో

సుజనా వెంట క్యారేజీలు మోశావ్...సిగ్గులేదా? — తరువాయి 10లో

జగన్ సీఎం కావడం కోసం ఐదేళ్లు జైల్లో మగ్గా — తరువాయి 2లో

### ఏప్రిల్ నెల పింఛన్లు మే 1వ తేదీనే బ్యాంక్ ఖాతాల్లోనే జమ

బ్యాంక్ ఖాతాలు లేని వారికి వారి ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ



3లో

### పశ్చిమకు ముఠా మేస్త్రిని

పశ్చిమ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు- బీమా సౌకర్యం

ముఠా కార్మికులకు సుజనా చౌదరి హామీ



3లో

### ఆంధ్రులు తలెత్తుకు తిరిగేలా అమరావతి నిర్మిస్తాం

మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారాలోకేష్



4లో

### బ్యాండేజ్ తీశాక బయల్పడిన జగన్నాటకం



5లో

### బాబాయ్ కోసం అబ్బాయ్!

పవన్ విజయం కోసం హీరో వరుణ్ తేజ్ ప్రచారం

అప్పులు చేసి మరీ రైతులకు పవన్ సాయం

ఈ ఎన్నికల్లో గెలిస్తే మరింత సేవ చేస్తాడని ఓటర్లను కోరిన వరుణ్ తేజ్



6లో

### ఎన్నికల కదనరంగంలోకి "యువగళం" సారథి

- 30వ తేదీ నుంచి నారా లోకేష్ సుడిగాలి పర్యటన
- రాష్ట్రవ్యాప్తంగా యువతతో ముఖాముఖి సభలు

అమరావతి:

జగన్మోహన్ రెడ్డి అరాచకపాలనపై ప్రజలను చైతన్యం చేస్తూ యువగళం పేరుతో గత ఏడాది రాష్ట్రవ్యాప్తంగా 3132 కి.మీ.ల మేర పాదయాత్రచేసిన యువనేత నారా లోకేష్... ఈనెల 30వతేదీ నుంచి ఎన్నికల కదన



రంగంలోకి అడుగు పెట్టబోతున్నారు. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం యువతను సంసిద్ధం చేయడమే లక్ష్యంగా లోకేష్ రాయలసీమ, దక్షిణ కోస్తా జిల్లాల్లో వారంరోజులపాటు సుడిగాలి పర్యటన చేయనున్నారు.

30వ తేదీన ఒంగోలులో ప్రారంభం కానున్న యువనేత లోకేష్ పర్యటన... మే 6వతేదీన ఏలూరు వరకు కొనసాగనుంది. ఈనెల 30వతేదీన ఒంగోలు, మే 1న నెల్లూరు, 2న రాజంపేట, 3న కర్నూలు, 4న నంద్యాల, 5న చిత్తూరు, 6న ఏలూరులో యువగళం సభలు కొనసాగుతాయి. ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుంచి 6గంటలవరకు

మిగతా.. 2లో

## రిజర్వేషన్లకు ఆరెస్సెస్ వ్యతిరేకం కాదు

- అసమానతలు తొలిగే వరకూ రిజర్వేషన్లు ఉండాల్సిందే
- మాపై అంతా దుష్ప్రచారమే
- రిజర్వేషన్లపై స్పష్టత ఇచ్చిన సంఘ్ చీఫ్ మోహన్ భగవత్

హైదరాబాద్, మహానాడు:



దేశంలో రిజర్వేషన్ల కొనసాగింపు విషయంలో తమపై చేస్తున్న విష ప్రచారం మీద రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్ సంఘ్ చాలక్ మోహన్ భగవత్ హైదరాబాదులో స్పందించారు. రిజర్వేషన్ల విషయంలో ఆరెస్సెస్ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. వాటిని తాము పూర్తిగా సమర్థిస్తున్నామని, అసమానతలు తొలిగే వరకూ రిజర్వేషన్లు కొనసాగాలని తేల్చిచెప్పారు. స్వార్థం కోసమే సంఘ్‌పై ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తున్నారన్నారు. వివాదం లేపి, లబ్ధి పొందాలని చూస్తున్నారని, వివాదంతో తమకు సంబంధం లేదని మోహన్ భాగవత్ అన్నారు. హైదరాబాదు నాదర్‌గుల్‌లో

మిగతా.. 8లో

## కేసీఆర్, కేటీఆర్ గుండు పగలగొట్టడమే మిగిలింది

- రైతులకు రుణమాఫీ చేయొద్దా?
- బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీతో ఒప్పందం
- బీజేపీతో వైరం ఉంటే మల్లారెడ్డిని సస్పెండ్ చేయాలి
- రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్, మహానాడు:



ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్లు కల్పించింది కాంగ్రెస్. 1978లో ఓబీసీలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు బీపీ మండల్ కమిషన్ ఏర్పాటు చేసింది. బీపీ మండల్ కమిషన్ బీసీలకు 27శాతం ఇవ్వాలని సూచించింది. ఆనాడు ఆరెస్సెస్ అనుకూల వర్గాలు ఈ రిజర్వేషన్లను వ్యతిరేకించాయి. సుప్రీంకోర్టు కూడా మండల్ కమిషన్ నివేదికను సమర్థించింది. రిజర్వేషన్లు 50శాతం మించకుండా అమలు చేయాలని తెలిపింది.

జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు అమలు చేయాలని రాహుల్ గాంధీకి ప్రజల నుంచి విజ్ఞప్తులు వచ్చాయి. బీసీ కులగణన చేపట్టి జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పిస్తామని రాహుల్ గాంధీ

మిగతా.. 8లో

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024

# కూటమి కోసం 'విజయం'

## పాటలను విడుదల చేసిన టిడి జనార్దన్

మంగళగిరి,మహానాడు: తెలుగుదేశం–జనసేన–బిజెపి పార్టీల అభ్యర్థుల విజయానికి దోహద పడేలా టి డి పి సాంస్కృతిక విభాగం రాష్ట్ర మాజీ నాయకులు ప్రముఖ సినీ నటులు,రచయత డాక్టర్ చిట్టినేని లక్ష్మీనారాయణ రచించి,సంగీతం సమాకూర్చిన 'విజయం' అనే వీడియో సాంగ్‌ను హైదరాబాద్‌లోని టీడీపీ జాతీయ కార్యాలయంలో టీడీపీ పాలిట్‌బ్యూరో సభ్యులు టీడీ జనార్దన్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గీత రచయత డా.చిట్టినేని లక్ష్మీనారాయణ,మాజీ తెలుగు యువత కార్యదర్శి బత్తుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఈ వీడియో గీతం ప్రజల్ని ఉత్సాహ పరచి, కూటమి అభ్యర్థుల విజయానికి దోహద పడుతుందని రచయత, దర్శకులు అయిన డా.చిట్టినేనిని టిడి జనార్దన్ అభినందించారు.



# ఆంధ్రుల సాక్షిగా అంతా అబద్ధమే చెబుతాం... నిజం చెప్పం!

(మొదటిపేజీ తరువాయి..)

రోజులను వైసీపీ కార్యకర్తలు గుర్తు చేస్తున్నారు. అప్పుడు వాళ్ల ఉద్యోగాలను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చారు. వాళ్లు కూడా నిజమేనను కుని మాకు ఓట్లేశారు. ఇప్పుడు ఐదేళ్లయింది. ఇంతవరకూ వాళ్లను పర్మినెంట్ చేయలేదు. వాళ్లేమో మేం ఎదురుపడినప్పుడల్లా మా సంగతేమిటని నిలదీస్తున్నారు. మరి వాళ్లు జగనన ఎన్ని కబుర్లు చెప్పినా, మళ్లీ మా పార్టీకి ఎందుకు ఓటేస్తారు" అని వైసీపీ కార్యకర్తలు తలపట్టుకుంటున్నారు.

గతంలో చంద్రబాబునాయుడు పాత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని, ఉద్యోగులను చాలా గౌరవించారు. వారానికి ఐదు రోజులే పని కల్పించారు. భయంతో పెద్దగా పనులు కూడా చెప్పలేదు. తెలంగాణ కంటే ఐఆర్ ఎక్కువ ఇచ్చారు. ఎప్పుడు కావాలంటే ఉద్యోగ సంఘాల నేతలకు అపాయింట్‌మెంట్ ఇచ్చారు. అయినా సరే.. ఇంకా ఏదో చేస్తారన్న అత్యాశతో జగన్‌కు రెండుచేతులతో ఓట్లేసినందుకు తమ చెప్పుతో తామే కొట్టుకోవాలని ఉద్యోగ నేతలు బహిరంగంగానే మాట్లాడుతున్న పరిస్థితి.

"జగన్ వచ్చిన తర్వాత మమ్మల్ని అసలు దేకడమే మానేశారు. మాకు మహా అయితే ఈ ఐదేళ్లలో నాలుగైదుసార్లు అపాయింట్‌మెంట్ ఇస్తే గొప్ప. సజ్జలతో మాట్లాడమనేవారు. మా సమస్యలు ఆలకించే దిక్కులేదు. ఇన్నేళ్ల చరిత్రలో ఉద్యోగులు–ఉద్యోగ సంఘ నాయకులను పురుగులకంటే హీనంగా చూసిన పరిస్థితి ఎప్పుడూ లేదు. చివరకు మేం అమ్ముడుపోయే నాయకులుగా ముద్రపడింది. దానివల్ల ఒకరిద్దరు నేతలు బాగుపడ్డారేమోకానీ, మిగిలిన నేతలంతా జగన్‌కు అమ్ముడుపోయారన్న అపవాదును మాత్రం మూటకట్టుకోవలసి వచ్చింది" అని ఓ ఉద్యోగ సంఘ నేత ఆవేదన వ్యక్తం చేశారు.

ఈసారి ఉద్యోగులలో 5 శాతం ఓట్లు కూడా తమకు రావని, వైసీపీ నేతలు ఖండితంగా చెబుతున్నారు. చంద్రబాబు 43 శాతం పీఆర్సీ అమలు చేస్తే, జగన్ కేవలం 23 శాతమే ఇచ్చారని గుర్తు చేస్తున్నారు. బాబు సర్కారులో అంగన్వాడీలకు 6,300 పెంచితే, జగన్ కేవలం వెయ్యి రూపాయలే పెంచితే, మా పార్టీపై వారికి ఎలా కృతజ్ఞత ఉంటుందని వైసీపీ నేతలే ప్రశ్నిస్తున్నారు.

"అధికారంలోకి వచ్చిన వారంలోనే సీపీఎస్ రద్దు చేస్తామన్న జగన్ హామీ అమలుకాకపోవడంతో, ఉద్యోగవర్గాలన్నీ పార్టీకి దూరమయ్యాయి. దాని ఫలితం మేం అనుభవిస్తున్నాం. ఉద్యోగులను ధైర్యంగా ఓటు అడగలేని దుస్థితి. జగన్ సంగతి వదిలేయండి. మాకు ఓటేయండి అని అడుక్కోవలసి వస్తోంద'ని గుంటూరు జిల్లా వైసీపీ అభ్యర్ధి ఒకరు వాపోయారు. ఉద్యోగులు కూడా పోలింగ్ ఎప్పుడా అని ఎదురుచూస్తున్న కసి తమకు స్పష్టంగా కనిపిస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. దాదాపు వైసీపీ అభ్యర్థులందరి మానసిక పరిస్థితి ఇదే.

ఇక తమ అధినేత జగన్ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో.. ప్రధానమైనవి నెరవేర్చకుండానే కొత్త మేనిఫెస్టో విడుదల చేయడం వల్ల, ప్రజలు దానిని నమ్మే పరిస్థితి లేదని వైసీపీ అభ్యర్థులే తెల్లముఖ మేస్తున్నారు. గత ఎన్నికల ముందు 200 యూనిట్ల వరకూ ఉచిత కరెంట్ హామీ ఇచ్చి దానిని అటకెక్కించారు. పైగా బాబు హయాంలో నెలకు 200–300 రూపాయలొచ్చే కరెంట్ బిల్లు, ఇప్పుడు జగన్ జమానాలో 1500 నుంచి 2 వేలకు చేరి, షాక్ కొడుతున్న పరిస్థితిని వైసీపీ నేతలు గుర్తుచేస్తున్నారు.

ప్రతి జనవరిలో జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానని జగన్ మాట తప్పారు. ప్రత్యేకహోదాతో ఉద్యోగాల విప్లవం తీసుకువస్తానన్న జగన్, అది కూడా సాధించలేదన్న అసంతృప్తి నిరుద్యోగుల్లో ఉంది. 2021 లోగా రాయలసీమ ఉక్కుఫ్యాక్టరీ తెస్తామన్న హామీ, 2021 డిసెంబర్ లోగా పోలవరం పూర్తిచేస్తామన్న రెండు ప్రధాన హామీలు నెరవేర్చకపోవడం.. అటు రాయలసీమ వాసులు, ఇటు కోస్తా–ఉత్తరాంధ్ర ప్రజల ఆగ్రహానికి గురయింది. ఇక సచివాలయ ఉద్యోగాలు కాకుండా, 2 లక్షల 30 వేల ఉద్యోగాలిస్తామన్న జగన్ హామీ నీరుగారి పోవడంతో నిరుద్యోగులు వైసీపీపై భగ్గుమంటున్న పరిస్థితి.

బస్సు చార్జీలు తగ్గిస్తానని హామీ ఇచ్చి దానిని నాలుగుసార్లు పెంచడం, 23 వేల పోస్టులతో మెగా డీఎస్సీ ఇస్తామన్న హామీ తప్పడం, కరెంటు చార్జీలు తగ్గిస్తానని 9 సార్లు పెంచడంతో, సామాన్య–మధ్య తరగతి వర్గాలు వైసీపీకి దూరమైన వైనం. ప్రధానంగా కరెంటు బిల్లులు సామాన్య–మధ్య తరగతి వర్గాలకు షాక్ కొడుతున్నాయి.

మిగిలిన రాష్ట్రాల కంటే.. పెట్రోలు–డీజిల్ ధరలు తగ్గిస్తానని హామీ ఇచ్చిన జగన్.. మిగిలిన రాష్ట్రాల కంటే ఎక్కువ చార్జీలు వసూలు చేయడం, వాహనదారుల అసంతృప్తికి కారణమయింది. ఫలితంగా అనంతపురం, నెల్లూరు, కడప జిల్లా వాసులు తమ సరిహద్దుల్లోని కర్నాటక–తమిళనాడు, తమిళనాడు రాష్ట్రాలకు వెళ్లి, పెట్రోల్–డీజిల్ పోయించుకుంటున్న పరిస్థితి. చివరకు ఆర్టీసీ కూడా, ఆ రాష్ట్రాల్లో డీజిల్ కొట్టించుకుంటున్న వైచిత్రి. ఇవన్నీ ప్రజల్లో తమ పార్టీకి మైనస్ మార్కులేనన్నది వైసీపీ అభ్యర్ధులు అంగీకరిస్తున్నారు.

కులానికో కార్పొరేషన్ పెడతామని చెప్పి వాటిని ఏర్పాటుచేసినప్పటికీ, చైర్మన్లు–డైరక్టర్లకు ఆఫీసులు లేవు. అవి ఉన్న చోట కూర్చోడానికి కుర్చీలు లేని విషాదం. ఇది బీసీ, ఎస్సీలకు అవమానకరమైన అంశమే. ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు, మైనారిటీలకు 5 లక్షల ఉచిత రుణం, 30 లక్షలు కట్టి తాళాల గుత్తి వారి చేతుల్లో పెడతానన్న హామీ, టిడ్కో ఇళ్లు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసి ఇస్తానన్న హామీ, నియోజకవర్గానికో అనాధ ఆశ్రమం, నియోజక వర్గానికి ఒక కోల్డ్ స్టోరేజ్, 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి, చిన్న–సన్నకారు రైతులకు ఉచిత బోర్లు, 2021 లోగా విశాఖ రైల్వే జోన్ హామీలన్నీ జగన్ అటకెక్కించారన్న ఆగ్రహం, పేద–సామాన్య–మధ్య తరగతి వర్గాల్లో బలంగా నాటుకుపోయింది. ఇప్పుడు వైసీపీ అభ్యర్థుల ఆందోళన కూడా అదే.

"ఇన్ని హామీలు నెరవేర్చకుండా మళ్లీ జనంలోకి ఎలా వెళ్లాలో మాకు అర్థం కావడం లేదు. జగన్ సారయితే జనంలోకి రారు. వాళ్లముందుకు వెళ్లాల్సింది మేమే. ఇప్పటికే కరెంటు చార్జీలు, చెత్తపన్నుపై మహిళలు మమ్మల్ని ప్రశ్నలతో ఉక్కిరిబిక్కిరి చేస్తున్నారు. కాలనీలు, పేదలుండే ప్రాంతాల్లో అయితే మద్యనిషేధం గురించి మహిళలు ప్రశ్నిస్తుంటే, వారికి సమాధానం చెప్పలేక అల్లాడిపోతున్నాం. మళ్లీ ఇప్పుడు కొత్తగా మేనిఫెస్టో ప్రకటిస్తే, ప్రజలు వాటినెందుకు నమ్ముతారు? పాతవే నెరవేర్చలేదు. మళ్లీ కొత్త హామీలు నమ్మే పరిస్థితి కనిపించడం లేదు. ఈ పరిస్థితిలో మేం ఓటర్ల ముందుకెళ్లి, దణ్ణం పెట్టడం తప్ప చేసేదేమీలేద"ని వైసీపీ అభ్యర్థులు తలపట్టుకుంటున్నారు.

## బాదుడే బాదుడు..

- చెత్త పన్ను విధింపు
- ఇంటి పన్ను పెంపు
- రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు
- ఆస్థి పన్ను పెంపు.
- ఇంటర్ విద్యార్ధులకు మధ్యాహ్న భోజనం కట్
- పీజీ విద్యార్థులకు ఫీ రీయింబర్స్ మెంట్ కట్
- అన్నా క్యాంటిన్ రద్దు
- నూలు సబ్సిడీ కట్
- కరెంటు మగ్గంకు కరెంటు సబ్సిడీ కట్
- దోబి ఘాట్‌కు కరెంటు సబ్సిడీ కట్
- మత్స్యకారులకు డిజిల్ సబ్సిడీ కట్
- మత్స్యకారులకు కొనుగోలు పై సబ్సిడీ కట్
- కుమ్మరులకు మట్టి హక్కులు కట్
- వడ్డెరలకు రాతి పై హక్కులు కట్
- రజకులకు చెరువుల హక్కులు కట్
- గొల్ల, యాదవులకు గడ్డిపై హక్కులు కట్
- గిరిజనుల కు కలపపై హక్కులు కట్
- రైతుల గోల్డ్ లోన్స్‌పై వడ్డీ రాయితీ కట్
- సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి లోన్స్ కట్
- విద్యోన్నతి కట్ - నిరుద్యోగ భృతి కట్
- సంక్రాతి కానుక కట్ - రంజాన్ తోఫా కట్
- క్రిస్మస్ కానుక కట్ - డ్రిప్ ఇరిగేషన్‌పై సబ్సిడీ కట్

### ఎన్నికల కదన రంగంలోకి

# "యువగళం" సారధి

(మొదటిపేజీ తరువాయి..)

యువతతో సాగే ముఖా ముఖి సమావేశాల్లో యువతీయువకుల సందేశాలను లోకేష్ నివృత్తి చేస్తారు. యువగళం పాదయాత్ర సంద ర్భంగా యువనేత లోకేష్ యువతతో నిర్వహించిన హలో లోకేష్ కార్యక్రమానికి అనూహ్య స్పందన లభించింది. అదే తరహాలో కొనసాగే యువగళం సభలకు భారీఎత్తున యువతీయువకులు హాజరయ్యే అవకాశం ఉండటంతో కూటమి ఆధ్వర్యంలో విస్తృతమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతిరోజూ ఓ పార్లమెంటు కేంద్రంలో యువతతో నిర్వహించే ఈ ముఖాముఖి సమావేశాల్లో రాబోయే ఎన్నికల్లో వారు నెరవేర్చాల్సిన బాధ్యతపై దిశానిర్దేశం చేయనున్నారు. అయిదేళ్ల జగన్ విధ్వంసక పాలనలో రాష్ట్రం 30ఏళ్లు వెనక్కి వెళ్లిపోగా, యువత బంగారు భవిష్యత్తును నాశనం చేశారు. రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.30లక్షల ప్రభుత్వోద్యోగాలను భర్తీచేస్తానని, ప్రతిఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్నజగన్... ఎటువంటి క్యాలెండర్ ఇవ్వకుండానే అయిదేళ్లు కాలయాపన చేశారు.

జగన్మోసం కారణంగా రాష్ట్రంలో చదువుకున్న లక్షలాది యువత ఉద్యోగాల కోసం హైదరాబాద్, చెన్నయ్, బెంగుళూరు వంటి నగరాలకు వలస వెళ్లాల్సిన దుస్థితి కల్పించారు. అయిదేళ్లలో రాష్ట్రానికి కొత్తగా ఎటువంటి పరిశ్రమలు రాకపోగా, జె–ట్యాక్స్ కోసం ఉన్న పరిశ్రమలను సైతం పొరుగు రాష్ట్రాలకు తరిమేశారు. రాష్ట్రంలో పెట్టుబడి పెట్టాల్సిన భారత్ బయోటెక్, అమర్ రాజా, ఫ్యాక్స్ కాన్, జాకీ. అదానీ డాటా సెంటర్ వంటివి పక్కరాష్ట్రాలకు వెళ్లిపోవడంతో స్థానిక యువత లక్షలాది ఉద్యోగావకాశాలు కోల్పోయారు.

మూడుముక్కలాటతో అమరావతి రాజధానిని నాశనం చేయడంతో లక్షమంది ఉపాధి అవకాశాలు కోల్పోయారు. ఉద్యోగాల కల్పన విషయంలో జగన్ వైఫల్యాలను ఎండగట్టడంతో పాటు రాబోయే ఎన్నికల్లో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చాక యువతకు తాము ఏవిధంగా భరోసా కల్పిస్తామో లోకేష్ వివరిస్తారు. ప్రతిఏటా జాబ్ క్యాలెండర్, మెగా డిఎస్సీతో ఉపాధ్యాయ పోస్టులభర్తీ, ప్రభుత్వ, ప్రైవేటు, స్వయం ఉపాధి రంగాలద్వారా అయిదేళ్లలో 20లక్షల ఉద్యోగాల కల్పన, ఉద్యోగం వచ్చేవరకు యువగళం పేరుతో ప్రతినెలా 3వేల రూపాయల నిరుద్యోగ భృతి వంటి హామీలపై యువతకు అవగాహన కల్పిస్తారు.

## జగన్ సీఎం కావడం కోసం ఐదేళ్లు జైల్లో మగ్గా

- బతికి ఉండటానికి కారణం ఎస్సీ సంఘాలు, ప్రతిపక్షాలే
- టీడీపీలో చేరిన కోడికత్తి శీను



మంగళగిరి,మహానాడు: జగన్‌పై హత్యాయత్నం కేసులో బెయిల్‌పై విడుదలైన కోడికత్తి శీను తెలుగుదేశం పార్టీలో చేరారు. ఈ ఎన్నికల్లో స్వతంత్ర్య అభ్యర్థిగా పోటీ చేయాలని భావించినా, పరిస్థితులు అనుకూలించక టీడీపీలో చేరినట్లు తెలిపారు. జగన్ ముఖ్యమంత్రి కావడం కోసం చేసిన ప్రయత్నం వల్ల, ఐదేళ్లు జైల్లో మగ్గానని ఆవేదన వ్యక్తం చేశారు. తన విడుదలకు కారణమైన అన్ని పార్టీలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అన్ని పార్టీల మద్దతు లభించినా తాను అభిమానించిన వైసీపీ నుంచి మాత్రం ఎవరూ సహకరించలేదని అన్నారు. తాను బతికి ఉండటానికి కారణం ఎస్సీ సంఘాలు, ప్రతిపక్షాలేనని అన్నారు.

# అజ్ఞానాన్ని ప్రోది చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

కొవ్వొత్తులు వెలిగించండి కరోనా పారద్రోలండి. చప్పట్లు కొట్టండి, ప్లేట్లు స్పూన్లు గరిటతో గట్టిగా శబ్దాలు చేయండి. వైరస్‌ను పారద్రోలండి. కషాయాలు త్రాగండి, పూజలు చేయండి పౌష్టికాహార లోపాన్ని పారద్రోలండి. భవ్య రామమందిరం సూర్య తిలకం దర్శించండి. పునీతులవ్వండి. అశాస్త్రీయమైన భావజాలాన్ని ప్రసార మాధ్యమాలు పుంఖాను పుంఖాలుగా ప్రచారం చేస్తూ శాస్త్రీయ స్పృహ లేని, నైపుణ్యం లేని సమాజాన్ని తయారు చేస్తున్నారు. దేశ పురోగతికి ప్రతిబంధకాలైన అవిద్య అజ్ఞానం మూఢనమ్మకాలు పెంచి పోషిస్తున్నారు మోడీ అతని సైద్ధాంతిక గురువు, రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్.

రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలని వారి రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలా కాలంగా ప్రచారం చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందుకు పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక మరియు శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది. రెండవ సారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ "ఋషుల" (ఋషుల) వారసులని, కోతులు కాదని తాను నమ్ముతున్నానని చెప్పారు.

2021–2022 విద్యా సంవత్సరానికి, 9 మరియు 10వ తరగతి విద్యార్థులకు పరీక్షల సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతం సిలబస్ నుండి తొలగించబడింది. 2022–2023 నాటికి, పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి పరిణామం యొక్క అంశం పూర్తిగా తొలగించబడింది .ఇప్పుడు, లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు – వారు 11వ తరగతి మరియు 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప.ప్రస్తుత ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాల విషపూరితం చేయడం ద్వారా భారతదేశం యొక్క నైతికత పై దాడి చేస్తోంది.

పాఠ్యపుస్తకాల్లో మార్పులు ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్–రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులు భారతదేశ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ కు అనుబంధంగా ఉన్న 24,000 పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్సి ప్రపంచవ్యాప్తంగా 26 దేశాల్లో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది.అంతే కాకుండా, భారత దేశంలో 14 రాష్ట్రాలలో కనీసం 19 పాఠశాల బోర్డులు తరగతి గదులలో ఎన్సీఈఆర్టీ పుస్తకాలను ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్సీఆర్టీ యొక్క చర్యను సైన్స్ కమ్యూనిటీ తీవ్రంగా వ్యతిరేకించింది.





'ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్' శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో, ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం 'తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది' అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం "విద్యకు అపహాస్యం" అని పేర్కొంటూ, దేశవ్యాప్తంగా 1,800 మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు మరియు సైన్స్ ప్రముఖులు బహిరంగ లేఖ రాశారు. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామ ప్రక్రియపై అవగాహన కీలకం.

డార్విన్ యొక్క శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది, సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన యొక్క ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది. బిజెపి మరియు ఇతర ఆర్ఎస్ఎస్ అనుబంధ హిందూ గ్రూపులు భారతదేశంలోని 14 శాతం జనాభా కలిగిన 200 మిలియన్ల ముస్లింలను అట్టడుగున ఉంచే ప్రచారాన్ని నిర్వహిస్తున్నాయి. భారత ఉపఖండానికి శతాబ్దాలుగా ముస్లింలు పరిపాలించారనే చారిత్రక వాస్తవాన్ని తిరస్కరిం చడం, హిందూ పీడన యొక్క ప్రత్యామ్నాయ చరిత్ర సృష్టించడం ద్వారా ఆనాటి ముస్లిం పాలకులను రాక్షసులను చేయడం – ఆ ప్రచారం లోని ప్రధాన అంశాలు.

అదే ప్రచారంలో భాగంగా, 16వ మరియు 19వ శతాబ్దాల మధ్య ఉపఖండాన్ని పాలించిన మొఘలుల ప్రస్తావనలు కూడా చరిత్ర పాఠ్యపుస్తకాల నుండి తొలగించబడ్డాయి. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరణ పేరుతో 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి మాములుకులు, తుగ్లక్లు, ఖిల్జీలు వంటి ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్ళు మరియు విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ఇదే తరహాలో, ఢిల్లీ సుల్తానేట్ విస్తరణ గురించి మాట్లాడే మూడు పేజీలు మరియు "మసీదు" (మసీదు) గురించి వివరంగా వివరించే విభాగం కూడా తొలగించబడ్డాయి.

కింగ్స్ అండ్ క్రానికల్స్, ది మొఘల్ కోర్ట్స్ అనే అధ్యాయం, అక్బర్ నామా మరియు బాద్షా నామాతో సహా మొఘల్–యుగం మాన్యుస్క్రిప్ట్‌ల గురించి 12వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తొలగించబడింది. అయోధ్యలో రామ నవమి సందర్భంగా 'సూర్య తిలకం' అని పిలువబడే సూర్యకాంతి కిరణంతో రామ్ లల్లా విగ్రహం నుదుటిపై అభిషేకం చేయడంతో ఒక విశిష్ట ఘట్టాన్ని శాస్త్రజ్ఞులు ఏర్పాటు చేశారు. అత్యాధునిక శాస్త్రీయ నైపుణ్యాన్ని ఉపయోగించి, 5.8 సెంటీమీటర్ల కాంతి పుంజం రాముడి నుదిటిపై తాకింది. ఈ అద్భుతమైన దృగ్విషయాన్ని సాధించడానికి, ఒక ప్రత్యేక పరికరం రూపొందించబడింది. రామ మందిరంలో ఉన్న పది మంది భారతీయ శాస్త్రవేత్తల బృందం రామనవమి నాడు ఈ పవిత్రమైన కార్యక్రమాన్ని విజయవంతం చేసింది.

మధ్యాహ్నం 12 గంటల నుండి దాదాపు 3 నుండి 3.5 నిమిషాల వరకు, అద్దాలు మరియు లెన్స్‌ల కలయికను ఉపయోగించి సూర్యకాంతి ఖచ్చితంగా విగ్రహం నుదుటిపైకి మళ్లించబడింది. బలరాముని పై 'సూర్య తిలకం ' అంటూ బ్రాహ్మణ వాద శక్తులు సైన్సు ను దైవ మహత్తుగా అబద్ధపు కథలకు తెర లేపగా , మత రాజకీయం ఆధారంగా పని చేసే బీజేపీ ఎన్నికల కోసం వాడుకోవడం సిగ్గు చేటైన విషయం. విగ్రహాల పైన సూర్యకాంతి ప్రసరింప చేయడం దేశంలో కొత్త ఏమి కాదు ఎల్లోరా గుహల్లోని 10వగుహలో ధర్మచక్రముద్రలో వున్న బుద్ధుడి మొహమ్మీద కాంతి ప్రసరించే ఏర్పాటు 7వ శతాబ్దంలో ఏర్పాటు చేశారు. ఇతర మతాలు సైతం ఎల్లోరా లో వున్న విధంగా వివిధ రాష్ట్రంలో సూర్యకిరణాలు పడే ఏర్పాట్లు చేశారు .వీరంతా సైన్స్ ను ఉపయోగించుకొని రాతి విగ్రహాలకు అద్భుత మహత్తులుగా ప్రచారం చేస్తున్నారు.

గుడి కట్టింది విగ్రహం చేసిందీ విగ్రహానికి పూజలు అభిషేకాలు చేసేది మనిషి.గుడి నిర్మాణానికి అవసరమైన సైన్స్ అండ్ టెక్నాలజీ నీ మనుషులు సృష్టించిందే. ఆ గుడి మీద వచ్చే ప్రత్యక్ష పరోక్ష ఆర్థిక లాభం పొందేది మాత్రం పురోహితులు వ్యాపారులు. గుడి పేరుతో రాజకీయ వ్యాపారం చేసేది మాత్రం మత పార్టీ అయిన బీజేపీ పార్టీ. గుడి పేరుతో ఆర్థిక రాజకీయ సాంస్కృతిక దోపిడికి గురయ్యేది మాత్రం శ్రామిక ప్రజలు. మత బోధనలన్నీ శాస్త్ర, సాంకేతిక విజ్ఞానానికి వ్యతిరేకమైనవే. వారి మొదటి అవసరం శ్రామిక ప్రజలను మతం అనే మత్తు మందుతో దోపిడీ వర్గం దోపిడీని ప్రశ్నించకుండా, ఐక్యం కాకుండా చేయడం అనే లక్ష్యము దాగి ఉన్నది.

- డా. ముచ్చుకోట. సురేష్ బాబు
అధ్యక్షులు, ప్రజాసైన్స్ వేదిక

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024

# ఏప్రిల్ నెల పింఛన్లు మే 1వ తేదీనే

- బ్యాంక్ ఖాతాల్లోనే జమ
- బ్యాంక్ ఖాతాలు లేని వారికి వారి ఇంటి వద్దనే పింఛన్ల పంపిణీ
- పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదు
- ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్



**విజయవాడ,మహానాడు:**

ఏప్రిల్ నెల పింఛన్లు మే 1న వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందని, బ్యాంక్ ఖాతా లేని వారికి వారి ఇంటి వద్దనే పెన్షన్లు పంపిణీ చేయడం జరుగుతుందని, పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు పింఛనుదారులు రానవసరం లేదని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శశిభూషణ్ కుమార్ తెలిపారు.ఆదివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

వృద్ధాప్య, వితంతు, వికలాంగ తదితర 16 రకాల పింఛను దారులలో 75 శాతం మందికి బ్యాంకు ఖాతాలు ఉన్నాయని, వారికి పింఛన్లు మే ఒకటో తేదీనే వారి బ్యాంకు ఖాతాల్లోనే జమ చేయడం జరుగుతుందన్నారు. బ్యాంక్ ఖాతాలు లేని వారితోపాటు ఆరోగ్య సమస్యలు ఉన్నవారు, దివ్యాంగులు, బెడ్ రీడెన్ వారికి వారి ఇళ్ల వద్దనే మే 1 నుండి 5 తేదీ వరకు సచివాలయ ఉద్యోగుల ద్వారా పింఛన్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.

పింఛన్దారులు ఎవ్వరూ పింఛన్ల కోసం సచివాలయాల వద్దకు రానవసరం లేదన్నారు. ఇదేవిధంగా మే నెల పింఛన్లు కూడా జూన్ 1 వ తేదీనే పింఛన్దారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని శశిభూషణ్ కుమార్ తెలిపారు. 65లక్షల 49వేల 864 మంది పెందనర్లు వున్నారు.

# ఇంత లేటు వయసులో ఎంత ఘాటు పెళ్లియో..

- ఆయనకు 80.. ఆమెకు 75
- వివాహం చేసుకున్న వృద్ధ దంపతులు



**మహబూబాబాద్,మహానాడు:** మహబూబాబాద్ – నెల్లికుదురు మండలం వస్త్రం తండాలో గుగులోతు లాలమ్మ (75), సమిడా నాయక్ (80) దంపతులు 80 సంవత్సరాల వయసులో పెళ్లి చేసుకున్నారు. 70 సంవత్సరాల క్రితం గంధర్వ వివాహం చేసుకున్న వీరికి నలుగురు కుమారులు, ఒక కూతురు ఉన్నారు. వీరి మనవళ్ళు, మనవరాలు తాత, నానమ్మ పెళ్లి చేయాలని మనుమడు యాకూబ్ పుట్టిన రోజు సందర్భంగా పెళ్లి నిర్వహించారు. వృద్ధ దంపతుల పెళ్లి చూడడానికి తండా లోని జనం అందరూ తరలి వచ్చారు.

# స్వచ్ఛమైన వేద విద్యను అందిస్తున్నాం..

- మా పాఠశాల నుంచి ఎలాంటి డొనేషన్లు తీసుకోవడం లేదు
- శ్రీ కంచి కామకోటి పీఠం యొక్క ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంచార్జ్ లక్ష్మీ మాంధాత

**విజయవాడ:**

శ్రీ కంచి కామకోటి పీఠం ఇంటిగ్రేటెడ్ పాఠశాలల్లో స్వచ్ఛమైన వేద విద్యను అందిస్తున్నామని, కోర్సుల్లో చేరాలనుకునేవారు మధ్యవర్తులెవ్వరికీ ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని అర్హత ఆధారంగానే కోర్సుల్లో ప్రవేశం కల్పిస్తామని శ్రీ కంచి కామకోటి పీఠం ఇంటిగ్రేటెడ్ పాఠశాల ఇంఛార్జ్ లక్ష్మీ మాంధాత తెలిపారు.

ఆదివారం లబ్బీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో లక్ష్మీ మాంధాత మాట్లాడుతూ, శ్రీ కంచి కామకోటి పీఠం సంప్రదాయ పాఠశాలలు నుంచి డొనేషన్లు తీసుకుంటున్నారనే దుష్ప్రచారాన్ని ఖండించారు. తాము ఎలాంటి డొనేషన్లు తీసుకోవడం లేదని, స్వచ్ఛమైన వేద విద్యను అందుబాటులోకి తీసుకొచ్చామని స్పష్టం చేశారు. జగద్గురు శంకరాచార్యుల వారి మార్గదర్శకత్వంలో శ్రీ ప్రత్యక్షా చారిటబుల్ ట్రస్ట్ చెన్నై వారిచే 2015లో సమ్మపాదయ పాఠశాలలు ప్రారంభించామన్నారు.

ప్రత్యక్ష ట్రస్ట్, కంచి పీఠం యొక్క దృష్టి సనాతన ధర్మాన్ని సంరక్షించడం, సంరక్షించడంపై దృష్టి కేంద్రీకరించామన్నారు. మన ప్రాచీన పద్ధతులు, సంప్రదాయాలను ట్రస్ట్ నిర్వహిస్తున్న పాఠశాలలు సమీకృత విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, మహారాష్ట్రల్లో పాఠశాలలు నడుస్తున్నాయని, తిరుపతి, హైదరాబాద్, విజయవాడ, మహబూబ్ నగర్, జంబుకేశరం (తిరువన్నికోయిల్), నాసిక్ పూణేలో సంప్రదాయ బాలికల పాఠశాలలు ఉన్నట్లు తెలిపారు. 2024లో కొత్త పాఠశాలలు ప్రారంభించడానికి సన్నద్ధమవుతున్నట్లు తెలిపారు.




ఇప్పటికే 6, 7 తరగతులకు అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ప్రస్తుతం తిరుపతి సంప్రదాయ పాఠశాలలో 350 కంటే ఎక్కువ మంది విద్యార్థులతో పైన పేర్కొన్న అన్ని పాఠశాలల్లో మొత్తం విద్యార్థుల సంఖ్య 1000కి పైగా ఉందన్నారు. ప్రకాశం జిల్లా, పొదిలి మండలం, ఓబులక్కపల్లి గ్రామంలో మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో నాణ్యమైన విద్య, శిక్షణను అందించడంపై దృష్టి సారించామని, ఆడపిల్లల కోసం తిరుపతిలో సాంప్రదాయ పాఠశాల నిర్వహిస్తున్నట్లు లక్ష్మీ మాంధాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా బ్రోచర్లను ఆవిష్కరించారు. విలేకరుల సమావేశంలో విజయవాడ శాఖ ఇంచార్జి విష్ణుభట్ల పద్మావతి, వాలంంటీర్ శ్రీరామ్ పాల్గొన్నారు.

# పశ్చిమకు ముఠా మేస్త్రిని

- పశ్చిమ ముఠా కార్మికులకు సంక్షేమ బోర్డు-బీమా సౌకర్యం
- ముఠా కార్మికులకు సుజనా చౌదరి హామీ



**విజయవాడ,మహానాడు:**

విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని ముఠా కార్మికుల సమస్యలను పరిష్కరిస్తానని, వారి సంక్షేమం అభివృద్ధికి అవసర మైన చర్యలు తీసుకుంటానని బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి హామీ ఇచ్చారు. ఆదివారం తారపేట్ లో మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ నివాసంలో ముఠా కార్మికుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

పశ్చిమ నియోజకవర్గంలోని ముఠా కార్మికుల వస్త్రలత కార్మికుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ప్రచారంలో భాగంగా ఐరన్ యార్డ్ వస్త్రలత కృష్ణవేణి మార్కెట్ ప్రాంతాలను సందర్శించి కార్మికుల కష్టాలను తెలుసుకున్నాన న్నారు. వైసీపీ ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించిందని గుర్తు చేశారు

పశ్చిమ నియోజకవర్గ ముఠా కార్మికులందరికీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి బీమా సౌకర్యాన్ని కల్పిస్తామన్నారు. విద్య వైద్యం మౌలిక సదుపాయాలని మెరుగుపరిచి పశ్చిమ నియోజకవర్గానికి ప్రభుత్వ ఆసుపత్రిని నిర్మించేలా చర్యలు తీసుకుంటానని కార్మికులకి హామీ ఇచ్చారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అనుసంధానం చేసి కార్మికుల అభివృద్ధి సంక్షేమ లక్ష్యంగా పనిచేస్తానని అందరూ అండగా నిలబడి భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

మాజీ ఎమ్మెల్యే జలీల్ ఖాన్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా, రాజ్యసభ సభ్యుడిగా సుదీర్ఘ కాలం సేవలందించిన సుజనా చౌదరి లాంటి నేతను గెలిపించుకుంటే పశ్చిమ నియోజకవర్గ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడతారన్నారు. సుజనా చౌదరికి అందరూ అండగా నిలబడాల్సిన సమయం వచ్చిందని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జనసేన అధికార ప్రతినిధి కన్నా రజిని, బీజేపీ నాయకులు పైలా సోమి నాయుడు, ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోనియా, ఇందిరాకు మంగళసూత్రాలు ఉన్నాయో.. లేవో

- కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్

**న్యూఢిల్లీ, మహానాడు:**

కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ కాంగ్రెస్ మాజీ ప్రధానులు ఇందిరా గాంధీ, సోనియా గాంధీలపై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. 'త్యాగాలు చేయడానికి అసలు మాజీ ప్రధాని ఇందిరా గాంధీ, కాంగ్రెస్ నేత సోనియా గాంధీలకు మంగళసూత్రాలు ఉన్నాయా? నాకు అనుమానమే' అంటూ..కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు.

బీహార్‌లోని బెగుసరాయ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే మహిళల మంగళసూత్రాలు, బంగారాన్ని గుంజుకుంటుందని ప్రధాని మోదీ చేసిన విమర్శలపై కాంగ్రెస్ నేత ప్రియాంక స్పందిస్తూ..



తన తండ్రి రాజీవ్ గాంధీ హత్యను ప్రస్తావి.. తన తల్లి సోనియా మంగళ సూత్రాన్ని త్యాగం చేశారని అన్నారు. అలాగే తన నానమ్మ ఇందిరా గాంధీ దేశం కోసం తన ప్రాణాలను అంకితం చేశారని అన్నారు.







# గులకరాయి దెబ్బతో తల్లి విదేశాలకు వెళ్ళిపోయారు



- ఈసారి ఎవరి శవం లేస్తుందోనని జనం వణికిపోతున్నారు
- రాజమౌళి జగన్ తో సినిమా తీస్తే ఆస్కార్ అవార్డు రావడం ఖాయం
- రచ్చబండ సభలో యువనేత నారా లోకేష్ వ్యంగ్యాస్త్రాలు

**మంగళగిరి:**

2019లో కోడికత్తి ఘటన తర్వాత బాబాయి ఎగిరి పోయారు, 2024లో గులకరాయి డ్రామాతో ఈసారి ఎవరికి మూడుతుందోనని భయపడి తల్లి విదేశాలకు వెళ్ళిపోయారు, ఇప్పుడు ఎవరి శవం లేస్తుందోనని జగన్ గురించి తెలిసిన రాష్ట్రప్రజలు భయంతో వణికిపోతున్నారని యువనేత నారా లోకేష్ ఎద్దేవా చేశారు.

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం గొడ వర్రులో రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ... జె-గ్యాంగ్ చెప్పినట్టు చేసినందుకు ఏ పాపం తెలియని దళితబిడ్డ కోడికత్తి శీనును అయిదేళ్లపాటు జైలులో పెట్టారు. తాజాగా జగన్ కు స్పెషల్ గులకరాయి తగిలింది. ఆ రాయి అలాంటి,ఇలాంటి రాయికాదు. జగన్ తోపాటు వెల్లంపల్లి రెండు కళ్లకు తగిలింది. రాయి తగిలిందని చెప్పిపుడు జగన్ తలపై వేసిన బ్యాండేజ్ సైజు రోజురోజుకు పెరిగి నిన్న అకస్మాత్తుగా మాయమై పోయింది.

రాజమౌళి జగన్ తో సినిమా తీస్తే ఆస్కార్ అవార్డు రావడం ఖాయం. సొంత తల్లి, చెల్లికి న్యాయం చేయలేనివాడు తమకు ఏం న్యాయం చేయగలడో అందరూ ఆలోచించాలి. ఇదంతా గమనించబట్టే ఇప్పుడు రాష్ట్ర ప్రజలంతా జరుగు, జరుగు జగన్ అంటున్నారు. జగన్ పని అయిపోయింది. జగన్ కు శవరాజకీయాలు అంటే బాగా ఇష్టం. 2014లో తండ్రి శవంతో, 2019లో బాబాయి శవంతో రాజకీయం చేశారు.

ఈ నెలలో సకాలంలో వృద్ధులకు పెన్షన్ ఇవ్వకుండా 32మందిని పొట్టనబెట్టుకుని రాజకీయం చేయాలని చూశారు. జగన్ డ్రామాలన్నీ రాష్ట్ర ప్రజలందరికీ అర్థమయ్యాయి. ఇక ఆయనను నమ్మడానికి ఎవరూ సిద్ధంగా లేరు. వృద్ధులకు ప్రస్తుతం 3వేలు ఉన్న పెన్షన్ ను ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే రూ.4వేలకు పెంచుతాం. వాలంటీర్ వ్యవస్థ ద్వారానే వారి ఇళ్లకు వెళ్లి పెన్షన్ అందించే బాధ్యత తమదని యువనేత లోకేష్ పేర్కొన్నారు.



4

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024







## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా

- సికింద్రాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి పద్మారావు

హైదరాబాద్, మహానాడు: పార్లమెంటు సభ్యునిగా పోటీ చేస్తున్న తనకు సికింద్రాబాద్ అసెంబ్లీ సెగ్మెంట్ నుంచి భారీ ఆధిక్యతను కల్పించి ఆశీర్వదించాలని, రెట్టించిన ఉత్సాహంతో తాను పని చేసే అవకాశం కల్పించాలని బీ.ఆర్.ఎస్. ఎం పీ అభ్యర్థి తీగుల్ల పద్మారావు గౌడ్



సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సికింద్రాబాద్ నియోజకవర్గం పరిధిలోని సితాఫలమండీ డివిజన్ లో ని వివిధ ప్రాంతాల్లో ఆదివారం రాత్రి పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచార యాత్రను నిర్వహించారు. స్థానిక కార్పొరేటర్ కుమారి సామల హేమ, బీ.ఆర్.ఎస్. పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ రాజు సాగర్, యువ నేత రామేశ్వర్ గౌడ్, తదితరులతో కలిసి వందల మంది కార్యకర్తలు వెంట రాగా పద్మారావు గౌడ్ నిర్వహించిన ఎన్నికల ప్రచార మంచి స్పందన లభించింది.

ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గాన్ని తీర్చిదిద్దిన తరహాలోనే పార్లమెంట్



నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని పద్మారావు గౌడ్ అన్నారు. చిలకలగుడా, కింది బస్తీ, లైఫ్ స్ప్రింగ్ హాస్పిటల్, శ్రీనివాస్ నగర్, మహమ్మద్ గూడా, షాబాజ్ గూడా, రెడ్ క్రాస్ హాస్పిటల్, వారసిగూడ, నామాలగుండు, తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం సాగింది. పద్మారావు గౌడ్ కు ప్రజలు హారతులతో స్వాగతం పలికారు

## డీకే అరుణను కలిసిన గద్వాల స్వర్ణకారులు

బాలానగర్, మహానాడు

మహబూబ్ నగర్ బిజెపి పార్టీ ఎంపీ అభ్యర్థి డీకె అరుణను జడ్చర్ల నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ మండలంలో, గద్వాల స్వర్ణకార సంఘం నాయకులు, ప్రచారంలో ఉన్న డీకే అరుణమ్మకు పుష్పగుచ్చం అందజేసే శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గద్వాల జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షులు జి.సుదర్శనా ఆచారి, ప్రధాన కార్యదర్శి కె.శంకరయ్య ఆచారి, కోశాధికారి భీష్మాచారి, సహాయ కార్యదర్శి నాగ బ్రహ్మం ఆచారి మరియు సురేష్ ఆచారి,



రాఘవేంద్ర ఆచారి తదితరులు పాల్గొనడం జరిగింది.

### ఆంధ్రులు తలెత్తుకు తిరిగేలా

## అమరావతి నిర్మిస్తాం...

- యుద్ధప్రాతిపదికన రాజధాని పనులు ప్రారంభిస్తాం
- మీ బిడ్డనంటున్నాడు... భూములు కొట్టేస్తాడు జాగ్రత్త
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత నారాలోకేష్

మంగళగిరి,మహానాడు: రాష్ట్రంలో ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే యుద్ధప్రాతిపదికన అమరావతి పనులు చేపట్టి, 5కోట్ల ఆంధ్రులు తలెత్తుకు తిరిగేలా రాజధాని నిర్మాణాన్ని పూర్తి చేస్తామని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం నీరుకొండ



ప్రజలతో యువనేత సమావేశమయ్యారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... రాష్ట్ర భవిష్యత్తు కోసం విలువైన భూమిలిచ్చిన రైతులపై జగన్ కర్కశంగా వ్యవహరించారు, దళిత రైతులకు బేడీలు వేశారు, మహిళా రైతులను బూటుకాళ్లతో తొక్కించారు, ఎన్ని ఇబ్బందులు పెట్టినా మొక్కవోని ధైర్యంతో ఉద్యమించారు, మరో నెల రోజుల్లో కూటమి ప్రభుత్వం రాగానే రైతులకు గత మూడేళ్ళుగా చెల్లించాల్సిన కౌలు బకాయిలను వడ్డీతో సహా చెల్లిస్తాం, రాజధాని కూలీలకు రూ.5వేల పెన్షన్ ను పెండింగ్ లేకుండా ప్రతినెలా చెల్లిస్తాం. అమరావతి ప్రాంతంలో అసంపూర్తి భవనాలు చూస్తే బాధేస్తోంది.

జగన్ ఎన్ని కుట్రలు చేసినా ఒకే రాష్ట్రం – ఒకే రాజధాని – జై అమరావతి అన్నదే మా నినాదం. మూడు రాజధానుల పేరుతో మూడు ముక్కలాట ఆడిన జగన్ ఒక్క ఇటుక వేయకలేదు, విశాఖలో భూ కుంభకోణాలు తప్ప ఒక్క అభివృద్ధి జరగలేదు. అమరావతి రాజధాని పనులు కొనసాగించి ఉంటే లక్షమందికి ఉపాధి లభించేది. జగన్ అండ్ కో తో రాజమౌళి సినిమా తీస్తే ఆస్కార్ అవార్డు రావడం గ్యారంటీ. 2019లో కోడికత్తి ఘటన జరిగాక బాబాయి శవం లేచింది. తాజాగా స్పెషల్ గులకరాయి సిఎంతోపాటు వెల్లంపల్లి రెండుకళ్లకు తగిలింది. జగన్ బస్సు యాత్ర సాగినంత సేపు నుదుటిపై బ్యాండేజ్ రోజురోజుకు పెద్దదైంది. యాత్ర పూర్తికాగానే గాయం ఆటోమేటిక్ గా మాయమైంది.



ఇక ఇటువంటి డ్రామాలు నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరు. మీ బిడ్డనంటూ పదేపదే అంటున్న జగన్ ప్రజల భూములు కొట్టేసేందుకు నయా ప్లాన్ వేశారు. ఆస్తులు రిజిస్ట్రేషన్ చేసుకుంటే కేవలం జిరాక్స్ కాపీలు మాత్రమే ఇస్తారట. ఆయన ఆస్తులు ఇచ్చినట్లు పత్రాలపై ఫోటో వేసుకుంటున్నాడు. ఏమాత్రం ఏమరపాటుగా ఉన్నా విలువైన ఆస్తులు లాగేస్తారు, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాల్సిందిగా కోరుతున్నా.

అధికారంలోకి వచ్చాక రాష్ట్రంలో అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు పెంచుతాం. వారికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేస్తాం. జగన్ పాలనలో ధ్వంసమైన రాష్ట్ర పునర్నిర్మాణం కోసం కేంద్రప్రభుత్వ సహకారం అవసరం. విజనరీ లీడర్ చంద్రబాబునేతృత్వంలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ట్రిలియన్ డాలర్లకు చేర్చాలన్నదే మా లక్ష్యం. అందరం కలసికట్టుగా కష్టపడి రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి చేసుకుందామని నారా లోకేష్ పేర్కొన్నారు

## బతికున్న నన్ను చచ్చిపోయానంటూ కార్డు తీసేశారు

- యువనేత నారా లోకేష్ ఎదుట ఓ తల్లి ఆవేదన

మంగళగిరి,మహానాడు: “నేను 30సంవత్సరాలుగా గొడవర్రు గ్రామంలో ఉంటున్నాను, బతికిఉన్న నేను చచ్చిపోయానని రేషన్ కార్డు తీసేశారు, రేషన్ కార్డు లేకపోతే పెన్షన్ రాదని చెబుతున్నారు, ఇదెక్కడి న్యాయం అయ్యా” అంటూ ఓ వృద్ధురాలు యువనేత లోకేష్ ఎదుట కన్నీరు మున్నీరైంది.

మంగళగిరి నియోజకవర్గం దుగ్గిరాల మండలం గొడవర్రులో రచ్చబండ సభకు లోకేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా లక్ష్మీ సామ్రాజ్యం అనే వృద్ధురాలు తనకు జరిగిన అన్యాయాన్ని లోకేష్‌కు విన్నవిస్తూ మీరు వచ్చాకైనా నాకు రేషన్ కార్డు, పెన్షన్ ఇప్పించాలని కోరింది. వృద్ధురాలు ఆవేదనతో చలించిన లోకేష్ స్పందిస్తూ... కుంటిసాకులు, కొర్రీలతో రాష్ట్రవ్యాప్తంగా 6లక్షల పెన్షన్లు తొలగించిన దుర్మార్గుడు జగన్మోహన్ రెడ్డి. ప్రజాప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే లక్ష్మీసామ్రాజ్యం లాంటి పండుటాకులకు ఎటువంటి షరతులు లేకుండా పెన్షన్ అందించే బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.





## బాబును మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందాం

- ఇది మన కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసం
- జగన్ అన్ని వర్గాలను మోసం చేసి.. ప్రజల్ని నట్టేట ముంచారు
- ఇలాంటి పరిస్థితుల్లో చంద్రబాబే రాష్ట్రాన్ని కాపాడగలరు
- క్లస్టర్, యూనిట్, బూత్ ఇంచార్జిల సమావేశంలో మాజీ మంత్రి పరిటాల సునీత



రామగిరి, ప్రస్తుతం రాష్ట్రం ఉన్న పరిస్థితుల్లో చంద్రబాబును మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని.. ఇది మన కోసం కాదు.. రాష్ట్ర భవిష్యత్ కోసమని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం వెంకటాపురం గ్రామంలో క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులందూ హాజరయ్యారు.

ఈ కార్యక్రమంలో పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్నికలు ఎంతో దూరం లేవని.. కేవలం 15రోజులు మాత్రమే ఉన్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో మనం ప్రతి నిమిషాన్ని సద్వినియోగం చేసుకుందామని ఆమె పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని.. ప్రతి గడపను తాకాలన్నారు. ఈ 15రోజులు కష్టపడితే మన మెజార్టీ ఇంకా పెరుగుతుందన్నారు. ఏ ఒక్కరూ నిర్లక్ష్యం వహించవద్దన్నారు. ఎక్కడా అతి విశ్వాసానికి పోవద్దని.. ప్రత్యర్థి పార్టీకి



చిన్న అవకాశం కూడా ఇవ్వొద్దన్నారు...

### అన్ని వర్గాల కోసం చంద్రబాబును మళ్లీ రప్పిద్దాం

ఇదే సమావేశంలో పరిటాల సునీత రాష్ట్రంలో గత ఐదేళ్లలో ఏ వర్గానికి ఎంత అన్యాయం జరిగిందన్నది వివరించారు. ముఖ్యంగా మహిళలకు ఎంతో చేశానని చెప్పుకుంటున్న జగన్ అసలు స్వరూపం ఏంటన్నది తెలియజేశారు. చంద్రబాబు హాయంలో 5 లక్షల వరకు వడ్డీలేని డ్వాక్రా రుణాలు ఇస్తే.. జగన్ మాత్రం రూ.3 లక్షలకు కుదించారన్నారు. అలాగే మద్యపాన నిషేదం అని చెప్పిన జగన్ 60రూపాయలు ఉన్న క్వార్టర్ బాటిల్‌ను 120 రూపాయలకు విక్రయిస్తూ కోట్ల రూపాయలు అక్రమార్జన చేశారన్నారు.

అలాగే కల్తీ మద్యం విక్రయిస్తూ ప్రజల ప్రాణాలు తీస్తున్నారన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు అన్న క్యాంటీన్ల ద్వారా సుమారు 7.25 కోట్ల మందికి భోజనం అందించి వారి ఆకలి తీర్చిందని... అలాంటి అన్న క్యాంటీన్లను జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత నిర్దాక్షిణ్యంగా మూసేయించారన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ రుణాలను రూ.4 లక్షల వరకు తాము అందిస్తే.. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత కార్పొరేషన్ లోన్స్ ను ఇవ్వడం పూర్తిగా ఆపేశారన్నారు. ఆదరణ పథకం కింద 4.26 లక్షల మందికి ఆధునిక ఉపకరణాలను టీడీపీ ప్రభుత్వం పంపిణీ చేస్తే.. జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత ఆ పథకాన్ని రద్దు చేశారన్నారు.

లటీడీపీ ప్రభుత్వం ప్రజల కోసం 12 లక్షలకు పైగా ఇళ్లను నిర్మించి ఇస్తుంటే.. జగన్ కేవలం 5 లక్షల అగ్గిపెట్టెల ఇళ్లు మాత్రమే నిర్మించారన్నారు. అలాగే విద్యార్థులకు, నిరుద్యోగుల విషయంలో చంద్రబాబు ఎన్ని పథకాల ద్వారా లబ్ధి చేకూర్చారో అందరికీ తెలిసిందేనన్నారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఏ ఒక్కరికీ మంచి చేయకపోగా.. అబద్ధాలతో మళ్లీ మన ముందుకు వస్తున్నారని.. ఇలాంటి సమయంలో మళ్లీ మనం చంద్రబాబును రప్పించాల్సిన అవసరం ఉందన్నారు...

జనం గుండె చప్పుడు
# మహానాడు
5
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024



## బ్యాండేజ్ తీశాక బయల్పడిన
# జగన్నాటకం

- చెల్లెలు పసుపుచీర కట్టుకున్నా నేరమేనా?
- మంగళగిరి రచ్చబండ సభలో యువనేత లోకేష్

**మంగళగిరి,మహానాడు:**
జగన్ రెడ్డి తనకు తగిలిన గులకరాయి గాయంపై బ్యాండేజ్ తీసేస్తే ఎలాంటి మచ్చాలేదు, దీంతో ఆయన నటన ప్రజలకు అర్థమైందని నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి పట్టణం ఇందిరానగర్ లో నిర్వహించిన రచ్చబండ సభలో లోకేష్ మాట్లాడుతూ.. జగన్ పై పడిన స్పెషల్ గులకరాయి... జగన్ కు తగిలి అటు నుంచి తొలుత వెల్లంపల్లి కుడికన్ను, ఆపై ఎడమ కన్నుకు తగిలింది.

2019లో కోడికత్తి శ్రీనుకు వైసీపీ నాయకులే డబ్బులిచ్చి పొడవమన్నారు. అతను ఐదేళ్ల పాటు జైలులో ఉన్నాడు. అప్పుడు బాబాయి శవం లేచింది. ఇప్పుడు గులకరాయితో దాడి చేయించుకున్నారు. ఎవరి శవం లేస్తుందో? జగన్ కు శవ రాజకీయాలంటే ఇష్టం. 2014లో తండ్రి శవంతో రాజకీయం చేశాడు. 2019లో సొంత బాబాయిని చంపి, ఆ నెపం చంద్రబాబునాయుడు గారిపై నెట్టి ఎన్నికల్లో లబ్ధిపొందారు. ఇప్పుడు 1వ తేదీనే పెన్షన్ ఇవ్వకుండా 32 మంది వృద్ధులను చంపి శవ రాజకీయం చేస్తున్నారు. సొంత చెల్లెలు షర్మిల పసుపు చీర ధరిస్తే టీడీపీ అంటున్నారు. తల్లి, భార్య కూడా పసుపు చీర కట్టుకున్నారు కదా, వారిని ఏమంటాడో? సొంత తల్లి, చెల్లికే న్యాయం చేయనివారు ప్రజలకేం న్యాయం చేస్తారని లోకేష్ ప్రశ్నించారు.

### యువనేత దృష్టికి ఇందిరానగర్ సమస్యలు


ఇందిరానగర్ వాసులు తమ సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకువచ్చారు. ఇళ్లులేని వారికి నిర్మించి ఇవ్వాలి. రోడ్లు నిర్మించాలి. నియోజకవర్గంలో ఉన్న స్టేడియం అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. తాగునీరు అందించాలి, వీధి లైట్లు ఏర్పాటుచేయాలి. మంగళగిరిలో ఐటీ పరిశ్రమలు తీసుకు రావాలి. చదువుకున్న యువతకు ఉద్యోగాలు కల్పించాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ.. ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు నిర్మించి ఇస్తాం. స్టేడియం పనులు పూర్తిచేసి మౌలిక వసతులు కల్పిస్తాం. భూగర్భ డ్రైనేజీ నిర్మాణంతో పాటు ప్రతి ఇంటికి కుళాయి ద్వారా సురక్షితమైన తాగునీరు అందిస్తాం. వీధి లైట్లు ఏర్పాటు చేయిస్తాం. పరిశ్రమలు తీసుకువచ్చి స్థానిక యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.

మంగళగిరి ప్రజలను నా సొంతం చేసుకుని 29 అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేపట్టా. ప్రజలకు సేవ చేయాలని అహర్నిశలు కష్టపడ్డా. భారీ మెజార్టీతో గెలిపిస్తే సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా మంగళగిరిని మారుస్తానని లోకేష్ పేర్కొన్నారు.

# నిత్యాన్నధాత్రి డొక్కా సీతమ్మ!

- డొక్కాసీతమ్మ ది మోస్ట్ చారిటబుల్ ఉమెన్ ఆఫ్ సౌత్ ఇండియా
- నేడు ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కాసీతమ్మ వర్ధంతి





**తూర్పుగోదావరి,మహానాడు:**
తూర్పుగోదావరి జిల్లా, లంకలగన్నవరంలో 'డొక్కా సీతమ్మ' జోగన్న దంపతులు ఉండేవారు. ఆవిడ పేరు మీద అక్విడెక్ట్ కూడా ఇప్పుడు కట్టారు. ఆవిడ గొప్ప నిరతాన్నధాత్రి! వచ్చిన వాళ్లకి లేదనకుండా అన్నం పెట్టేవారు. ఆవిడ అన్నదాన సంకల్పం, దీక్ష ఎంత గొప్పవంటే, కనీసం తన ఇష్టదైవం అంతర్వేది శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకోవడానికి కూడా వెళ్ళటానికీ కుదిరేది కాదు.

ఈ అన్నదానం పనిలో పడి.. ఆవిడ జీవితంలో ఒకే ఒక్కసారి మాత్రమే అక్కడకు ఇరవై మైళ్ళ దూరంలో ఉన్న అంతర్వేది శ్రీ స్వామివారి దర్శనానికని పల్లకిలో బైలుదేరారు. గోదావరి వంతెన వద్ద బోయీలు పల్లకి దింపారు. ఆవిడ పల్లకిలోనే కూర్చుని ఉన్నారు. బోయీలు అలసిపోయి గట్టుమీద కూర్చున్నారు. అటుగా పి.గన్నవరం వైపు వెళ్ళిపోతున్న ఒక పెళ్లిబృందంలో పిల్లలు ఆకలని ఏడుస్తున్నారు.

పెద్దవాళ్ళు "ఒక్కగంటలో గన్నవరం వెళ్లిపోతాం...! సీతమ్మ గారి ఇల్లొస్తుంది. ఆవిడ మనకు అన్నం పెడతారు!" అనే మాటలు ఆవిడ చెవిలో పడ్డాయి. అంతే! వెంటనే ఆవిడ అంతర్వేది దేవుడి దర్శనం ప్రయాణం ఆపేసి "పల్లకీ తిప్పెయ్యండి! వీళ్ళు గన్నవరం వచ్చేసరికి వీరికి అన్నం వండి పెట్టాలి!" అని ఇంటికి తిరిగి వెళ్ళిపోయీ వారికి అన్నం పెట్టి ఆకలి తీర్చారు. అంత గొప్ప నిరతాన్నధాత్రి శ్రీమతి డొక్కా సీతమ్మ!

ఆవిధంగా ఆవిడ అందరికీ పెట్టి పెట్టి, చాకిరీ ఎక్కువ కావటంతో ఆరోగ్యం నాశనమై చావువరకూ పరిస్థితి వెళ్ళింది. కానీ భర్త జోగన్న ఆమెకు అనుక్షణం అండగా ఉండి, ఆమె చేసే అన్నదానానికి ఎటువంటి లోటూ లేకుండా వ్యవసాయం చేస్తూ ఆమెకు ప్రత్యక్ష పతిదైవం లాగా జీవితాంతం ఉండటం విశేషం. ఇంకా అనేకానేక కష్టాలు నష్టాలు ఈ అన్నదానం మూలంగా చుట్టుకున్నాయి. ఇదంతా చూస్తూ ఒకదశలో భర్త జోగన్న "ఎందుకు ఇంకా ఈ అన్నదానం? ఈ ఓపిక మాత్రం ఎన్నాళ్ళు ఉంటుంది? ప్రాణాలు పోయే విధంగా ఉందికదా.. ఇకనైనా ఆపేద్దామా?" అన్నారు.

ఐనా కొనసాగించింది.. ఒకసారి కరువు కాటకాలు వచ్చాయి. అన్నదానం ఆగిపోతుంది అనుకున్న క్షణాల్లో ఓ అద్భుతం జరిగింది. ఇన్నాళ్ళనుంచీ దున్నుతున్న తమ లంక పొలంలోనే సీతమ్మ భర్తకు నుయ్యి తవ్వుతుంటే ఒక బిందె బైటపడింది. మూత తీస్తే, దాన్నిండా బంగారు నాణాలే! తెచ్చుకుని మళ్లీ రొజూ అన్నదానం జీవితాంతం కొనసాగించారు. ఈ అన్నదానం విషయం ఆనోటా ఈనోటా బ్రిటిష్ చక్రవర్తి ఐదవ ఎడ్వర్డ్ దృష్టినీ ఆకర్షించింది. సీతమ్మ ఫొటో తమకు పంపాలని తూర్పుగోదావరి జిల్లా కలక్టరుకు ఆదేశించాడు.

తన పట్టాభిషేక వార్షికోత్సవ సభలో తన సింహాసనం సరసనే మరొక ఉన్నతాసనం ఏర్పాటు చేయించి, ఆవిడ ఫోటో అందులో పెట్టి, ఆవిడకు నమస్కారం పెట్టి అప్పుడు వార్షికోత్సవం చేసుకున్నాడు. అనంతరం ఆమె ఫొటో లండన్ గ్యాలరీలో ఆవిష్కరించాడు. ఆ ఫొటో కింద "డొక్కాసీతమ్మ ది మోస్ట్ చారిటబుల్ ఉమెన్ ఆఫ్ సౌత్ ఇండియా!" అని రాయించాడు. ఇప్పటికీ గ్యాలరీలో చూడొచ్చు.. డొక్కాసీతమ్మ జీవితం తెలుగువారందరికీ గర్వకారణం.. దాతృత్వానికి మాతృత్వాని నిదర్శనం. డొక్కాసీతమ్మ గారికి కేంద్ర ప్రభుత్వం 'భారతరత్న' ఇవ్వాలనీ కోరుకుందాం! ఆమె వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులు!

**- మురళి**

# అభివృద్ధికి బాటలు వేద్దాం కలిసి రండి...

- సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**
విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలోని కాలనీల్లో అభివృద్ధికి చేయి చేయి కలపండి- విజయాన్ని అందించండి... సమష్టిగా ప్రగతిగా అడుగులేద్దామని ఎన్ డి ఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి అన్నారు. రాజరాజేశ్వరి పేట జనప్రియ అపార్ట్ మెంట్ వాసుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి పశ్చిమ నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి సుజనా చౌదరి విజయవాడ టీడీపీ పార్లమెంట్ అభ్యర్థి కేశినేని శివనాథ్ (చిన్ని) ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అభివృద్ధి కమిటీ పెద్దలు పెరవలి చంద్రశేఖర్, టీడీపీ నాయకుడు మహమ్మద్ రఫీ వారికి ఘన స్వాగతం పలికారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యల వినతి పత్రాన్ని సుజనాకు కమిటీ పెద్దలుఅందజేశారు. బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడు తున్నామని జనప్రియ అపార్ట్మెంట్ వాసులు చెప్పారు.

తనపై జనప్రియ అపార్ట్మెంట్ వాసులు చూపిన ఆదరాభి మానాలు మరువలేనివని సుజనా అన్నారు. దశాబ్దాలుగా ఉన్న సమస్యలను పరిష్కరించి రాజరాజేశ్వరి పేటను అభివృద్ధి చేసే బాధ్యత తీసుకుంటానన్నారు. జనప్రియ అపార్ట్ మెంట్ వాసులు తక్షణ పరిష్కారం కోసం యాభై శాతం డిస్కౌంట్ తో సుజనా ట్రస్ట్ నుంచి మినీ ఎలక్ట్రికల్ బస్సు ని ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు నియోజవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం 22డివిజన్లలో



ఎంపీ, ఎమ్మెల్యే కార్యాలయాలను ఏర్పాటు చేసి 24 గంటలు అందుబాటులో ఉంటానన్నారు. ఎన్డీఏ కూటమిని గెలిపించి నియోజకవర్గ అభివృద్ధికి అందరూ ఐక్యంగా కలిసి రావాలని పిలుపునిచ్చారు.

కేశినేని శివనాద్ మాట్లాడుతూ విజయవాడ పార్లమెంట్ పరిధిలో ఎన్నో సమస్యలు దర్శనమిస్తున్నాయని వీటిని పరిష్కరించడంతో పాటు వెనుకబడిన పశ్చిమ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ధ్యేయంగా కృషి చేస్తామని అన్నారు.

ఎన్డీఏ కూటమిని గెలిపించుకుని కలల రాజధాని అమరావతిని నిర్మించుకుందామని అన్నారు. ప్రజలందరూ భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు అడ్డూరి శ్రీరామ్, సీనియర్ నేత పైలా సోమి నాయుడు, జనప్రియ అపార్ట్మెంట్ వాసులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓడినచోటే గెలవాలనే మంగళగిరి నుంచి పోటీ

- లోకేష్ సంకల్పానికి స్పందన
- లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరిన ప్రముఖులు

**అమరావతి,మహానాడు:**
మంగళగిరిని నెం.1గా మార్చాలన్న యువనేత నారా లోకేష్ సంకల్పానికి నియోజకవర్గ ప్రముఖుల నుంచి పెద్దఎత్తున స్పందన లభిస్తోంది. దుగ్గిరాల మండలం శృంగారపురం గ్రామం నుంచి మాజీ ఎఎంసీ ఛైర్మన్ ముత్తయ్య ఆధ్వర్యంలో 6వ వార్డు సభ్యురాలు కనపాల మేరికుమారి సహా 10 మంది, చినపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మల్లవరపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 10 మంది, తాడేపల్లి పట్టణం 18వ వార్డుకు చెందిన కుంభ కిషోర్ ఆధ్వర్యంలో 20 మంది టిడిపిలో చేరారు. ఉండవల్లి నివాసంలో వీరందరికీ యువనేత పసుపు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... తనను





మంగళ గిరితోపాటు మరో నియోజకవర్గంలో పోటీచేయాలని కొందరు సన్నిహితులు సూచించారని, అయితే ఓడిన చోటే గెలవాలన్న పట్టుదలతో మంగళగిరిలోనే పోటీచేస్తున్నానని చెప్పారు. దేశ చరిత్రలోనే మొట్టమొదటిసారిగా దళితుడైన జీఎంసీ బాలయోగిని లోక్ సభ స్పీకర్గా చేసిన ఘనత టీడీపీది. ఉమ్మడి రాష్ట్రంలో ప్రతిభా భారతిని శాసనసభ స్పీకర్గా చేశాం. దళితవాడలు అభివృద్ధి చెందాయంటే టీడీపీనే కారణం. జగన్ పాలనలో దళితులకు సంబంధించిన 27 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. తెలుగువారు ఎక్కడున్నా నెం.1గా ఉండాలనేదే టిడిపి లక్ష్యం. పార్టీలో కొత్తగా చేరినవారు వచ్చే ఎన్నికల్లో తెలుగు దేశం విజయానికి కృషిచేయాలని లోకేష్ కోరారు.

ఈ కార్యక్ర మంలో నియోజకవర్గ సమన్వయకర్త నందం అబదయ్య పాల్గొన్నారు.

# కులాలు, మతాలు కూడు పెట్టవు

- ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో నిరూపిస్తా
- రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో సుజనా చౌదరి

**విజయవాడ,మహానాడు:**
కులాలు, మతాలు కూడు పెట్టవని, భావితరాలు పైకి రావడానికి, పేదరికాన్ని జయించడానికి కేంద్రం అనేక పథకాలు ఇచ్చిందని విజయవాడ పశ్చిమ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి చెప్పారు. మాజీ కార్పొరేటర్ అలుగుండ్ల సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం ఊర్మిళా నగర్ లో ఆత్మీయ సమావేశం నిర్వహించారు.

వైసీపీ అరాచకపాలనకు అంతం పలికేందుకు ప్రజలు సిద్ధమయ్యారని సుజనా చెప్పారు. సమర్థుడైన నాయకుడు, ఎమ్మెల్యే అంటే ఎలా ఉండాలో చేసి చూపాలనే ధ్యేయంతో ముందుకు వస్తున్నానని సుజనా వివరించారు. నాయకత్వ లోపంతో, రాజకీయ కారణాలతో ఇప్పటివరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. ఈ అయిదేళ్ళలో జగన్ పాలనలో ఒక్క మంచి పని కూడా జరగలేదన్నారు.

ప్రజలు ఓడిస్తారని తెలిసే నియోజకవర్గ ఎమ్మెల్యేని



ట్రాన్స్ఫర్ చేశారన్నారు.

అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటానని భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు-మాజీ సర్పంచ్ బొమ్మసాని సుబ్బారావు, వి వెంకటేశ్వర రెడ్డి , 43వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు కొనికి కొండయ్య, బీజేపీ నాయకులు విశ్వేశ్వరరావు, జనసేన నేత కోటి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# టిడిపిలో చేరిన ఇస్లామిక్ ఫ్రంట్ కీలకనేత అక్రమ్

- లోకేష్ సమక్షంలో 200 మందితో పార్టీలో చేరిక

**అమరావతి,మహానాడు:**
మంగళగిరి నియోజకవర్గంలో వైకాపాకు మరో షాక్ తగిలింది. మంగళగిరి సమగ్రాభివృద్ధికి కలిసి రావాలన్న యువనేత నారా లోకేష్ పిలుపుతో పలువురు ప్రముఖులు టిడిపిలో చేరుతున్నారు. మంగళగిరి పట్టణానికి చెందిన వైసీపీ నేత, ఇస్లామిక్ ఫ్రంట్ కన్వీనర్ షేక్ అక్రమ్ 200 మంది అనుచరులతో తెలుగుదేశం పార్టీలో చేరారు. తాడేపల్లి పట్టణ 22వ వార్డు అధ్యక్షులు షేక్ బుడే ఆధ్వర్యంలో షేక్ ఖాజా, షేక్ బాషా, షేక్ ముక్తియార్ సహా 22 ముస్లీం మైనార్టీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి. ఉండవల్లి నివాసంలో యువనేత లోకేష్ వీరందరికీ పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ఈ సందర్భంగా నారా లోకేష్ మాట్లాడుతూ.. ముస్లిం మైనార్టీలకు మొట్టమొదటి సారిగా కార్పోరేషన్ ఏర్పాటు చేసింది అన్న ఎన్టీఆర్. తర్వాత చంద్రబాబునాయుడు హజ్ హౌస్ నిర్మించారు. మైనార్టీల్లో పేదలు ఎక్కువగా ఉన్నారు. గత టీడీపీ ప్రభుత్వంలో ముస్లీం మైనార్టీల కోసం రంజాన్ తోఫా, దుల్హన్, హజ్ యాత్రకు సబ్సిడీ, రంజాన్ సమయంలో మసీదులకు రంగుల కోసం నిధులు, షాదీ ఖానాల నిర్మాణం, విదేశీ విద్య, ఫీజు రీయింబర్స్ మెంట్ వంటి అనేక కార్యక్రమాలను చేపట్టాం.

జగన్ వచ్చిన తర్వాత అవన్నీ రద్దు చేశారు. అధికారంలోకి వచ్చాక ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటుచేసి పేద ముస్లింలకు సబ్సిడీ రుణాలు అందజేస్తాం. మైనార్టీ విద్యార్థుల కోసం కెరీర్ కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తాం. తాడేపల్లి ప్యాలెస్‌లో పెద్ద సైకో, మంగళగిరిలో చిన్న సైకో ఉన్నారు. గత నెలరోజులుగా అక్రమ్ గారిని వేధిస్తున్నారు. అధికారంలోకి వచ్చాక మైనారిటీలపై తప్పుడు కేసులు ఎత్తివేసి గుండెల్లో పెట్టుకుని చూసుకుంటామని లోకేష్ భరోసా ఇచ్చారు.

6

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, ఏప్రిల్ 2024

# జగన్ రెడ్డి ఇచ్చిన హామీలు అతనికి, అతని అనుచరులకు మాత్రమే

- గత ఐదు సంవత్సరాల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు
- 99 శాతం హామీలను అమలు చేశామని జగన్ అబద్ధాలు చెప్తున్నారు
- దాదాపు 14 లక్షల కోట్లు అప్పులు తెచ్చారు
- మరి ఈ అప్పులు ఎలా పెరిగాయి?
- రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి సరిగా జరగకపోతే ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది
- టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు

మంగళగిరి,మహానాడు:
జగన్ మోహన్ రెడ్డి 2024 విడుదల చేసిన మేనిఫెస్టో ద్వారా ప్రజలకు మొండీ చేయి చూపించారు. 2019లో ప్రజలను ఎలా మోసం చేయాలో అనే విధంగా మేనిఫెస్టో రూపొందించి వాటిని అమలు చేయకుండా ప్రజల్ని మోసం చేశారు. గత ఐదు సంవత్సరాల్లో జగన్ రెడ్డి తన మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారు. జగన్ నిన్న విడుదల చేసిన మేనిఫెస్టోలో మార్పు ఏమీ లేదు. పాత హామీల్నే తారుమారు చేశారు. పాతవాటినే అభివృద్ధి చేశామని గొప్పలు చెప్పుకుంటున్నారు తప్ప కొత్త మేనిఫెస్టోలో ఎలాంటి మార్పులు లేవు.

99 శాతం హామీలను అమలు చేశామని అబద్ధాలు చెప్పు కోవడమే గానీ, రాష్ట్ర ప్రజల అభివృద్ధికి, సంక్షేమానికి చేసిందేమీ లేదు. జగన్ రెడ్డి విడుదల చేసిన హామీలు అతనికి, అతని అనుసరులకు తప్పితే ప్రజలకు ఏ మాత్రం ఉపయోగపడేలా లేవు. మేనిఫెస్టోలో కొత్తవేమి చేర్చలేదు. కనీసం పాతవి అమలు చేస్తానని కూడా చెప్పలేదు. జగన్ రెడ్డి మేనిఫెస్టోలో మూడు అంశాలు ప్రధానంగా చెప్పారు. దానిలో మొదటిగా రెవెన్యూ డెఫ్సిట్ గురించి చెప్పారు. రాష్ట్రంలో ఆర్థికాభివృద్ధి సరిగా జరగకపోతే ఏ విధంగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుంది. జగన్ ఆర్థికాభివృద్ధి గురించి మాట్లాడకుండా రెవెన్యూ డెఫ్సిట్ గురించి మాట్లాడుతున్నారు.

2014-15లో కూడా రెవెన్యూ డెఫ్సిట్ ఉంది అది కూడా 1.5 మాత్రమే. మనకు జనభా ఎక్కువ కావడం వల్ల, ఖర్చులు ఎక్కువ పెరిగి రెవెన్యూ డిఫ్సిట్ పెరిగిందని ఆనాడు ఫైనాన్స్ కమీషనే చెప్పింది. 2018-19 వచ్చే లోగా రెవెన్యూ డెఫ్సిట్ 'సున్నా' చేయాలనేది లక్ష్యంగా పెట్టుకుని 2014-19 లోగా ఆదాయ లోటును తగ్గించుకుంటూ వచ్చాం. రెవెన్యూ డిఫ్సిట్ తగ్గించడం వల్ల రాష్ట్ర రెవెన్యూ పెంచుకోగలిగాం. టీడీపీ హయాంలో తగ్గించిన ఆదాయ లోటు ఇప్పుడు జగన్ రెడ్డి హయాంలో విపరీతంగా పెరిగిపోయింది. రెవెన్యూ, ఎక్స్పెండిచర్ విపరీతంగా పెంచేసి అధికారులకు, కాంట్రాక్టర్లకు ఇలా ఉద్యోగస్తులకు జీతాలు ఇవ్వడంలో విఫలమయ్యారు.

రెవెన్యూ ఎక్స్పెండీచర్ ఎందుకు పెరిగిందనే ప్రశ్నకు వైసీపీ దగ్గర సమాధానం లేదు. రెవెన్యూ ఆదాయాన్ని పెంచుకోవడం వల్ల రాష్ట్ర సంపద పెరిగి రాష్ట్రంలో అప్పులు తగ్గుతాయి అనే వాస్తవం జగన్ రెడ్డికి తెలియదా? జగన్ రెడ్డి అడ్వైజర్స్ పేరుకే తప్ప వీటి మీద వారికి ఎలాంటి అవగాహనా లేదు. అందుకే అధికారులందరూ నిమిత్తమాత్రులయ్యారు. కానీ, జగన్మోహన్ రెడ్డి మాత్రం టీడీపీ హయాంలో రెవెన్యూ డెఫ్సిట్ విపరీతంగా ఉందని అసత్యాలు మాట్లాడుతున్నారు. వైసీపీ ప్రభుత్వంలో దాదాపు 14 లక్షల కోట్లు అప్పులు తెచ్చారు. మరి ఈ అప్పులు ఎలా పెరిగాయి?

2019లో వైసీపీ అధికారం చేపట్టిన సమయానికి రూ.2 లక్షల 57 వేల ఓపెన్ మార్కెట్ బారెల్స్ ఉంది. 2024లో



అప్పులు చూస్తే 14 లక్షల కోట్లు ఉంది ఈ అప్పులు ఎలా పెరిగాయో సమాధానం చెప్పాల్సిన అవసరం జగన్ రెడ్డికి ఉంది. ఫైనాన్షియల్ సిస్టమ్ని నాశనం చేసిన ఘనత జగన్ రెడ్డిది. దీనివల్ల రాష్ట్రం ఎలా అభివృద్ధి చెందుతుందో జగన్ రెడ్డి చెప్పాలి. దోపిడిల్లో, అవినీతి, ఫైనాన్షియల్ డెఫ్సిట్లో ఆయనకు, ఆయన అనుచరులకు కనీసం ఎబిసిడి లు కూడా తెలియవు. ప్రైమరీ డెఫ్సిట్, రెవెన్యూ డెఫ్సిట్, ఎంతో జగన్ రెడ్డి చెప్పాలి. రాష్ట్రంలో ఆదాయం, అభివృద్ధి కంటే అప్పులే ఎక్కువగా పెరుగుతున్నాయి. దీనివల్ల ప్రజలపై ఆర్థిక భారం పడుతుంది.

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ చూసినా పేదరికమే కనబడుతుంది. ఇనిస్టిట్యూట్యూషన్స్ ను నాశనం చేశారు, ప్రజల యొక్క సంక్షేమ కార్యక్రమాలు అభివృద్ధి చేయకుండానే చేశామని డప్పుకొట్టుకుంటున్నారు. ఎప్పటికప్పుడు బటన్ నొక్కుడే తప్ప దాని వల్ల ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదు. నోరు తెరిస్తే జగన్ రెడ్డి డీబిటీ గురించి మాట్లాడతారు. డీబీటిలో ఆంధ్రప్రదేశ్ స్థానం 19లో ఉంది. ఈ రోజు వైసీపీ మేనిఫెస్టో చూస్తే ప్రజలకు ఏ విధంగా అభివృద్ధి ఉపయోగపడేలా లేదు.

తెలుగుదేశం సూపర్ సిక్స్ ద్వారా కొన్ని అంశాలు విడుదల చేయడం జరిగింది. దీనితో పోల్చుకుంటే వైసీపీ మేనిఫెస్టో ఒక శాతం కూడా మీ హామీలు పనిచేయవు. సూపర్ సిక్స్ లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం, రాష్ట్రంలో సమగ్రత కాపాడడానికి, ప్రజల యొక్క సంక్షేమాన్ని, రాష్ట్ర రైతాంగాల శ్రేయస్సును, యువత ఉద్యోగాలు ఇచ్చి ఆదాయాన్ని పెంచడానికి వాళ్లకి ఉపయోగపడేలా కూటమి ప్రభుత్వం ఆర్థిక పరమైన అంశాలతో మేనిఫెస్టోను రూపొందించారు. జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నమయ్యి అంతా అప్పులు కుప్పలుగా మారింది. ఈ విధంగా రాష్ట్రాన్ని ధ్వంసం చేశారు.

ఇప్పుడు కొత్తగా ప్రజలకు భవిష్యత్తు లేని మేనిఫెస్టో విడుదల చేసి మళ్లీ ప్రజలకు మోసం చేయాలని చూస్తున్నారు. జగన్ విడుదల చేసిన మేనిఫెస్టో తనకి, తన అనుచరులకు వాళ్ల ఆదాయాల్ని కాపాడుకోవడానికే ఉపయోగపడుతుంది తప్ప ప్రజల ఆదాయాన్ని రాష్ట్ర అభివృద్ధి కాపాడే విధంగా ఏ మాత్రం లేదు. వచ్చే ఎన్నికల్లో కూటమిని గెలిపించి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించేలా చేయాలని కోరుతున్నా.

# బాబాయ్ కోసం అబ్బాయ్!

- పవన్ విజయం కోసం హీరో వరుణ్ తేజ్ ప్రచారం
- పిఠాపురంలో ఎన్నికల ప్రచారం చేసిన వరుణ్ తేజ్
- అప్పులు చేసి మరీ రైతులకు పవన్ సాయం
- ఈ ఎన్నికల్లో గెలిస్తే మరింత సేవ చేస్తాడని ఓటర్లను కోరిన వరుణ్ తేజ్

పిఠాపురం,
తన బాబాయ్, జనసేన చీఫ్ పవన్ కల్యాణ్ కోసం సినీ నటుడు వరుణ్ తేజ్ రంగంలోకి దిగాడు. పవన్ కల్యాణ్ పోటీ చేస్తున్న



పిఠాపురం నియోజకవర్గంలో ఎన్నికల ప్రచారం నిర్వహించాడు. జనసేనాని పవన్ కల్యాణ్‌కు ప్రజలే కుటుంబ సభ్యులని వరుణ్ తేజ్ అన్నాడు. 2019 ఎన్నికల్లో పవన్ విజయం సాధించకపోయినా ఆయన ప్రజలకు మేలు చేస్తూనే ఉన్నారని ప్రస్తావించాడు. ఈ ఎన్నికల్లో గెలిపిస్తే ప్రజలకు ఆయన మరింత సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశాడు. పవన్ కల్యాణ్ అప్పులు చేసి మరీ కౌలు రైతులకు సాయం చేస్తున్నారని గుర్తుచేశాడు. ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా వరుణ్ తేజ్ కోరాడు.

### పిఠాపురం ప్రచారంలో శ్రీమతి పద్మ

జనసేన అధ్యక్షులు పవన్ కల్యాణ్ పోటీ చేస్తోన్న పిఠాపురం నియోజకవర్గంలో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కె. నాగబాబు సతీమణి శ్రీమతి పద్మ ఆదివారం ప్రచారంలో పాల్గొన్నారు.



పిఠాపురం పట్టణం జగ్గయ్య చెరువు కాలనిలోని 22, 23, 27 వార్డులలో ఇంటింటికీ తిరుగుతూ జనసేన మ్యానిఫెస్టోను ప్రజలకు అందజేస్తూ జనసేనకు ఓటు వేయాలని అభ్యర్థించారు. పవన్ కల్యాణ్ పిఠాపురం నియోజకవర్గం శాసనసభ్యులుగా చేపట్టదలచిన అభివృద్ధిని గురించి ప్రజలకు వివరించారు. బీజేపీ కన్వీనర్ కృష్ణం రాజు సతీమణి శ్రీమతి దివ్య రాజు, శ్రీమతి చల్లా లక్ష్మీ, శ్రీమతి గంటా స్వరూపా, శ్రీమతి కడలీశ్వరి, శంకర్ గౌడ్, రంగ బాబు, అల్లం కిషోర్, తేజ, చంద్ర శేఖర్, జనసేన, తెలుగుదేశం, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీ ట్రాప్‌లో పడొద్దు.. క్రైస్తవులకు అండగా ఉంటా

- విజయవాడ పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి

విజయవాడ,మహానాడు:
నియోజకవర్గ క్రైస్తవుల సమస్యలను పరిష్కరించడంతో పాటు వారి సంక్షేమం అభివృద్ధి కోసం కృషి చేస్తానని పశ్చిమ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థి సుజనా చౌదరి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లంబాడీ పేట బేతెస్ట్ చర్చ్ ను సుజనా చౌదరి ఆదివారం సందర్శించారు. సుజనాకు క్రిస్టియన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్టేట్ ప్రెసిడెంట్ పాస్టర్ అప్పికట్ల జవహర్ స్వాగతం పలికారు. క్రిస్టియన్ల సమస్యలను సుజనా అడిగి తెలుసుకున్నారు. సలహాలు సూచనలు స్వీకరించారు. రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని సుజనాని పాస్టర్ కాటూరి మోజెస్ పాస్టర్ అప్పికట్ల జవహర్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీర్వదించారు.

క్రైస్తవులు, ముస్లిం మైనారిటీలపై ఎన్డీఏ కూటమికి చిత్తశుద్ధి ఉందని ఈ సందర్భంగా సుజనా చెప్పారు. క్రైస్తవులను రెచ్చ గొడుతూ వైసీపీ రాజకీయ పబ్బం గడుపుతోందని దుయ్య బట్టారు. బీజేపీ అంటే అభద్రతాభావం పోగొట్టుకోవా లని,



వైసీపీ మాటలు నమ్మవద్దని అన్నారు. క్రైస్తవుల సమ స్యలను పరిష్కరించి వారి సంక్షేమం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని హామీ ఇచ్చారు.

నియోజకవర్గ క్రైస్తవలందరూ తమకు అండగా ఉండి భారీ మెజారిటీతో గెలిపించాలని సుజనా విజ్ఞప్తి చేశారు.

# అహర్నిశలు శ్రమిస్తా... అభివృద్ధికి కేరాఫ్ చేస్తా

- అంతా కలిసి మంగళగిరిలో వార్ వన్ సైడ్ చేయాలి
- ఆరు నెలల్లో అమరావతిలో అంతర్గత రోడ్ల నిర్మాణం
- మంగళగిరి ఎన్నికల ప్రచారంలో యువనేత లోకేష్

మంగళగిరి:
రాబోయే ఎన్నికల్లో మంగళగిరి ప్రజలంతా వార్ వన్ సైడ్‌గా మార్చి తనకు ఘనవిజయం చేకూర్చాలని, అహర్నిశలు శ్రమించి నియోజకవర్గాన్ని అభివృద్ధి, సంక్షేమానికి కేరాఫ్‌గా మారుస్తానని యువనేత నారా లోకేష్ పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళగిరి నియోజకవర్గం నీరుకొండ గ్రామ ప్రజలతో యువనేత సమావేశమయ్యారు. గ్రామంలోని రాములవారి గుడిలో లోకేష్ పూజలు నిర్వహించి, ఆశీర్వచ నాలు అందుకున్నారు.

ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ... అయిదేళ్లలో చెప్పిన పనులన్నీ చేసి శభాష్ అన్పించుకుంటా, ప్రజలందరి సహకారంతో ఎంపి అభ్యర్థి పెమ్మసాని, తాను డబుల్ ఇంజన్ లా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తాం. గత ఎన్నికల్లో మంగళ గిరిలో ఓడిపోయినా ప్రజల మనసు గెలవాలని సొంత డబ్బుతో 29 సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాను. తాగునీటికి ఇబ్బంది వస్తే ట్యాంకర్లు పంపించాను, సేదదీరడానికి సిమెంటు బల్లలు, స్వయం ఉపాధికి తోపుడు బళ్లు ఇచ్చాను. మహిళల స్వయం ఉపాధికి స్త్రీశక్తి ద్వారా శిక్షణ ఇవ్వడమేగాక కుట్టు మిషన్లు ఇచ్చా.

పేదల ఇంట్లో పెళ్లిళ్లు జరిగితే పెళ్లికానుక పంపించాను. 25ఏళ్లుగా మంగళగిరి నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహిం చిన రెండు కుటుంబాలు నేను చేసిన సంక్షేమంలో పదోవంతు చేయగలిగారా? పదేళ్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ఆర్కే ఏనాడు గ్రామాల్లోకి రాలేదు, ప్రజల సమస్యలను గాలికొదిలేశారు. యువగళానికి ముందు నేను పాదయాత్ర చేసినపుడు నీరుకొండలో 6గంటలపాటు వీధివీధి తిరిగాను. అధికారంలోకి వచ్చిన ఆరునెలల్లో రాజధాని అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తిచేస్తాం.

ఏడాదిలో భూగర్భ డ్రైనేజి పూర్తిచేస్తాం. పైప్ లైన్ ద్వారా కృష్ణాజలాలను రప్పించి ప్రతిగడపకు కుళాయిల ద్వారా తాగునీరు అందిస్తాం. నియోజకవర్గంలో ఇళ్లులేని నిరుపేదలకు 20వేల ఇళ్ల నిర్మాణం చేపట్టి తాళాలు అందజేసే బాధ్యత నాది. గతంలో మాదిరి మంగళగిరికి ఐటి పరిశ్రమలు రప్పించి యువతకు ఉద్యోగాలు కల్పిస్తా.

### దళితులపై జగన్ సర్కారు ఊచకోత

జగన్ అధికారంలోకి వచ్చాక దళితులను ఊచకోత కోస్తున్నాడు. ఇదివరకెన్నడూ లేనివిధంగా దళితులపై దాడులు పెరిగాయి. దళితడ్రైవర్ సుబ్రహ్మణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన అనంతబాబును జగన్ పక్కన కూర్చోబెట్టుకుంటున్నాడు. పుంగనూరులో మద్యం అక్రమాలపై ప్రశ్నించిన ఓంప్రతాప్ ను పాపాల పెద్దిరెడ్డి చంపించారు. తూర్పుగోదావరిలో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన వరప్రసాద్ కు గుండుకొట్టించారు.

దళితబిడ్డల కోసం గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బెస్ట్



అవైలబుల్ స్కూల్స్, విదేశీవిద్య, పిజి ఫీజ్ రీఎంబర్స్ మెంట్ తోసహా 27 పథకాలను జగన్ రద్దుచేశారు. జగన్ కు రెండు బటన్లు ఉంటాయి. పదిరూపాయలు వంద కొట్టేయడం ఆయనకు వెన్నతో పెట్టిన విద్య. నిత్యావసర వస్తువుల ధరలు, ఇంటిపన్ను, చెత్తపన్ను, పెట్రోలు, డీజిల్ ధరలతో ప్రజలనెత్తిన మోయలేని భారాలు మోపాడు. అధికారంలోకి వచ్చాక దళి తులకు జగన్ రద్దుచేసిన 27సంక్షేమ పథకాలను పునరుద్ధ రిస్తాం. వృద్ధులకు 3వేల పెన్షన్ ను 4వేలు చేస్తాం.

### యువనేత దృష్టికి నీరుకొండ గ్రామ సమస్యలు

నీరుకొండ గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యలను యువనేత లోకేష్ దృష్టికి తెచ్చారు. గ్రామంలో హిందూ శ్మశాన వాటిక చెరువుకట్టపైన, క్రిస్టియన్ శ్మశానవాటికి ఊరిమధ్యలో ఉంది. ఈ రెండింటికీ స్థలాలు కేటాయించి మౌలిక వసతులు కల్పించాలి. రాజధానికి భూములిచ్చిన రైతులకు కౌలు చెల్లించాలి. విద్యుత్ బిల్లు ఎక్కువ వచ్చిందని పెన్షన్ కట్ చేస్తున్నారు. చాలచాలని వేతనంతో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు ప్రభుత్వ పథకాలు అందించాలి.

గ్రామ యువత ఆడుకోవడానికి ప్లేగ్రౌండ్ లేదు. రైతు కూలీలకు 3నెలలకోసారి పెన్షన్ ఇస్తూ ఇబ్బందులు పెడు తున్నారు. ప్రతినెలా పెన్షన్ సొమ్ము ఇచ్చేలా చర్యలు తీసు కోవాలని కోరారు. యువనేత లోకేష్ స్పందిస్తూ... రాజధాని రైతులకు చెల్లించాల్సిన కౌలు బకాయిలు వడ్డీతో సహా చెల్లిస్తాం. రైతుకూలీలకు ప్రతినెలా రూ.5వేల పెన్షన్ ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం. భూసేకరణ చేసి శ్మశానవాటికలను పూర్తి సదుపాయాలతో మహాప్రస్థానం మోడల్ లో అభివృద్ధి చేస్తాం.

కుంటిసాకులతో పెన్షన్లు కట్ చేసే విధానం లేకుండా అర్హులైన వారందరికీ పెన్షన్లు అందజేస్తాం. గ్రామంలో ప్లేగ్రౌండ్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని చెప్పారు. తనను ఆశీర్వదించి అత్యధిక మెజారిటీతో అసెంబ్లీకి పంపిస్తే అయిదేళ్లలో ప్రజలు శభాష్ అనేలా అభివృద్ధి చేసి చూపిస్తానని లోకేష్ పేర్కొన్నారు.

# మళ్ళీ జగనొస్తే.... రాజధాని భూములన్నీ అమ్మేస్తారు

- వైకాపా ఎన్నికల మానిఫెస్టోపై బహుజన ఐకాస బాలకోటయ్య

మంగళగిరి,మహానాడు:
అభివృద్ధి మాట లేని, ఉద్యోగ ఉపాధి అవకాశాల ఊసే లేని, రాజధాని ప్రస్తావన లేని 2024 ఎన్నికల మానిఫెస్టోను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టారని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య పేర్కొన్నారు. ఆయనకు మానిఫెస్టో అంటే కేవలం పిల్లలు కూడా నొక్క కలిగిన బటన్



నొక్కుడు మాత్రమే అని, అదే భగవత్ గీత అని ఎద్దేవాచేశారు. ముఖ్యమంత్రి జగన్ ప్రవేశ పెట్టిన వైకాపా 2024 ఎన్నికల మానిఫెస్టోపై బాలకోటయ్య మండిపడ్డారు.

58 నెలల పరిపాలనలో రెండు లక్షల 72 వేల కోట్లు నవరత్నాల ద్వారా ఇచ్చానన్నదే ముఖ్యమంత్రి చెప్పే సందేశం అని, ఈ సొమ్ము ఎవరిది? ఎలా వచ్చింది? అనే అంశాలను మాత్రం ఆయన దాట వేశారని చెప్పారు. రాష్ట్రంలో ఐదేళ్ళలో లక్షా 20 వేల కోట్ల మద్యం విక్రయాలు జరిగాయని, ఏటా 2 వేల కోట్ల ఇసుక అమ్మకాలు, ఏటా 50 వేల కోట్లు విద్యుత్ చార్జీల భారం, దాదాపు 11 లక్షల కోట్ల వివిధ రకాల అప్పుల బరువు మోశామని, వీటి ద్వారా మాత్రమే అరకొర రత్నాలను ఇచ్చారని చెప్పారు. రాబడి మార్గాలను ధ్వంసం చేసి, పోబడి మార్గాలు చెప్పటమే జగన్మాయ అని, అభివృద్ధి ప్రస్తావన లేకుండా డబ్బులు ఎలా ఇస్తారని ఆయన ప్రశ్నించారు.

మళ్ళీ జగన్ అధికారంలోకి వస్తే, హరిశ్చంద్రుడిని నడి బజారులో వేలం వేసి అమ్మినట్లు, రాజధాని కోసం 28,881 మంది రైతులు ఇచ్చిన 34,423 ఎకరాలను గుత్త మొత్తంగా విక్రయించే ప్రమాదం లేకపోలేదని, అమరావతి రైతులు మరిచిపోవద్దని స్పష్టం చేశారు. రాజధాని భవిష్యత్తు ఇప్పటికీ బలిపీఠంపైనే ఉందని తెలిపారు. అధికారమే పరమావధిగా ముఖ్యమంత్రి నవ రత్నాలతో ప్రజలను మాయ చేస్తున్నారని, ఉద్యోగులకు జీతాలు, అంగన్వాడిలకు వేతనాలు, రాజధాని రైతులకు కౌళ్ళు, వృద్ధులకు సకాలంలో పింఛన్లు ఇవ్వకుండా, వేధించిన ముఖ్యమంత్రి పెంపు రత్నాల మానిఫెస్టో ను ఎలా అమలు చేస్తారు? అని ప్రశ్నించారు.

తాను పట్టిన కుందేలుకు మూడే కాళ్ళు అన్న చందంగా మూడు రాజధానుల మూరపు నామస్మరణను ముఖ్యమంత్రి మరువలేదని, ఈ దుర్మార్గం రాష్ట్రానికి శాపంగా మారుతోం దన్నారు. అమరాతిని ముఖ్యమంత్రి లేకుండా చేస్తే, రాష్ట్రం మూడు రాజధానులకు బదులుగా మూడు రాష్ట్రాలుగా విడిపోక తప్పదని, ప్రత్యేక మధ్యాంధ్ర రాష్ట్ర మహా ఉద్యమాన్ని తామే చేపట్టి తీరుతామని బాలకోటయ్య హెచ్చరించారు.

7
జనం గుండె చప్పుడు
మహానాడు
www.mahanaadu.com
డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024


# అధికార పార్టీకి దాసోహమైన డీజీపీ, చీఫ్ సెక్రటరీ

**కొమ్ముకాస్తున్న వారిని వెంటనే బదిలీ చేయాలి**

**మరో ఇద్దరు అధికారులపైనా చర్యలు తీసుకోవాలి**

**కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకుడికి ఫిర్యాదు**

**రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యమన్న వర్ల రామయ్య**

**అమరావతి, మహానాడు:**
కేంద్ర ఎన్నికల సంఘం ప్రత్యేక పరిశీలకుడు రామ్మోహన్‌రావు మిశ్రాను ఆదివారం సాయం త్రం నోవాటెల్ హోటల్‌లో ఎన్డీయే కూటమి నేతలు కలిసి ఫిర్యాదు చేశారు. ఎన్నికల నేపథ్యం లో అధికార పార్టీ అరాచకాలు, అధికారుల తీరుపై వివరించారు. రాష్ట్రంలో శాంతిభద్రతల వైఫల్యాలపై సవివరంగా క్రోడీకరించిన పుస్తకాన్ని ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు వర్ల రామయ్య మాట్లాడుతూ డీజీపీ రాజేంద్రనాథ్‌రెడ్డి, చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి అధికారంలో కొనసాగితే ఎన్నికలు సజావుగా సాగే పరిస్థితి లేదని వారిద్ద రిని వెంటనే బదిలీ చేయాలని కోరారు. శాంతిభద్రతలను కాపాడాల్సిన పోలీసులు డీజీపీ ఆదేశాలతో ఏకపక్షంగా అధికార పార్టీకి మొగ్గు చూపుతున్న విషయాన్ని వివరించారు. రాష్ట్రం లో శాంతిభద్రతలు ఘోరంగా విఫలమైన నేపథ్యంలో గతంలో రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా పనిచేసిన ఐఏఎస్ అధికారి రమేష్‌కుమార్ తన ప్రాణాలకు ముప్పు అని హైదరాబాద్‌కు మకాం మార్చి కేంద్ర ప్రభుత్వానికి ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తు చేశారు.

**లిక్కర్ డంపులు వెలికి తీయించాలి**

తెలుగుదేశం పార్టీ ఫిర్యాదులిస్తే ముద్దాయిలపై బెయిల్ వచ్చే కేసులు, అధికార పార్టీ ఫిర్యాదులిస్తే తెలుగుదేశం పార్టీపై బెయిలు రాని కేసులు నమోదు చేసి ఇబ్బంది పెడుతు న్నారని చెప్పారు. రాష్ట్రమంతటా లిక్కర్ డంప్‌లు ఏర్పాటు చేసి ఇతరులకు దొరకకుండా చేశారని, సర్వేపల్లిలో మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డికి చెందిన డంప్‌ను పట్టుకున్న విషయాన్ని వివరించారు. రాష్ట్రమంతా ఎస్ఈబీ అధికారులతో తనిఖీలు చేయించి లిక్కర్ డంప్‌లు వెలికి తీయాలని కోరారు. సోషల్ మీడియాలో టీడీపీ నాయకులను వారి ఇంటి మహిళలను కూడా బజారుకీడుస్తుంటే పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని ఫిర్యాదు చేశారు. అదే టీడీపీ వారిపై ఫిర్యాదులు వస్తే వెంటనే అరెస్టు చేసి జైళ్లకు పంపుతున్నారన్నారు. పోస్టల్ బ్యాలెట్ విషయంలో ఇంకా ఆర్వోలకు క్లారిటీ ఇవ్వాల్సిన



అవసరం ఉందన్నారు.

**ధనుంజయరెడ్డి, సునీల్‌కుమార్‌పై చర్యలు తీసుకోండి**

అధికార పార్టీకి చెందిన మేనిఫెస్టో విడుదల కార్యక్రమంలో పాల్గొన్న ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని వెంటనే సస్పెండ్ చేయాలని కోరుతూ ఆధారాలు సమర్పించారు. దళితులకు మేనిఫెస్టోలో ప్రాధాన్యత ఇచ్చినందుకు ముఖ్యమంత్రిని అభినందిం చిన ఐపీఎస్ అధికారి సునీల్‌కుమార్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. అన్ని విషయాలు విన్న ఆయన పోలీసు పరిశీలకులను కూడా కలిసి ఫిర్యాదు చేయాలని సూచించారు. బీజేపీ నేత లంకా దినకర్ మాట్లాడుతూ 33 మంది వృద్ధుల మరణానికి కారణమైన చీఫ్ సెక్రటరీ గురించి ఆయన దృష్టికి తీసుకెళ్లాం. ఐఏఎస్ అధికారి ధనుంజయరెడ్డిని, సునీల్ కుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని కోరినట్లు తెలిపారు. జనసేన ప్రధాన కార్యదర్శి టి.శివశంకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అధికారులు వ్యవహరిస్తున్న తీరు, పింఛన్ల పంపిణీ విధానంపై సీఎస్ వ్యవహార శైలి, డీజీపీ, ప్రిన్సిపల్ సెక్రటరీల వ్యవహారశైలిని వివరించినట్లు చెప్పారు. తప్పనసరిగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసులురెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు కోదూరి అఖిల్, తెలుగు యువత అధికార ప్రతినిధి బందారు వంశీ, టీడీపీ నేత వల్లూరి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రస్తావన లేని వైకాపా మేనిఫెస్టో

**ఓట్లు దండుకునేందుకు పథకాల కొనసాగింపు**

**జనచైతన్య వేదిక అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి**

**గుంటూరు, మహానాడు:**
వైసీపీ శనివారం విడుదల చేసిన ఎన్నికల మేనిఫెస్టోలో అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వలేదని, ప్రజల సొమ్ముతో ఓట్లు దండుకునే పథకాల కొనసాగింపునకు ప్రాధాన్యం ఇచ్చారని జనచైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి విమర్శించారు.

గుంటూరు జన చైతన్య వేదిక హాలులో ఆదివారం విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోక్‌సత్తా జిల్లా కార్యదర్శి ఎన్.అరవింద్, అఖిలభారత పంచాయతీ పరిషత్ జాతీయ ఉపాధ్యక్షుడు జాస్తి వీరాంజనేయులు, రేట్ పేయర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు ఓ.నారాయణరెడ్డి పాల్గొన్నారు.




లక్ష్మణరెడ్డి ప్రసంగిస్తూ గత ఎన్నికల మేనిఫెస్టోలో సంపూర్ణ మద్యనిషేధాన్ని దశలవారీగా అమలు చేస్తామని ఆచరణలో మద్యం అమ్మకాలను 1.5 లక్షల కోట్లకు చేర్చారన్నారు. ఇటీవల ప్రకటించిన మేనిఫెస్టోలో మద్య నిషేధం ప్రస్తావన లేకపోవడం శోచనీయమన్నారు.

# అబద్ధాల ప్రొఫెసర్ కేసీఆర్...

**పొలిటికల్ పవర్ లేనందుకే ఆయన బాధ**

**పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి**

**హైదరాబాద్, మహానాడు:**
గాంధీ భవన్‌లో ఆదివారం పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి మీడియా సమావేశంలో మాట్లాడారు. అబద్ధాల ప్రొఫెసర్ కేసీఆర్.. కల్వకుంట్ల పేరు తీసేసి అబద్ధాల కేసీఆర్ అని పెట్టాలని వ్యాఖ్యానించారు. కేసీఆర్ బాధ కరెంట్ గురించి కాదు..పొలిటికల్ పవర్ లేనందు కని చురక అంటించారు. మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ నివాసంలో కేసీఆర్ భోజనం చేసేటప్పుడు మూడు సార్లు కరెంట్ పోయింది అంటే ఎవరు నమ్మరు. రాష్ట్రం ఎప్పుడు విడిపోతే అప్పుడు సీఎం కావాలి అనుకునేవాడు కేసీఆర్. తెలంగాణ విభజన తరువాత ప్రజలు ఎట్లా జీవిస్తున్నారని ఎప్పుడైనా కేసీఆర్ అడిగారా. సీఎంగా ఉన్నపుడు ప్రజలు గుర్తులేరు.. ప్రతిపక్షంలోకి వచ్చాక ప్రజలు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి ప్రజలు పొలిటికల్ పవర్ కట్ చేశారు. గత్యంతరం లేక పార్లమెంట్



ఎన్నికల్లో ప్రచారం చేస్తున్నారు. పది సంవత్సరాల పాలనలో కెసిఆర్ ఎప్పుడైనా సెక్రటేరియట్‌లో ప్రజలకి అందుబాటులో ఉన్నారా? పదేళ్లు సీఎంగా ఉన్నపుడు ట్విట్టర్ లేదు .. ప్రతిపక్షంలోకి వచ్చాక ట్విట్టర్ వచ్చిందా అని ప్రశ్నించారు.

# మే 1న ఇంటి దగ్గరే పెన్షన్లు పంపిణీ చేయాలి

**వినుకొండలో కూటమి శ్రేణుల నిరసన కార్యక్రమం**

**పాల్గొన్న టీడీపీ అభ్యర్థి జి.వి.ఆంజనేయులు**

**వినుకొండ, మహానాడు:**
రాష్ట్రవ్యాప్తంగా మే 1వ తేదీనే లబ్దిదారులకు ఇళ్ల దగ్గరే పింఛన్లు పంపిణీ చేయాలని కోరుతూ వినుకొండ 14వ వార్డులో టీడీపీ శ్రేణులు ఆదివారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. వినుకొండ కూటమి అభ్యర్థి జి.వి.ఆంజనేయులు, జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొనిజేటి నాగశ్రీను రాయల్, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. జీవీ మాట్లాడుతూ గత నెలలో 32 మంది అభాగ్యుల ప్రాణాలు తీసిన విషాదం పునరావృతం కానివ్వొద్దని, కుట్రలు ఆపి అవ్వా తాతలకు ఇంటికే పింఛను అందించాలని విజ్ఞప్తి చేశారు. పింఛన్లు ఇంటికి ఇవ్వకుండా ఇబ్బంది పెడితే ఓట్లు పడతాయని భావిస్తున్నారని కానీ, వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదన్నారు.



అవసరమైతే ప్రభుత్వ కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. జగన్ ఇప్పటికైనా కుట్రలు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర నిధులతో మరో జిమ్మిక్కులా వైసీపీ మేనిఫెస్టో

**బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు**

**విజయవాడ, మహానాడు:**
కేంద్ర నిధులతో మరో జిమ్మిక్కులా వైసీపీ మేనిఫెస్టో ఉందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వేటుకూరి సూర్యనారాయణరాజు వ్యాఖ్యానించారు. ఆదివారం వైసీపీ విడుదల చేసిన మేనిఫెస్టోపై బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పాత సీసాలో పాత సారా లాగా వైసీపీ మేనిఫెస్టో ఉందని, మేనిఫెస్టో ఒక జిమ్మిక్కుగా అభివర్ణించారు. కేంద్ర నిధులతో పార్టీ మేనిఫెస్టో ఎలా రూపొందిస్తారని ప్రశ్నిం చారు. 2019 హామీలు తీర్చ కుండా పాత పాటే పాడినట్లుంది. కేంద్ర పథకాల పేర్లు మార్చి తమవిగా చెప్పుకున్నారు. ప్రధానమంత్రి స్వానిధి పథకానికి పేరు మార్చుకుని మేనిఫెస్టోలో పెట్టుకున్నారు. వైద్య రంగానికి కేంద్రం ఇచ్చే పథకం పేరు మార్చుకున్నారు. కేంద్రం ఇచ్చే ఎస్సీ, ఎస్టీ,




బీసీ సబ్ ప్లాన్ నిధులు పక్కదారి పట్టిస్తున్నారు. బీజేపీ కేంద్రంలో ఏం చెప్పిందో అవన్నీ 100 శాతం మోదీ నేతృత్వంలో చేసి చూపించామని, కేంద్రంలో చేసినవన్నీ రాష్ట్రంలో జరుగుతాయన్నారు. ఈ సమావేశంలో మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు షేక్ బాజి, టూర్స్ ఇన్‌చార్జ్ కిలారు దిలీప్, యశ్వంత్, మల్లిఖార్జునమూర్తి, శశికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఐదేళ్ల వైసీపీ పాలనపై చార్జిషీట్

**మాఫియా రాజ్యం, అవినీతి, నేరాల్లోనే అగ్రస్థానం**

**అరాచకాలే తప్ప అభివృద్ధి పట్టని ప్రభుత్వం**

**నరసరావుపేట టీడీపీ అభ్యర్థి చదలవాడ అరవిందబాబు**

**నరసరావుపేట, మహానాడు**
వైసీపీ ఐదేళ్ల పాలనలో అన్యాయాలు, అక్రమాలు, అవినీతే తప్ప అభివృద్ధి లేదని నరసరావు పేట టీడీపీ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి చదలవాడ అరవిందబాబు పేర్కొన్నారు. టీడీపీ కార్యాల యంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కూటమి తరపున ఐదేళ్ల వైసీపీ పాలనపై చార్జిషీట్ విడుదల చేశారు. అనంతరం మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో రాష్ట్రానికి వైసీపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందన్నారు. కక్షపూరితమైన



చర్యలు తప్ప ఎటువంటి అభివృద్ధి లేదన్నారు. నిత్యావసరాల ధరలు, విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచేశారని, ప్రజలపై పన్నుల భారాన్ని వేశారన్నారు.

# రిజర్వేషన్ల అంశంలో బీజేపీపై విషప్రచారం

**కాంగ్రెస్ పార్టీ రెచ్చగొడుతోంది**

**రేవంత్‌రెడ్డి చర్చకు వస్తావా?**

**సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి సవాల్**

**హైదరాబాద్, మహానాడు:**
బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో కేంద్ర మంత్రి, సికింద్రాబాద్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి ఆదివారం మీడియా సమావేశంలో మాట్లాడారు. గత పదేళ్లుగా అధికారానికి దూరంగా ఉన్న కాంగ్రెస్ పార్టీ ఏదో రకంగా అధికారంలోకి రావాలని చూస్తుందన్నారు. రిజర్వేషన్లు తొలగిస్తామని, రద్దు చేస్తామని తమపై దుష్ప్రచారం చేస్తున్నారు.



అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బీజేపీ, బీఆర్ఎస్ ఒకటే అని ప్రచారం చేశారు. బీజేపీ రిజర్వేషన్లు రద్దు చేస్తుందని కాంగ్రెస్ చేస్తున్న ప్రచారం ఈ దశాబ్దపు అతి పెద్ద అబద్ధమని వ్యాఖ్యానించారు. మతపరమైన రిజర్వేషన్లను అమలు చేస్తూ బీసీలకు గండి కొట్టింది కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. అలాంటి కాంగ్రెస్ పార్టీకి బీసీల రిజర్వేషన్లపై బీజేపీని విమర్శించే నైతిక హక్కు లేదన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో ఒకటి రెండు సీట్లకే కాంగ్రెస్ పార్టీ పరిమితం కాబోతుంది...దానిని తట్టుకోలేక విష ప్రచారం చేస్తూ రెచ్చగొడుతున్నారని అన్నారు. ఏ ప్రాతిపదికన సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతున్నారో చర్చకు రావాలని సవాల్ చేశారు.

**మైదుకూరు మున్సిపాలిటీ 3వ వార్డులో ఆదివారం కూటమి అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి టీడీపీ మినీ మేనిఫెస్టోలోని పథకాలను వివరించారు.**



# గుడివాడ రూపురేఖలు మారుస్తాం

**నవరత్నాలతో మరోసారి మోసపోవద్దు**

**కూటమితోనే సామాజిక న్యాయం :**

**టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము**

**గుడివాడ, మహానాడు:**
గుడివాడ నియోజకవర్గానికి చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు సహకారంతో గుడివాడ రూపురేఖలు మారుస్తామని గుడివాడ టీడీపీ అభ్యర్థి వెనిగండ్ల రాము పేర్కొన్నారు. గుడివాడ రూరల్ మండలం పాతమల్లాయిపాలెం లో ఆదివారం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బంటుమిల్లి రోడ్డులో రాముకు ఘన స్వాగతం పలికారు. తమ సాంప్రదాయం ప్రకారం ఆయనను మైనార్టీ పెద్దలు సత్కరించారు. మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షుడు వాసే మురళి ఎన్డీఏ కూటమి పార్టీల శ్రేణులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ సీఎం జగన్ ప్రభుత్వ అసమర్థత, కొడాలి నాని దోపిడీలు, అరాచకాలు, చంద్రబాబు సూపర్ 6 పథకాలను వివరించారు. వారికి వీధి వీధినా బ్రహ్మరథం పట్టారు. అనంతరం గ్రామంలోని బాబా వారి దర్గాలో ప్రత్యేక ప్రార్ధన లు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు సూపర్ సిక్స్ పథకాలను నమ్ముతున్నారని, నవరత్నాల మోసాలను నమ్మేందుకు సిద్ధంగా లేరని తెలిపారు. టీడీపీ అధికా రంలోకి వస్తే అన్ని వర్గాలకూ న్యాయం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో కులగణనతో పాటు స్కిల్ గణన కూడా చేయిస్తామని చంద్రబాబు ఇప్పటికే ప్రకటించారని గుర్తుచేశారు. గుడివాడ నియోజ కవర్గానికి చంద్రబాబు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో చంద్రబా బు సహకారంతో గుడివాడ రూపురేఖలు మారుస్తామని తెలిపారు. మారుమూల గ్రామానికి సైతం



తాగునీరు, అన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయిస్తామని చెప్పారు. రాము ప్రచారంలో టీడీపీ నాయకులు సమ్మెట బ్రహ్మాజీ, సర్దార్ బేగ్, రషీద్ బేగ్, ఎం.డి.ఇసా క్, హకీమ్, బాబర్ బేక్, సాబీర్ ఉల్లా బేగ్, అట్లూరి రమణ ప్రసాద్, ఎస్.కె.ఇబ్రహీం, ఎస్.కె. ముజాహుద్దీన్, సర్కార్, అబ్దుల్ సత్తార్, జానీ, రఫీ, జబీన్, షరీఫ్, నూరు అహ్మద్, షేక్ జానీ భాష, ఎం.డి.నజీర్, ఎం.డి.వజీర్, షేక్ నజీమ్, షేక్ కాజా, ఎం.డి.యాకోబు, హబీబుల్లా, ఎం.డి.వలి, కదం శ్రీనివాసరావు, ఏసుపాదం, గడ్డం ప్రకాష్‌దాస్, వర్రె నాగరాజు, గుడివాడ నియోజకవర్గ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జనం గుండె చప్పుడు

# మహానాడు

www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ ‖ సోమవారం 29, ఏప్రిల్ 2024

## రిజర్వేషన్లకు ఆరెస్సెస్ వ్యతిరేకం కాదు

(మొదటిపేజీ తరువాయి..)

విద్యాభారతి ఆధ్వర్యంలో నిర్మించిన విద్యాభారతి విజ్ఞాన కేంద్రం ఇంటర్నేషనల్ స్కూల్‌ని ప్రారంభించిన సందర్భంగా చేసిన ప్రసంగంలో రిజర్వేషన్లపై స్పందించారు.

"ఈ మధ్య కాలంలో బాగా సర్క్యులేట్ అవుతున్న ఒక వీడియో నా దృష్టికి వచ్చింది. అందులో ఏముందంటే 'సంఘ్ వారు బయటకు బాగా మాట్లాడతారు గానీ, అంతర్గతంగా వారు రిజర్వేషన్లకు వ్యతిరేకమని చెబుతుంటారు ఇదే విషయాన్ని బయటకు చెప్పలేరు' అని ఉంది. ఇది పూర్తిగా అసత్యము, తప్పుడు ప్రచారం. రాజ్యాంగంలో రిజర్వేషన్లను పొందుపరచినప్పటి నుంచీ రాజ్యాంగం అందిస్తున్న అన్ని రిజర్వేషన్లకూ సంఘ్ పూర్తి మద్దతు తెలియజేస్తోంది.

సంఘ్ చెప్పేదేంటంటే రిజర్వేషన్లు ఎవరెవరికి వర్తింపజేయబడ్డాయో వారికి అవసరమైనంత కాలమూ సమాజంలో భేదభావాల వంటి సామాజిక కారణాలు ఉన్నంత కాలం అవి కొనసాగాలి. కానీ, ఆ వీడియోలో నేను సమావేశం పెట్టినట్టుగా దృశ్యాలున్నాయి. అసలు అలాంటి సమావేశం ఎప్పుడూ జరగనేలేదు. ఇలా జరగనివాటిని చూపించేలా టెక్నాలజీ ఉంది, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ ఉంది, సోషల్ మీడియా ఉంది. వీటి ద్వారా మంచి విషయాలూ వెళుతుంటాయి. చెడు అంశాలు వెళుతుంటాయి. ఇదంతా సోషల్ మీడియా స్వభావం కాదు.. సోషల్ మీడియాను ఉపయోగించేవారి స్వభావం." అని మోహన్ భాగవత్ అన్నారు.

మనిషికి పరిపూర్ణత్వం రావాలంటే విద్య చాలా అవసరమని, అందరికీ ఇది అత్యావశ్యకమని ఆర్‌ఎస్ఎస్ సర్ సంఘ్ చాలక్ పేర్కొన్నారు. విద్య అంటే కేవలం బయటి జ్ఞానం మాత్రమే కాదని, లోపలి జ్ఞానం కూడా తెలుసుకునేంతగా ఎదగాలన్నారు. మాతృ భాషలో విద్య చాలా అవసరమని, ఈ విద్యను జ్ఞానం కోసం ఉపయోగించుకోవాలని సూచించారు. విద్యను జ్ఞానం కోసం వినియోగిస్తూ.. ధనాన్ని దానం కోసం ఉపయోగించాలని, కండ బలాన్ని దేశం కోసం వినియోగించాలని సూచించారు.

పిల్లలకు విద్యతో పాటు వివేకం నేర్పించి, లోకకల్యాణం గురించి వివరించాలన్నారు. విశ్వమంతా తమ కుటుంబమనే భావనతో వుండాలని,మనం విశ్వ గురువు గురించే మాట్లాడుతుంటామని గుర్తు చేశారు. పాఠశాల నిర్మాణంలో నిస్వార్థంగా సేవలందించి అందరికీ మోహన్ భగవత్ ధన్యవాదాలు ప్రకటించారు.

ఈ పాఠశాల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా పరమహంస పరివ్రాజకారాచర్య త్రిదండి చిన శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి విచ్చేశారు. చిన జీయర్ స్వామితో కలిసి డాక్టర్ మోహన్ జీ భాగవత్ పాఠశాల భవనాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అనుగ్రహ భాషణం చేసిన చిన జీయర్ స్వామి దేశం సమస్యల్లో ఉన్నప్పుడు ప్రధానమంత్రి నరేంద్రమోదీ మార్గదర్శనం చేశారని అన్నారు.

భారత్‌ను విశ్వ గురు స్థానంలో నిలిపేందుకు ఆయన ఎనలేని కృషి చేస్తున్నారని వివరించారు. తాను రాజకీయ నాయకుడిని కాదని, కేవలం ఒక భారతీయుడుగా తన వాదనలు వినిపిస్తున్నానని చిన జీయర్ స్వామి స్పష్టం చేశారు. విద్య అన్నది పొట్ట కూటి కోసం కానే కాదని, సమాజంలో సక్రమమైన పౌరుడిగా తయారు చేసుకొనేందుకు అని వివరించారు. అటువంటి విలువలతో కూడిన విద్యను శిశు మందిర్‌లు అందిస్తున్నాయని అన్నారు.

విద్యాభారతి విజ్ఞాన కేంద్ర పాఠశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంఘ్ అఖిల భారతీయ ప్రచార ప్రముఖ్ సునీల్ అంబేకర్, క్షేత్ర ప్రచారక్ సుధీర్, క్షేత్ర సహ ప్రచారక్ భరత్, ప్రాంత ప్రచారక్ లింగం శ్రీధర్, విద్యాభారతి క్షేత్ర అధ్యక్షులు డాక్టర్ చామర్తి ఉమామహేశ్వరరావు, సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్ రెడ్డి, ప్రాంత ఉపాధ్యక్షులు పసర్తి మల్లయ్య, కార్యదర్శి ముక్కాల సీతారాములు, సంఘటన కార్యదర్శి పతకమూరి శ్రీనివాస్, పాఠశాల అధ్యక్షులు తేలు కుంట్ల రమేష్ గుప్తా, కార్యదర్శి విష్ణు వర్దన్ రాజు తదితరులు పాల్గొన్నారు. విజ్ఞానకేంద్రం ఏర్పాటుకి భూమి, వస్తు రూపంలో తోడ్పాటు అందించిన దాతలను ఆత్మీయంగా సత్కరించారు. పిల్లల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.




## మీ రక్తం మరగడం లేదా ? మీలో పౌరుషం లేదా?

- దళితులను తోట ఇనుప రాడ్‌లతో కొట్టి చిత్ర హింసలు పెట్టారు.
- గుండ్లు కొట్టించి, కనురెప్పలు, మీసాలు తీయించి అవమానించారు
- కోర్టు కూడా తోట నేరస్థుడని నిర్ధారించింది
- దళితులై వుండి ఇంకా అతనిని సమర్థిస్తున్నారా
- తోట వెనుక నిలిస్తే అంబేద్కర్ ఆశయాలను వదిలేసినట్టే
- ఓటు అనే ఆయుధంతో తో తోట రాజకీయ చరిత్రకు శిరోముండనం చేయాలి
- తోటను చిత్తుగా ఓడించి జగన్ కు బుద్ధి చెప్పాలి
- తోటకు ప్రజా కోర్టులో ఓటమి గురించే రాష్ట్ర దళితుల ఎదురుచూస్తున్నారు.
- మండపేట రౌండ్ టేబుల్ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ముప్పాళ్ళ సుబ్బారావు

మండపేట,

అహంకారంతో దళితులను చిత్రవధ చేసి ఘోరంగా అవమానించిన తోట త్రిమూర్తులకు దళితులు ఓటుతోనే అతని రాజకీయ జీవితానికి శిరోముండనం చేయాలని ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు, ఏపీ బార్ కౌన్సిల్ సభ్యులు, సమాచార హక్కు చట్ట రక్షణ వేదిక వ్యవస్థాపకులు ముప్పాళ్ళ సుబ్బారావు అన్నారు. దళితులపై జరుగుతున్న దమనకాండ లను నిరసిస్తూ మండపేట శుభమస్తు కళ్యాణ మండపం లో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి దూలి జయరాజు మాదిగ సభాధ్యక్షతన నిర్వహించిన మేధావుల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన పలువురు నేతలు మాట్లాడుతూ డాక్టర్ సుధాకర్‌కు జరిగిన అన్యాయంపై ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఆనంతబాబు దళితులను చంపి డోర్ డెలివరీ చేసారని దుయ్యబట్టారు. గాయాలతో డ్రైవర్ శరీరం పై 23 చోట్ల గాయాలు వున్నా సరే అనంతబాబు నే సమర్ధిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అతనికి మధ్యస్థ బెయిల్ ఇప్పించేందుకుఎంతో కృషి చేసిందన్నారు. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు దళితులకు శిరో ముండనం చేసి జాతినీ అవమానించారని ఆవేదన వ్యక్తం చేశారు. దళితులకు మేనమామగా ఉంటానని చెప్పిన జగన్ దళి తులను చంపి, అవమానించిన వారికే సీట్లు కట్టబెట్టి ఆయన సైతం దళిత ద్రోహిగా మిగిలాడన్నారు. ముఖ్యంగా మండపేట నియోజకవర్గ ప్రజలు ఇచ్చే తీర్పు కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. ఈ తీర్పు దళిత జాతిపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. మండపేట లో తోట గెలిస్తే దళితులపై దాడులు పెరిగిపోతాయన్నారు. ఎన్ని చేసినా ఏమీ కాదులే అని తప్పుడు సంకేతాలు రాష్ట్రమంతటా వెళతయన్నారు. ఇది రాష్ట్ర ప్రజలకు మంచిది కాదన్నారు.నెరస్తుడని కోర్టులో నిర్ధారణ అయిన తోట త్రిమూర్తులను ఘోరంగా ఓడించి మరోసారి మరొకరికి ఇలాంటి తప్పుడు ఆలోచన రాకుండా చేయాలన్నారు. కోర్టు శిక్ష విధించిన తరువాత కూడా తోట వెనుక నిలిస్తే వారంతా అంబేద్కర్ ను వ్యతిరేకించిన వారుగా, జాతి ద్రోహులుగా మిగిలిపోతార న్నారు. ఆనాడు దళితులను ఇనపరాడ్ లతో చిత్ర హింసలు పెట్టీ గుండుతో పాటు మీసాలు,కనుబొమ్మలు సైతం తొలగించి అవమానిస్తే రోజులు తరబడి బాధితులు కుమిలి కుమిలి ఏడ్చారన్నారు.

ఓ జర్నలిస్టు సోదరుడు ధైర్యం చేసి ఘటన జరిగిన కొద్ది రోజులకు వార్త రాస్తే అప్పటి జిల్లా ఎస్పీ త్రిపాఠి దీనిపై స్పందించి నేరుగా ఆయనే బాధితుల వద్దకు వచ్చి ధైర్యం భరోసా ఇస్తే అప్పుడు వారు పిర్యాదు చేశారన్నారు. ఇంతటి నేర స్వభావం వున్న వ్యక్తికి అసెంబ్లీలో అడుగుపెట్టే హక్కు లేదన్నారు. ఈ ఘటనలు మీలో రక్తాన్ని మరిగించడం లేదా మీకు పౌరుషాన్ని కలిగించడం లేదా అంటూ ఆవేదన స్వరంతో మాట్లాడారు. అనంతబాబుకు జరిగినట్టుగా తోటకు అవమానాలు జరగాలన్నారు. దళిత కాలనీల్లో అడుగుపెడితే తోటను తరిమి తరిమి కొట్టాలన్నారు.

అట్రాసిటీ చట్టం రక్షణగా ఉన్నాసరే దళితులపై ఇంత విచక్షణా రహితంగా ప్రవర్తించిన తోట పట్ల బీసీ లు సైతం అప్రమత్తంగా ఉండాలన్నారు. దళితులకు ఎదురైన పరిస్థితులే రేపు బీసీ లకు ఎదురు కావచ్చన్నారు. తోట ఏ రాజకీయ పార్టీ లో వున్నా సరే ప్రజలు అతన్ని వ్యతిరేకించాలన్నారు. ఓటు ద్వారా తగిన శాస్తి చేసి నేరస్థులకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. మరోనేత మాట్లాడుతూ 1990లో ఎమ్మెల్సీ తోట గేదెలు అమ్మిపెట్టినందుకు తొక డబ్బులు కింద గేదెకి 5 రూపాయలు తీసుకునేవారన్నారు. అలాంటి వ్యక్తికి నేడు ఇన్ని వందల కోట్లు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. అవినీతి అక్రమాలు, సెటిల్ మెంట్లు, దందాలుతోనే ఇంత డబ్బు సంపాదించరాన్నారు. అన్ని వర్గాల ప్రజలు ఐకమత్యంగా ఎమ్మెల్సీ తోటను ఓడించాలన్నారు. ఈ సమావేశంలో అత్యధిక సంఖ్యలో దళిత నాయకులు, మేధావులు తదితరులు పాల్గొన్నారు.

## సాహస బాలుడికి ముఖ్యమంత్రి రేవంత్ అభినందన

**హైదరాబాద్, మహానాడు:** హైదరాబాద్ శివారులోని ఓ పరిశ్రమలో ఈ నెల 26న జరిగిన అగ్నిప్రమాదం నుంచి ఆరుగు రిని కాపాడిన సాయిచరణ్‌ను ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభినందించారు. ఇటీవలే పదో తరగతి పూర్తి చేసిన 15 ఏళ్ల సాయిచరణ్‌ది రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గం నందిగామ. పరిశ్రమలో కార్మికులు చిక్కుకోగా తాడు కట్టి కార్మికులను రక్షించాడు. ఈ విషయం సీఎం దృష్టికి వెళ్లడంతో బాలుడిని పిలిపించి అభినందించారు.



## కేసీఆర్, కేటీఆర్ గుండు పగలగొట్టడమే మిగిలింది

(మొదటిపేజీ తరువాయి..)

హామీ ఇచ్చారు. కుల గణన ఎక్స్ రే లాంటిదని రాహుల్ స్పష్టం చేశారు. దేశంలో రిజర్వేషన్లు లేకుండా చేయాలని బీజేపీ కంకణం కట్టుకుంది. మోదీ, అమిత్ షా లకు ఆదానీ, అంబానీ తోడయ్యారు. 2025లోగా రిజర్వేషన్లు రద్దు చేసే కుట్ర చేస్తున్నారు.

రాజ్యాంగాన్ని పూర్తిగా మార్చేసి దేశాన్ని రిజర్వేషన్ రహిత దేశంగా మార్చాలనే ఆలోచనతో దాడి చేస్తున్నారు.దేశ మూలవాసులైన దళితులపై,గిరిజనులపై, ఓబీసీలపై సర్జికల్ స్ట్రైక్స్ చేస్తున్నరు.ఈ ఎన్నికల క్షేత్రంలో సర్జికల్ స్ట్రైక్స్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు. దేశం అత్యంత ప్రమాదకర పరిస్థితుల వైపు వేగంగా ప్రయాణిస్తుంది. కుట్రలను తిప్పికొట్టేందుకు ప్రయత్నిస్తున్న కాంగ్రెస్ పై మోదీ, అమిత్ షా విష ప్రచారం చేస్తున్నారు.

తాళి పుస్తెలు అమ్మేస్తారంటూ విచక్షణారహిత ఆరోపణలు చేస్తున్నారు. ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి బాధ్యతా రాహిత్యంగా మాట్లాడుతున్నారు. ఎవరి కష్టార్జితం వాళ్లదే.. ఎవరి సంపాదన వారిదే. భార్య ఆస్తిని కూడా అనుమతి లేకుండా భర్త తీసుకోవడానికి హక్కు లేదని న్యాయస్థానాలు చెబుతున్నాయి. ప్రజల్ని తప్పుదోవ పట్టించి ఎన్నికల్లో 400 సీట్లు గెలవాలని వికృత రాజకీయ క్రీడకు తెర లేపారు.

ఆరెస్సెస్ మనువాద సిద్ధాంతాన్ని బీజేపీ అమలు చేయాలని చూస్తోంది. రిజర్వేషన్ రహిత దేశంగా మార్చడానికి 400 సీట్లు కోరుకుంటున్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి హిందూ సమాజాన్ని ఒకటిగా చూపాలని ఆరెస్సెస్ ప్రణాళికలు వేసింది. అరెస్సెస్ ప్రణాళికను బీజేపీ అమలు చేస్తోంది.

ట్రిపుల్ తలాక్, 370 ఆర్టికల్, యూనిఫామ్ సివిల్ కోడ్, సిటిజన్ అమెండమెంట్ యాక్ట్ విషయంలో గత పది నెలలుగా ఆరెస్సెస్ విధానాలను అమలు చేసుకుంటూ వస్తున్నారు. రిజర్వేషన్లు రద్దు చేసి దళితులు, గిరిజనులు, ఓబీసీలను కార్పొరేట్ల ముందు కట్టు బానిసలుగా నిలబెట్టాలని చూస్తున్నారు. ఆనాటి ఈస్ట్ ఇండియా కంపెనీలా బీజేపీ వ్యవహరిస్తోంది.

బీసీ జనగణన చారిత్రక అవసరం. జనాభా లెక్కిస్తే దామాషా ప్రకారం రిజర్వేషన్లు పెంచే వీలుంటుంది. రిజర్వేషన్లు రద్దు చేయం అని, రిజర్వేషన్లు పెంచుతామని మోదీ, అమిత్ షా ఎక్కడా మాట్లాడటం లేదు. మా ఆరోపణలపై ఎక్కడా స్పందించడంలేదు. బండి సంజయ్, కిషన్ రెడ్డి మాత్రమే కాదు. లెఫ్ట్ భావజాలం అని చెప్పుకునే ఈటెల కూడా ఈ విషయంపై ఎందుకు మాట్లాడటంలేదు? వాళ్ల పార్టీ విధానమేంటో వారికి స్పష్టంగా తెలుసు.. అందుకే వారు మాట్లాడటంలేదు.

తప్పించుకోవాలన్న ఆలోచనే తప్పు.. ఇది తప్పని అమిత్ షా, మోదీతో చెప్పిస్తామని ఎందుకు చెప్పడంలేదు? కేసీఆర్ అసలు ఈ విషయాన్నే ప్రస్తావించడంలేదు? అమెరికా నుంచి అమలాపురం వరకు.. చంద్ర మండలం నుంచి చింతమడక వరకు కేసీఆర్ అన్నీ మాట్లాడుతున్నాడు. కానీ బీజేపీ చేసే కుట్ర గురించి మాత్రం మాట్లాడటంలేదు.. ప్రశ్నించడంలేదు. గతంలోనే కేసీఆర్ రాజ్యాంగాన్ని రద్దు చేసి మార్చేయాలన్నారు.

రిజర్వేషన్లు రద్దు చేయాలన్న బీజేపీ విధానంపై బీఆరెస్ వైఖరేంటో కేసీఆర్ చెప్పాలి. రిజర్వేషన్లు రద్దు చేస్తే మీ కార్యాచరణ చెప్పాలి. వంద రోజుల మా ప్రభుత్వాన్ని దిగిపొమ్మంటూ బస్సుయాత్ర చేస్తున్నావ్ కదా? రాజ్యాంగాన్ని దెబ్బతీసే మోదీపై నీ కార్యాచరణ ఎక్కడుంది మీ టార్గెట్ వంద రోజుల మా ప్రభుత్వమా? పదేళ్ల ప్రజలను మోసం చేస్తున్న మోదీపైనా? బిడ్డ బెయిల్ కోసం కేసీఆర్ బీజేపీతో ఒప్పందం చేసుకున్నారు..

మల్కాజ్ గిరిలో బీజేపీ గెలుస్తుందని నిన్న మేడ్చల్ బీఆరెస్ ఎమ్మెల్యే చెప్పడమే ఇందుకు నిదర్శనం. నిజంగా బీజేపీతో వైరం ఉంటే మల్లారెడ్డిని పార్టీలో నుంచి సస్పెండ్ చేయాలి. బహిరంగంగా ప్రజల ముందు బీజేపీ గెలుస్తుందని చెప్పిన ఎమ్మెల్యేను కేటీఆర్ సమర్థించడం దేనికి సూచన? బీఆరెస్ ఐదు పార్లమెంట్ స్థానాలను బీజేపీ కి తాకట్టు పెట్టిందని నేను మొదట్నుంచీ చెబుతున్నా. గతంలో నన్ను ఎంపీగా ఓడించేందుకు 31 సమావేశాలు పెట్టిన కేటీఆర్... ఈ ఎన్నికల్లో ఇప్పటి వరకు కేవలం ఒక్క సమావేశం పెట్టారు. ఈటెల రాజేందర్ కు వ్యతిరేకంగా కేటీఆర్ మాట్లాడలేదు.

కేసీఆర్, కేటీఆర్ కు వ్యతిరేకంగా ఈటెల మాట్లాడటం లేదు. పైగా భూములు అమ్మకుండా రుణమాఫీ చేయాలని నాపై విమర్శలు చేస్తున్నారు. ఏందయ్యా రాజేందర్.. నువ్వు ఏం మాట్లాడుతున్నావ్? కేసీఆర్, కేటీఆర్ భూములు అమ్మినప్పుడు రాజేందర్ కు భూములు గుర్తు రాలేదా? కమిట్ మెంట్ తో మేం మాట్లాడుతుంటే మాపై విమర్శలు చేస్తున్నారు.

రైతులకు రుణమాఫీ చేయొద్దా? కేసీఆర్‌ను సూటిగా డిమాండ్ చేస్తున్నా. బీజేపీతో మీకు ఒప్పందం లేకపోతే తక్షణమే మీ మేడ్చల్ ఎమ్మెల్యేను పార్టీ నుంచి బహిష్కరించండి. లేకపోతే తెలంగాణ సమాజం మీ ఒప్పందం బయటపడినట్లే భావిస్తుంది. అమాయకంగానో, అత్యుత్సాహంతోనో మేడ్చల్ ఎమ్మెల్యే కుండ బద్దలు కొట్టారు. ఇక కేసీఆర్, కేటీఆర్ గుండు పగలగొట్టడమే మిగిలింది.. కేసీఆర్ కు ఇంత అసహనం ఎందుకు.. అధికారం లేకపోతే ఊపిరి ఆగిపోతుందా? జూబ్లీహిల్స్ పెద్దమ్మతల్లి సాక్షిగా మాట ఇస్తున్నా... ఆగస్టు 15లోగా రుణమాఫీ చేసి తీరుతాం.. తెలంగాణ సమాజానికి విజ్ఞప్తి చేస్తున్నా... రిజర్వేషన్లు ఉండాలంటే కాంగ్రెస్ గెలవాలి.

## మీకు, మీ మేనిఫెస్టోకు విలువ లేదు..

- 2019లో మాట నిలబెట్టుకోలేదు..
- ఇప్పుడు ప్రజలు ఎందుకు నమ్మాలి?
- పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి



**విశాఖపట్నం, మహానాడు**

మీకు.. మీ మాటకు విలువ లేదు..మీ మేనిఫెస్టోకు విలువ లేదంటూ వైసీపీపై పీసీసీ చీఫ్ వై.ఎస్.షర్మిలారెడ్డి వ్యాఖ్యానిం చారు. శనివారం జగన్ విడుదల చేసిన మేనిఫెస్టోపై ఆమె స్పందించారు. 2019లో ఇచ్చిన హామీలపై మాట నిలబెట్టు కోలేదు..ఇప్పుడు మళ్లీ కొత్త మేనిఫెస్టో అంటే ఎవరు నమ్ముతారు? మేనిఫెస్టోను బైబిల్, ఖురాన్, భగవద్గీత అని ప్రమాణం చేసిన మీరు అందులో చెప్పిన ఒక్క అంశం నెరవేర్చలేదు. ప్రజలు మీ హామీలను ఎందుకు నమ్మాలి? అని షర్మిల నిలదీశారు. కేంద్రం మెడలు వంచైనా ప్రత్యేక హోదా తెస్తానని హామీ ఇచ్చి ఇప్పుడు ఏం సమాధానం చెబుతారు అని ప్రశ్నించారు.

## టీడీపీలోకి వైసీపీ నాయకుడు

**అమరావతి,మహానాడు:** బాపట్ల మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నేత చీరాల గోవర్ధన్‌రెడ్డి వైసీపీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరారు. నెల్లూరులో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సమక్షంలో పసుపు కండువా కప్పుకున్నారు. గోవర్ధన్‌రెడ్డికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు.



## వైసీపీ మేనిఫెస్టో మరో బూటకం

- పాత సీసాలో పాత సారలా ఉంది
- మరోసారి మోసగించేందుకు నాటకాలు
- బీజేపీ ముఖ్యఅధికార ప్రతినిధి లంకా దినకర్



**విజయవాడ, మహానాడు:**

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం విలేఖరుల సమావేశంలో ముఖ్య అధికార ప్రతినిధి లంకా దినకర్ మాట్లాడారు. వైసీపీ మేనిఫెస్టో పాత సీసాలో పాత సారాలా ఉందని విమ ర్శించారు. మేనిఫెస్టోలో కొత్తదనం లేదని, 2019 ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చక పోగా మళ్లీ పాత పాటే పాడుతున్నారని అన్నారు. అమ్మఒడి 15 వేల నుంచి 17 వేలకు పెంపుపై స్పందిస్తూ ఇప్పటికే అమ్మఒడి నాన్న బుడ్డీకి పోతున్నాయి. రూ.15 వేలు ఇచ్చి రూ.30 వేలు జగన్ విద్యుత్ చార్జీలు పెంచి లాగుతున్నారు. ఇక 2019లో బడ్జెట్ సైజ్ ఎంత? 2024లో ఎంత? ఇప్పుడు హామీ రూ.17 వేలు అంటే పెంచింది ఎంత? అని ప్రశ్నించారు. వైఎస్సార్ కాంట్రిబ్యూషన్ కొనసాగింపుపై మాట్లాడుతూ వైఎస్ కాంట్రిబ్యూషన్ అంటే రాష్ట్రాన్ని దోచుకోవడమా (భూములు, నిధులు, వనరులు), సమాజాన్ని కులాలు, మతాలు, ప్రాంతాలుగా చీల్చడమా? స్వంత చెల్లెళ్లను బజారుకు ఈడ్చడమా? ఆర్థిక, సామాజిక, అరాచక, విధ్వంస పాలన చేయడమా? మరో 100 సంవత్సరాలు రాష్ట్రాన్ని వెనుకకు నెట్టడమా? అని అడిగారు. కాపు నేస్తం కొనసాగిస్తామని చెబుతున్నారు..అది కాపు నేస్తం కాదు..కాపుల నెత్తి మీద రిక్త హస్తమని వ్యాఖ్యానించారు. మహిళలకు రూ.3 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని అంటున్నారు... కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న వడ్డీ రాయితీ 75 శాతం ఇందులో ఉంది అనే సంగతి చెప్పకపోవడం మోసమన్నారు. పెన్షన్ రూ.3 వేల నుంచి 3,500కు పెంచుతామని చెప్పారు. 2019 ఎన్నికలలో రూ.3 వేలు హామీ ఇచ్చి ఎప్పు డి నుంచి ఇచ్చారు? ఇప్పుడు అలాగే మరోసారి మోసం చేస్తున్నారని విమర్శించారు. కళ్యాణమస్తు, షాదీతోఫా ఇస్తామని చెబుతున్న మీరు గత ఐదు సంవత్సరాలు ఇవ్వకుండా మోసగించిన ప్రభుత్వాన్ని ఇప్పుడు ఎలా నమ్ముతారని అన్నారు. అందరికీ ఇళ్ల నిర్మాణం అంటూ 2019లో 30 లక్షల ఇళ్లు చేతిలో పెడతానని చెప్పి అంతకుముందు పూర్తయిన ఇళ్లు కూడా ఇవ్వలేదని తెలిపారు. పేదలకు రూ.2 వేల కోట్లతో ఇళ్ల నిర్మాణం అంటున్నారు.. కేంద్ర ప్రభుత్వం రూ.34 వేల కోట్లు ఇస్తే వాటితో ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయకుండా నాటకాలు అడారు. రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలకు పెంచుతామని అంటున్న మీరు 2019లో కేంద్ర ప్రభుత్వ సాయంతో సంబంధం లేకుండా రూ.12,500 అని చెప్పారు. కానీ జగన్ రూ.7,500 మాత్రమే ఇచ్చి గత ఐదేళ్లలో ప్రతి రైతు కుటుంబానికి రూ.25000 బాకీ పడ్డారు. ఇప్పుడు రూ.16 వేలు అనడం మరో భూటకం. ఆరోగ్యశ్రీ పరిధి విస్తరణ అంటూ ఆసుపత్రులకు బిల్లులు కట్టకపోవటంతో పేద రోగులు ఇక్కట్ల పాలయ్యారు. పీఎం ఆయుష్మాన్ భారత్ నిధులతో నెట్టుకువస్తున్నారని తెలిపారు.

జనం గుండె చప్పుడు
# మహానాడు
www.mahanaadu.com

డిజిటల్ న్యూస్ పేపర్ || సోమవారం 29, ఏప్రిల్ 2024



## ముస్లింల రిజర్వేషన్ రద్దు..
# జగన్ తప్పుడు ప్రచారం

- ముస్లింలు లేకపోతే అభివృద్ధి లేదు
- సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్ లో భేషరతుగా వైసీపీ మద్ధతు తెలిపింది
- హజ్ యాత్రకు వెళ్లే ఒక్కో ముస్లిం సోదరుడికి రూ. లక్ష సాయం అందిస్తాం
- నెల్లూరు రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేసింది టిడిపినే
- టిడిపి ముస్లింల కోసం హజ్ హౌస్‌లు కడితే జగన్ రెడ్డి తన కోసం ప్యాలెస్ లు కట్టుకున్నారు
- కూటమి సూపర్ సిక్స్ ముందు జగన్ మేనిఫెస్టో అట్టర్ ప్లాప్
- నెల్లూరులో ముస్లిం సోదరులతో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

**నెల్లూరు:**

ముస్లిం సోదర సోదరీమణులందరికి అస్సాలామాలేకుం...

ముస్లింలంటే గుర్తుకు వచ్చేది నమ్మకం, ధైర్యం. కష్టాన్ని నమ్ముకొని జీవించే మనస్థత్వం కలవారు. అన్ని రంగాల్లో ముస్లింల ప్రాధాన్యత ఉంది. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసంతో జీవనం సాగించాలని ముస్లింలు కోరుకుంటారు. ముస్లింలు లేకపోతే అభివృద్ధి లేదు. ప్రతి పట్టణంలో ఆటోనగర్ లో ముస్లింలే ఎక్కువ రిపేర్లు చేస్తారు.

భవన నిర్మాణం రంగంలోను ముస్లింలు ఎక్కువగా ఉన్నారు. నా 14 ఏళ్ల పాలన, జగన్ ఐదేళ్ల పాలన ప్రజలందరూ చూశారు. ఎవరి పాలనలో ముస్లింలకు ఎక్కువ న్యాయం జరిగింది? పరిపాలన ప్రజారంజకంగా ఉండాలి. ప్రజల కోసం పరిపాలించాలి. స్వార్థం కోసం పాలన చేస్తే ఎక్కువ రోజులు ఆ మోసాలు ఆగవు.

2014లో విభజన జరిగింది, ఆదాయం లేదు, 16వేల కోట్ల లోటు బడ్జెట్ ఉన్నా రాష్ట్రాన్ని సంక్షేమం, అభివృద్ధితో ముందుకు నడిపించాను. హైదరాబాద్ నగరం ప్రపంచ పటంలో ఉందంటే అందకు కారణం టిడిపినే. హైదరాబాద్ లో ముస్లిం సోదరులు నేడు దేశంలోనే అందరి కంటే బాగున్నారంటే అందుకు కారణం టిడిపినే. ఎప్పుడు ఎన్డీఏ లో ఉన్నా ఏ ఒక్క ముస్లింకి అన్యాయం చేయలేదు. ఎన్టీఆర్ వచ్చాకే ముస్లిం మైనారిటీ ఫైనాన్స్ తెచ్చారు. పీఎం వాజ్ పాయ్ సహకారంతో హైదరాబాద్ లో ఉర్దూ యూనివర్సిటిని ఏర్పాటు చేశాం. అదే విధంగా హజ్ హౌస్ లు కట్టాం. విభజన తరవాత కడప, విజయవాడలోను హజ్ హౌస్ లు కట్టించాం.

ప్రస్తుతం మనం సమావేశం ఏర్పాటు చేసుకున్న షాదీ మందిర్ ని రూ.8 కోట్లతో మూడంతస్థుల్లో భవనం కట్టించాం. ఈ చుట్టు పక్కల ప్రాంతంలో 20వేల మంది ముస్లింలతో పాటు నెల్లూరు పట్టణంలో ఉన్న ముస్లింల పెళ్లిళ్లు, ఫంక్షన్లకు ఈ మందిర్ ఎంతో ఉపయోగకరం. ఐదేళ్ల పాలనలో ముస్లింల కోసం జగన్ రెడ్డి ఒక్కటైనా ఇలాంటి భవనం కట్టించాడా? దుల్హన్ పథకం అమలు చేశాం. ఉర్దూని రెండో భాషగా ఏర్పటు చేశాం. రంజాన్ తోఫా, విదేశీ విద్యను తీసుకువచ్చాం. పేద ముస్లింలను పైకి తెచ్చేందుకు అనుక్షణం కృషి చేశాను. రూ.10 ఇచ్చి రూ.100 దోచేశారు.

నిత్యావసర ధరలు, కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇంటి పన్ను, పెట్రోల్ డీజిల్ ధరలు, పెంచేశారు. ముస్లింలలో మద్యం



తాగే వారు చాలా తక్కువ కాబట్టి నాశిరకం మద్యంతో ప్రజల ప్రాణాలతో చలగాటాలాడుతున్నారు. రాష్ట్రాన్న దోపిడీకి గురి చేశారు. ఇసుక దొరకని పరిస్థితి. ఈ రాష్ట్రంలో ఒక్క సైకోనే బాగుండాలి, ఇంకెవ్వరూ బాగుండటానికి ఆయన ఒప్పుకోరు.

విదేశీ విద్య విధానంతో 527 మంది విద్యార్థులకు రూ.15 లక్షల ఆర్థిక సాయం అందించాం. ప్రతి ఏడాది 10వేల మంది రూ.3 లక్షల రుణం ఇప్పించాం. దర్గాలు, మసీదులు, ఈద్గాల మరమ్మత్తులకు నిధులు ఇచ్చాం. ఇమాం, మౌజన్ లకు గౌరవ



వేతనం ఇచ్చాం. కాని జగన్ రెడ్డి ఇవేవి చేయలేదు. ఇమాం మౌజన్ లకు గౌరవ వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తే గాని ఇచ్చాడు. ఇస్లామిక్ బ్యాంక్ పెడతానని అన్నాడు పెట్టాడా? నెల్లూరులో రొట్టెల పండుగను రాష్ట్ర పండుగగా చేశాం. అబ్దుల్ కలాం ఆజాద్ స్కిల్ డవలప్ మెంట్ సెంటర్లు ఏర్పాటు చేశాం. గోషా హాస్పిటల్ మహిళల కోసం నిర్మించాం.

రాష్ట్రంలో ఆడబిడ్డలపై దాడులు పెరిగాయి. ముస్లింలపై ఎక్కువగా దాడులు జరుగుతున్నాయి. 50 మందిపైన దాడు చేశారు. నంద్యాల అబ్దుల్ సలాంని దొంగగా ముద్రించి వేదించడంతో ఆత్మహత్య చేసుకోవాలని చూస్తే మీ కుటుంబ సభ్యులను సైతం వేధిస్తామని పోలీసులు హెచ్చరించడంతో నలుగురు రైల్వే ట్రాక్ మీద ఆత్మహత్య చేసుకున్నారు. అబ్దుల్ కలాంను రాష్ట్రపతి చేస్తే అబ్దుల్ సలాం కుటుంబం ఆత్మహత్య చేసుకునే చేశారు. అది జగన్ కి చంద్రబాబుకి ఉన్న తేడా. అబ్దుల్ కలాంనే రాష్ట్రపతిగా నియమించాలని టిడిపి వాజ్ పేయ్ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేయడంతో ఆయనను రాష్ట్రపతిగా చేశారు.

పలమనేరులో మిస్బా అనే విద్యార్థిని వేధింపులకు గురి చేయడంతో ఆత్మహత్య చేసుకుంది. ఒక మైనారిటి బిడ్డకు చదువుకోవడానికి హక్కు లేదా? నర్సరావుపేటలో వక్ఫ్ భోర్డును వైసీపీ నాయకులు ఆక్రమిస్తే అడ్డుకున్నందుకు చంపేశారు. మాచర్లలో 100 మంది ముస్లిం కుటుంబాలను బహిష్కరించారు. నందికొట్కూరులో మహిళ నమాజ్ కి వెళ్లి వస్తుంటే ఆమె బుర్కా తీసి అవమానించడంతో పాటు ఆమె కుటుంబ సభ్యులను హీనంగా కొట్టిన పార్టీ వైసీపీ. గతంలో టిడిపి హయాంలో ఎప్పుడైనా ఇలాంటి ఘటనలు జరిగాయా?



సీఏఏ, ఎన్ఆర్సీ బిల్లులకు పార్లమెంట్ లో కేంద్రానికి సపోర్ట్ చేశారు. ఏ2 విజయసాయిరెడ్డి బిల్లుకు మద్ధతుగా సంతకం కూడా పెట్టారు. ఇప్పుడు ముస్లింలకు టిడిపి అన్యాయం చేస్తుందంటూ నాటకాలాడుతున్నారు. మభ్యపెట్టి మోసాలు చేసి ముస్లింలను అమాయకులుగా చిత్రీకరించే ప్రయత్నం చేస్తున్నారు. నేను మసీదులు కట్టిస్తే జగన్ ఒక్క మసీదు కట్టలేదు. ముస్లింలకు ఒక్క రూపాయి ఖర్చు పెట్టలేదు.

ముస్లింలకు 4% రిజర్వేషన్ సుప్రీంకోర్టులో ఉంది. మంచి లాయర్లను పెట్టి వాదనలు వినిపించాలి. నాడు మేయర్ గా ఉన్న అజీజ్ తో మాట్లాడి 4% రిజర్వేషన్ కోసం పెద్ద పెద్ద లాయర్లను ఏర్పటు చేసి వాదనలు వినిపించిన పార్టీ టిడిపి. వైసీపీ ఎంపీలకు ఓట్లు వేస్తే అవి బీజేపీకి పోతాయి. అదే నాకు వేస్తే ప్రజల కోసం పని చేస్తాం. జగన్ కేసుల కోసం మా ముస్లిం సోదరులు ఓటు వేయాలా?

ఐదేళ్లల్లో దుర్మార్గమైన పాలన చేశారు. దాడులు ఎందుకు చేశారని ప్రశ్నిస్తే నామీద కేసు పెట్టి అరెస్ట్ చేశారు. అసెంబ్లీలో నా కుటుంబ సభ్యులను అవమానించినందుకు గౌరవ సభలో మళ్లీ సీఎం అయ్యాకే అడుగు పెడతానని శపథం చేశాను. ఈ రాష్ట్ర ప్రజల కోసం శపథం చేశాను. కూటమి సూపర్ సిక్స్ అయితే జగన్ మేనిఫెస్టో అట్టర్ ప్లాప్. కూటమి అధికారంలోకి వస్తే ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500 ఇస్తాం. తల్లికి వందనం ఒక్కో విద్యార్థికి రూ.15వేలు చొప్పున ఎంత మంది విద్యార్థులుంటే అందరికి ఇస్తాం. ఇంట్లో ఎంత మంది విద్యార్థులుంటే ఒక్కొక్కరికి రూ.15వేలు ఇస్తానని చొప్పున అందరికి ఇస్తానని హామీనిచ్చి కేవలం ఒక్కరికి మాత్రమే ఇస్తున్నారు.

దాదాపు 20 ఏళ్ల క్రితం సెల్ ఫోన్ అంటే అదేమైనా కూడు పెడుతుందా అని అన్నారు. నేడు అందరూ సెల్ ఫోన్లు వాడుతున్నారు. సుపరిపాలనతో పెరిగిన నిత్యావసర ధరలను తగ్గిస్తాం. ఏడాదికి 3 సిలెండర్లు ఇస్తాం. మహిళలకు ఉచితంగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణం. మీ జీవితాల్లో వెలుగును నింపేందుకు మంచి డ్రైవింగ్ తీసుకువస్తాను. పరిపాలన తెలిసిన డ్రైవర్ ను. అది కూడా చాలా సేఫ్ గా ఉంటుంది. నేను సంపద సృష్టించి ఆదాయం పెంచితే జగన్ ఉత్తుత్తి బటన్ లు నొక్కుతున్నాడు.

ఐదేళ్లుగా ఆదాయం పోయింది. పోలవరం, అమరావతిని విధ్వంసం చేశారు. పరిశ్రమలు పారిపోయాయి, పిల్లలకు ఉద్యోగాలు లేవు. యువత కోసం ప్రపంచం మొత్తం తిరిగి పరిశ్రమలు తెస్తే జగన్ వాటన్నింటిని తరిమేశారు. నాయకుడంటే సంపద సృష్టించే వాడు. ఐదేళ్లు నాటకాలాడి మొత్తం నాశనం చేశారు.

కూటమి ప్రజల కోసం కలిసింది. మాస్వార్థం కోసం కలవలేదు. కేంద్రం నుంచి నిధులు, పనులు కావాలంటే మూడు పార్టీలు కలిసి ఉండాలి. ఈ పొత్తు వలన ఎవ్వరికి ఇబ్బంది ఉండదు. ప్రతి ఒక్కరికి న్యాయం చేసే బాధ్యత నాది. తెలుగు గడ్డపై ఉండే ప్రతి ఒక్క కుటుంబం నా సొంత కుటుంబం. ఎవ్వరికి ఏ అనుమానం అవసరం లేదు. నా జీవితం ఈ పేదవాళ్లకు అంకితం. పేదవాళ్ల కోసం సంపాదించి పెంచిన ఆదాయాన్ని పంచుతాను. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇస్తాం. జగన్ మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజల చేతుల్లో చిప్ప పెడతాడు. చేప ఇవ్వడంతో పాటు చేపలు పట్టడం కూడా నేర్పించి ప్రయోజకులుగా తీర్చిదిద్దాలి.

హజ్ యాత్రకు హైదారబాద్ నుంచి నేరుగా విమానాలు వేయించింది టిడిపినే. హజ్ యాత్రకు వెళ్లే ఒక్కొక్కరికి రూ.లక్ష ఇస్తాం. ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రతి ఒక్క ముస్లిం హజ్ యాత్రకు వెళ్లొచ్చు. ముస్లింల మనోభావాలను గౌరవించే పార్టీ టిడిపి. మీ జీవన ప్రమాణాలు పెంచేందుకు కృషి చేస్తున్నాను. దేశ సంపదను పేద వాళ్లకు పంచాలి. ఆడబిడ్డల ఆత్మవిశ్వాసం దెబ్బతినకుండా దుల్హన్ పథకంతో పెళ్లి పీటలు దగ్గర ఉన్నప్పుడే డబ్బులిచ్చాను. కాని జగన్ ఇటువంటి సాయం ఎప్పుడూ చేయలేదు. స్వర్ణకారులకు గతంలో రూ.10 కోట్లు మంజూరు చేశాం.

కానీ జగన్ వాటిని రద్దు చేశారు. మళ్లీ కూటమి అధికారంలోకి వస్తే వాటితో పాటు అనేకమైనవి అమలు చేస్తాం. ఆడబిడ్డలను చదివించాలనుకున్న పార్టీ టిడిపి. దేశంలో కులాలు, మతాల వారిగా సెన్సస్ తీస్తున్నారు. నైపుణ్యాలు సెన్సస్ కూడా తియ్యాలి. ఆడబిడ్డలను చదివించడమే గాక అవసరమైన పరిశ్రమలను ఏర్పాటు చేస్తాను. అబ్దుల్ కలాం చాలా సాధారణ కుటుంబం ఒక సైంటిస్ట్ అయ్యాడు. అవసరమైతే మైనారిటి సోదర, సోదరీమణులకు ఎన్ని కాలేజీలైనా పెట్టి చదువుకోవడానికి ప్రోత్సాహకాలు అందిస్తాను.

వాలంటీర్లకు రూ.5వేలు ఇచ్చి జగన్ మోసం చేశారు. కాని నేను రూ.10 ఇచ్చేందుకు నిర్ణయించుకున్నాం. అంతేకాకుండా వాళ్లల్లో స్కిల్స్ పెంచి రూ. లక్ష సంపాదించేలా కృషి చేస్తాను. కలలకు రెక్కలు అనే కార్యక్రమంతో విద్యార్థులకు ఏ యూనివర్సిటీ అయినా ఏ దేశం వెళ్లినా వడ్డీ లేని రుణం ఇప్పించే బాధ్యత నాది. ముస్లింల కోసం గురుకు ల పాఠశాల 90 శాతం పూర్తి చేశాం. మళ్లీ అధికారంలోకి వచ్చిన 6 నెలల్లో మిగిలిన 10 శాతం పనులు పూర్తి చేస్తాం.

---

# రాయలసీమ ద్రోహి జగన్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి..)

అదే వైసీపీలో ముగ్గురు రెడ్లకు ఇచ్చారు. ఆదోని, మంత్రాలయాలను ఇద్దరు అన్నదమ్ములు దోచుకుంటున్నారు. ఓట్లు మీవి దోపిడి వీళ్లవి. వాళ్ల పొట్టలు పెరిగిపోయాయి, మీ పొట్టలు కరిగిపోయాయి.

### కూటమితోనే మంత్రాలయం అభివృద్ధి సాధ్యం

ఒక సాధారణ ఎంపీటీసీ అభ్యర్థి నాగరాజును ఎంపీ అభ్యర్థిగా నిలబెట్టాం. పార్లమెంట్ మనమే గెలువబోతున్నాం. పేద వాళ్లకు సీట్లు ఇచ్చి సామాజిక వర్గాలను ఆదుకున్నారని ప్రతి ఊరులోను చర్చ జరగాలి. పక్కనే తుంగభద్ర ఉన్నా తాగటానికి నీళ్లు లేవు. గురురాఘవంద్ర ఎత్తిపోతల పని చేస్తుందా? కాని ఆ ఏట్లో ఉండే ఇసుక మాఫియా జరుగుతుంది. మీ నదిలో ఇసుకుంటే దొంగిలిచ్చ్ బాలనాగిరెడ్డి ఏ రోజైనా ఒక్క రూపాయి ఖర్చు పెట్టాడా? రోడ్లు ఒక్క కి.మీ. వేశారు. ఒక్కరికి ఉద్యోగం ఇప్పించారా?

బడుగు జీవుల రక్తం తాగే దుర్మార్గులు బాలనాగిరెడ్డి, సాయిప్రతాప్ రెడ్డి, పత్తికొండ ఎమ్మెల్యేలు. బీజేపీ నాయకులు రామకృష్ణ, జేఎస్పీ నాయకులు రామాంజనేయులు, జనసేన ఇంచార్జ లక్ష్మన్న, బీజేపీ ఇంచార్జ విష్ణువర్ధన్ రెడ్డి, ప్రాణసమానమైన తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు, మరో వైపు జన సైనికులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు. కూటమితోనే మంత్రాలయం అభివృద్ధి అవుతుంది. ఈముఖ్యమంత్రి ఒక సైకోని నమ్ముకొని అందరూ మునిగిపోయారు.

### పెండింగ్ ప్రాజెక్టులన్నింటిని పూర్తి చేసే బాధ్యత కూటమిది

ఐదేళ్ల పాలనలో మీ జీవితాల్లో మార్పు వచ్చిందా? రాయలసీమలో 52 సీట్లు ఉన్నాయి. మోసాలు, అబద్దాలు చెప్పి ఓట్లు దండుకున్నారు. పాదయాత్రలో నెత్తిన చెయ్యి పెట్టాడు, బుగ్గలు నిమిరాడు, ముద్దులు పెట్టడంతో మీరు కరిగిపోయారు. ఉగ్రవాది నాటకానికి ప్రజానీకం కరిగిపోయారు. ఈ ప్రాంతానికి అన్ని సీట్లు వైసీపీని గెలిపించారు. మా కౌతాలానికి ఒక్క పని చేశావా? మా కర్నూలు, మా రాయలసీమకు ఒక్క పని చేశావా అని అడుగుతున్నాను. జగన్ రెడ్డికి నీటి విలువ తెలుసా?

సాగు, తాగు నీరు ఎక్కడుంటే అక్కడ ప్రజల సుఖసంతోషాలతో ఉంటారు. వ్యవసాయం, కాలేజీలు, స్కూళ్లు అన్ని బాగుంటారు. ఈ ప్రాంతంలో నీళ్లు లేక 80వేల మంది వేరే ప్రాంతాలకు వలసపోతున్నారు. కౌతాలం నుంచి వలస పోకుండా వేరే ప్రాంతం నుంచి ఇక్కడకి వచ్చేలా చేయడమే నా ప్రాధాన్యత. రాయలసీమలో 102 ఇరిగేషన్ ప్రాజెక్టులను రద్దు చేశారు. రాజోలు బండ డైవర్షన్ స్కీంకి రూ.1,955 కోట్లు ఇస్తే ఖర్చు పెట్టకుండా ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదు. వేదావతి ఎత్తిపోతలకు జీవో నెం. 77 ద్వారా రూ.1,942 కోట్లు ఇస్తే పంపు హౌస్, కెనాల్ పనులను నిలిపివేశారు. గుండ్రేవుల ప్రాజెక్టు 2015లో డీపీఆర్ సిద్ధం చేసి కొడుమూరులో ప్రారంభిస్తే నిలిపివేశారు.

గురురాఘవేంద్ర ప్రాజెక్టును గాలికి వదిలిపెట్టారు. 12 లిఫ్ట్ లను పట్టించుకోలేదు. పులికనుమను టిడిపి ప్రారంభించింది. కుమ్మలూరు లిఫ్ట్, వల్లూరు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ లు పూర్తి చేస్తే జగన్ నిలిపివేశారు. 90 శాతం డ్రిప్ ఇరిగేషన్ తో పరికరాలు ఇస్తే జగన్ వాటన్నింటిని రద్దు చేశారు. ప్రజలకు న్యాయం చేయాలని మేం చూస్తే జగన్ రెడ్డి విధ్వంసంతో చీకటి రోజులుగా మార్చారు. సైకో పోతేనే మీ జీవితాల్లో వెలుగులు వస్తాయి. రూ.10 ఇచ్చి రూ.100 భారం వేసి రూ.1000 దోచారు. ఈ రాష్ట్రంలో ఒక్క సైకో దగ్గరే డబ్బులు ఉన్నాయి. జగన్ ప్యాలెస్ కొల్లగొట్టి పేదల పొట్టి నింపడమే క్లాస్ వార్.

### దేశంలో ఎక్కడా లేని విధంగా నాశిరకం మద్యం బ్రాండ్లు

బాధుడే బాధుడులో కరెంట్ ఛార్జీలు 9 సార్లు పెంచారు. గతంలో రూ.200 కరెంట్ ఛార్జీ రూ.1000 అయ్యింది. నేను అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెరగవు. మీ ఊరికి కావాల్సిన కరెంట్ మీ ఊరులోనే తయారు చేస్తాం. పెట్రోల్ డిజిల్ ధరలు పెరిగాయి. గతంలో క్వార్టర్ బాటిల్ రూ.60 ఇప్పుడు రూ.200కి పెంచారు. అంటే రూ.140 డబ్బులు సైకో జేబులోకి వెళ్లాయి. పేదవాళ్లను నిరుపేదలను చేశారు. పేదవాళ్ల ఆరోగ్యంతో ఆటలాడుతున్నారు. ఆడబిడ్డల మాంగళ్యాలను తెంచేతున్నారు. అందుకే పక్కనే కర్నాటకకు వెళ్లి క్వార్టర్ కొనుకొని, పెట్రోల్ డిజిల్ అక్కడే కొట్టించుకున్నారు.

బూం బూం, స్పెషల్ స్టేటస్, ప్రెసిడెంట్ మెడల్ అంటూ నాశిరకం మద్యాన్ని తీసుకువచ్చారు. ఒకప్పుడు ట్రాక్టర్ ఇసుక



ఉచితంగా వచ్చేది కాని నేడు రూ.5వేలకు పెంచారు. ఎవడికైనా ఉద్యోగం వచ్చిందా? డీఎస్సీ పెడతాడా? జాబ్ క్యాలెండర్ ఇచ్చాడా? యువతకు ఉద్యోగాలు ఇవ్వకుండా జే బ్రాండ్స్, డ్రగ్స్ ఇచ్చాడు. మొదటి సంతకం మెగా డీఎస్సీ పైనే పెడతాను. జాబ్ క్యాలెండర్, పోలీస్ ఉద్యోగాలు ఇస్తాం. 20 లక్షల ఉద్యోగాలు ఐదేళ్లల్లో ఇస్తాం. ఇంటింటికి కుళాయిద్వారా తాగు నీరు అందిస్తాం. రూ.1,400 కోట్లు మంజూరు చేస్తే అటకెక్కించారు. నేను ముఖ్యమంత్రి అయిన వెంటనే రూ.3వేలు నిరుద్యోగ భృతి ఇస్తాం. జగన్ మేనిఫెస్టో అట్టర్ ఫ్లాప్. యువత సైకిల్ ఎక్కి, తెలుగుదేశం, జనసేన, బీజేపీ జెండాలు పట్టుకొని ఊరూరు వెళ్లి ప్రజలను చైతన్యవంతులుగా తీర్చిదిద్దండి. ప్రజల జీవితాల్లో మార్పు తెచ్చేది సైకిల్. అంగన్ వాడీ, హెూంగార్డులు, టీచర్లు, ప్రభుత్వ ఉద్యోగాలు, పెన్షనర్లకు న్యాయం చేస్తాం. రోడ్లని బాగు చేసే బాధ్యత నాది. రోడ్లు అధ్వానంగా మారిపోయాయి.

### జగన్ రాజకీయ పిచ్చితో పించన్ దారులను ఇబ్బందులు పెట్టవద్దు

సూపర్ సిక్స్ తో మీ ముందుకు వచ్చాను. సూపర్ సిక్స్ సూపర్ సక్సెస్. జగన్ రెడ్డి నవరత్నాలు నవమోసాలు. జగన్ మేనిఫెస్టోకి జీరో మార్కులు వస్తాయి. ఒక్క హామీని పూర్తి చేయలేదు. ప్రజల జీవనం కోసం భయటకు వెళుతున్నారు. ఈ ప్రాంతంలో నీళ్లు లేక పెళ్లిళ్లు, పండుగలు కూడా చేసుకోలేక పోతున్నారు. టెక్నాలజీ యుగంలో నీళ్లు లేవంటే గుండె తరక్కుపోతుంది. అందుకే సూపర్ సిక్స్ లో మా ఆడబిడ్డలకు మహాశక్తి కింద నాలుగు కార్యక్రమాలు అమలు చేస్తాం. డ్వాక్రా సంఘాలు, కాలేజీల్లో ఆడబిడ్డలకు రిజర్వేషన్లను టిడిపి తెచ్చింది. ఆడబిడ్డ నిధి కింద ఒక్కో ఆడబిడ్డకు రూ.1,500 ఇస్తాం. తల్లికి వందనం కింద పిల్లల చదువులు నిమిత్తం ఒక్కో పిల్లవాడికి రూ.15,000 ఇస్తాం. ఎంత మంది ఉంటే అందరికి ఇస్తాం. అందరిని చదివించే బాధ్యత నాది కూటమికి ఓట్లు వేసేబాధ్యత మీది. దీపం పథకాన్ని తెచ్చాం.3 సిలెండర్లు ఉచితంగా ఇస్తాం. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత సౌకర్యం కల్పిస్తాం. రాష్ట్ర ప్రగతితో పాటు ఆడబిడ్డల భవిష్యత్ కూడా కాపాడతాం. డ్వాక్రా సంఘాలకు రూ.10 లక్షలు వడ్డీ లేని రుణాలుఇస్తాం. పేదరికం లేని సమాజం చూడాలనేదే నాధ్యేయం.

సంపద సృష్టించి ఆదాయం పెంచి దానిని ప్రజలకు పంచుతాను. ఆడబిడ్డలను లక్షాదికారులుగా చేసే బాధ్యత నాది. సాగు నీటి ప్రాజెక్టులను పూర్తి చేస్తాం. వ్యవసాయాన్ని ఆదుకుంటాం. రైతుకు రూ.20వేలు ఇచ్చే బాధ్యత మాది. జగన్ రెడ్డి ఏం చేయలేక స్టిక్కర్ ఆటలాడుతున్నారు. రైతు కూలీలను ఆదుకుంటాను. ప్రతి ఒక్క పేదవాడికి రెండు, మూడు సెంట్లు ఇంటి జాగా ఇస్తాను. సైకో ఇచ్చిన ఇళ్ల స్థలాలను రద్దు చేయను. కేంద్రం 5 కేజీల బియ్యం ఇస్తుంది. అంతే కాకుండా గతంలో కందిపప్పు ఇచ్చేవాళ్లం ఇప్పుడు వస్తున్నాయా?

అంతేకాకుండా 8 రకాల వస్తువులు ఇచ్చేవాళ్లం ఇప్పుడు వస్తున్నాయా? అన్న క్యాంటీన్లు రద్దు చేశాడు. అందరికి పింఛన్లు ఇస్తాం. పింఛన్లు ప్రవేశపెట్టింది ఎన్టీఆర్. రూ.200 నుంచి రూ.2000 పెంచాం. జూన్ 04న ఎన్నికల ఫలితాలు వస్తాయి కాని ఏప్రిల్ నుంచే రూ.4వేలు ఇచ్చే పూచి నాది. జగన్ రెడ్డి రాజకీయ పిచ్చితో పింఛన్ల పేరుతో గత నెలలో 33 మంది వృద్ధులను చంపేశారు. పేద వాళ్ల జీవితాలతో ఆడుకోవద్దు.

### కౌతాలంలో 100 పడకల ఆసుపత్రి కట్టిస్తాం

ఉగాది రోజున అమరావతిలో మూడు ట్రాక్టర్లో మంత్రాలయం నుంచి వలస వచ్చారు. నా మనస్సు కరిగిపోయింది. మొదటి ప్రాధాన్యత కౌతాలానికి ఇచ్చి సమస్యలను పరిష్కారం చేస్తాను. గురురాఘవేంద్ర 9 ఎత్తిపోతలను బాగు చేస్తాం. రూ.1,400 కోట్లతో ప్రారంభించిన ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కౌతాలంలో 100 పడకల ఆసుపత్రిని ఏర్పాటు చేస్తాం. నీరు, విద్య, ఆరోగ్యం, ఉపాధితో పేదరికం నిర్మూలనే ధ్యేయంగా పని చేస్తాను. 175 అసెంబ్లీలో, 25 పార్లమెంట్‌లో గెలుపే ధ్యేయంగా ప్రతి ఒక్కరు పని చేయాలి.

## మీ అఫిడవిట్‌కు, ఆస్తులకు ఎందుకంత తేడా?

**విడుదల రజనీకి పెమ్మసాని వరుస ప్రశ్నలు**

**భారీగా వాలంటీర్లు, వైసీపీ నేతల చేరిక**

**గుంటూరు:**

'ఆమె అంత జన హృదయ నేత అయితే చిలకలూరిపేట నుంచి మడమ ఎందుకు తిప్పారు? రిటర్నింగ్ అధికారికి ఆమె సమర్పించిన అఫిడవిట్‌కు, ఆస్తులకు ఏమైనా సంబంధం ఉందా?' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రశ్నించా రు. గుంటూరులోని స్థానిక 33వ డివిజన్లో సుమారు వాలంటీర్లతో సహా 180 కుటుంబాలు టీడీపీలో ఆదివారం చేరాయి. పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పిన పెమ్మసానితో పాటు నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి గల్లా మాధవి ఆహ్వానించారు. అనంతరం పెమ్మసాని మాట్లాడు తూ ప్రశాంత్, ఖాదర్, కిరణ్ ఆధ్వర్యంలో నేడు టీడీపీలో చేరుతున్న కార్యకర్తలకు ఆహ్వానం పలికారు. బటన్ నొక్కడడానికి సీఎంతో పని లేదని,



ఐఏఎస్, ఐపీఎస్‌లు ఉన్నా సరిపోతుందని అంటూనే ముఖ్యమంత్రి అంటే అభివృద్ధి, ప్రజా సంక్షేమం గురించి తెలిసి ఉండాలని జగన్ కు చురకలు అంటించారు.

## నేనైతే జగన్ మొహాన కొట్టేవాడిని

- **అవినీతి చేయబట్టే మూడు రాజధానులకు తలూపారు**
- **వైసీపీ ఎంపీ అభ్యర్థి రోశయ్యపై పెమ్మసాని ఫైర్**

**గుంటూరు:**

'పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి కిలారి వెంకట రోశయ్య 700 ఎకరాల గ్రావెల్ తవ్వి అక్రమ సంపాదనను వెనకేసుకున్నారు. అందుకే జగన్ చెప్పినట్టల్లా ఆడుతున్నారు. మూడు రాజ ధానులు కావాలని జగన్ చెప్పమంటే మాత్రం చెప్పేస్తారా? ప్రజల గురించి ఆలోచించేది లేదా? అదే నేనైతే రాజీనామా చేసి జగన్ మొహాన కొట్టి వచ్చేవాడిని' అని గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ వ్యాఖ్యానించారు. గుంటూరు 38వ డివిజన్ బృందావన్ గార్డెన్స్ టెంపుల్ రోడ్డులో వేములపల్లి విఠల్ ఆధ్వర్యంలో మాజీ రిట్మైర్డ్ మున్సిపోల్ కమిషనర్ దేవినేని కరుణచంద్రబాబు అధ్యక్షతన ఆదివారం జరిగిన ఆత్మీయ సమావేశానికి పెమ్మసాని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మూడు రాజధానులే కావాలన్న రోశయ్యపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అక్రమ మైనింగ్ ద్వారా రూ.2,300 కోట్లు అవినీతి చేశారు కాబట్టే, జగన్ చెప్పినదానికల్లా తల ఊపుతున్నారని విమర్శించారు. అందుకే ఎంపీగా ఓడిపోతారని తెలిసినా సరే గత్యంతరం లేక రోశయ్య పోటీ చేస్తున్నారని అన్నారు. అదే రోశయ్య స్థానంలో తాను ఉండి ఉంటే పదవికి రాజీనామా చేసి, జగన్ మొహాన విసిరి వచ్చేవాడినని, ఆయన కాబట్టి చేతులు కట్టుకుని ఉన్నారని తెలిపారు. గుంటూరు పశ్చిమ నుంచి పోటీ చేస్తున్న రజనీ ఒక సిస్టమాటిక్‌గా అవినీతి చేస్తున్నారని, అందుకే చిలకలూరిపేట ప్రజలు ఇక్కడకు పంపారని, ఆమెలో ఓటమి



భయం పట్టుకుందని విమర్శించారు. రాష్ట్రంలో విద్యార్థులకు, యువతకు ఉపాధి అవకాశాలు లేక పక్క రాష్ట్రాలకు, దేశాలకు వలస పోవాల్సిన అవసరం వస్తుందని తెలిపారు. పరిశ్రమలను తీసుకురావాలంటే ఒక కఠోర శ్రమ అవసర మని సొంత నేలపై, పుట్టిన భూమిపై ప్రేమ ఉన్న వారికి మాత్రమే ఆ ప్రయత్నం సాధ్యమవు తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ టీడీపీ అభ్యర్థి మాధవి, జనసేన నాయకులు ఆళ్ల హరి, స్థానిక నాయకులు విఠల్‌రావు, కార్పొరేటర్ పద్మ, పాల్గొన్నారు.

## గ్రామాల్లో గొట్టిపాటి లక్ష్మి ప్రచారం

**దర్శి, మహానాడు:**

దర్శి మండలం జముకులదిన్నె, లక్ష్మీపురం, కొత్తపల్లి, కొర్లమడుగు, కృష్టాపురం, టిఎస్.పురం గ్రామాలలో కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి ఆదివారం ప్రచారం నిర్వహించారు. దర్శి అభివృద్ధే నా మేనిఫెస్టో, గ్రామాలలో మౌలిక సదుపాయాల కల్పనకు కట్టుబడి పని చేస్తాను కూటమిని గెలిపించారు. ఆమెకు ఎన్నికల ప్రచారంలో గ్రామ గ్రామాన నీరాజనాలు పలికారు. అపూర్వ స్వాగతం లభించింది. కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రజారాజ్యం విలీనానికి కన్నబాబే కారకుడు

- **డొక్కు స్కూటర్‌లో తిరిగే వ్యక్తి కోట్లకు పడగెత్తాడు**
- **చిరంజీవి భిక్షతో ఆ స్థాయికి ఎదిగాడు**
- **జనసేన అధినేత పవన్‌కళ్యాణ్ వ్యాఖ్యలు**

**కాకినాడ, మహానాడు:**

జనసేనాని పవన్‌కళ్యాణ్ ఆదివారం సాయంత్రం కాకినాడ రూరల్‌లో ఏర్పాటు చేసిన వారాహి విజయభేరి సభకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కాకినాడ రూరల్ వైసీపీ అభ్యర్థి కురసాల కన్నబాబుపై పలు వ్యాఖ్యలు చేశారు. కన్నబాబుకు, తనకు ప్రత్యేక సంబంధం ఉందని తెలిపారు. గత దశాబ్దకాలంగా నేను రోడ్ల మీద తిరుగుతూ, నలుగుతూ ఉన్నానంటే దాని వెనుక కారణం ఉందన్నారు. 2009లో ప్రజారాజ్యం పార్టీలో నా రాజకీయ ప్రస్థానం ప్రారంభమైం దని వివరించారు. పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేయడానికి మూలకారకుడు కురసాల కన్నబాబేనని తెలిపారు. ప్రజారాజ్యం పార్టీ పెట్టాలని 2008లో నిర్ణయం తీసుకున్న ప్పుడే నేను ప్రజల కోసం రోడ్ల మీదకు వస్తాను, తిరుగుతాను అని చెప్పాను. ఆ మాటకు నేను ఇప్పటికీ కట్టుబడే ఉన్నాను. కురసాల కన్నబాబు ఒక డొక్కు స్కూటర్‌లో మా వద్ద తిరుగుతుం దేవాడు. కన్నబాబు... ఇలా రా... అంటే పరిగెత్తుకుని వచ్చేవాడు. చిరంజీవికి ఏద్కైనా చిన్న ఇన్ఫర్మేషన్ కావాలంటే ఇచ్చే వ్యక్తి అంచెలంచెలుగా ఎదిగాడు. నాయకులుగా ఎదగడాన్ని మేం వ్యతిరేకించం. అభ్యంతరం చెప్పం కానీ, నువ్వు ఎవరిని తొక్కేసి నాయకుడిగా ఎదుగుతున్నా వన్నదే ముఖ్యం. కాకినాడ ప్రాంతంలో



శెట్టిబలిజలు, మత్స్యకారుల సామాజికవర్గాలు బలంగా ఉన్నాయి. నేను అన్ని కులాలకు సమ ప్రాధాన్యం ఇస్తాను. నేను ఒక కులానికి చెందిన వ్యక్తిని కాను. ఒక పార్టీకి అధినేతను. రాష్ట్రం బాగుండాలి, దేశం బాగుండాలి అని కోరుకునే వ్యక్తిని. టీడీపీ అధినేత చంద్రబాబు జైల్లో ఉన్నప్పుడు నేను ఏ పార్టీ అని ఆలోచించలేదు. రాష్ట్రం బాగుండాలంటే ఒక నాయకత్వం సరిపోదు, చాలామంది నాయకులు ఏకతాటి పైకి రావాలి. అనుభవజ్ఞుల్కైన నాయకులు ఉండాలి అని ఆలోచించాను. నలిగిపోతూ, కుమిలిపోతూ ఉన్న తెలుగుదేశం క్యాడర్‌కు జనసేన అండగా ఉందని రాజమండ్రి వచ్చి భుజం కాశాను. పొత్తులో భాగంగా చంద్రబాబు, బీజేపీ, మేం అందరం త్యాగాలు చేశాం అని వివరించారు.

## అనపర్తి కూటమి అభ్యర్థి నల్లమిల్లి ప్రార్ధనలు

**రాజమండ్రి, మహానాడు:** రాజమండ్రిలోని పలు చర్చిలలో ఫాదర్స్ జాన్ వెస్లీ, ప్రతాప్ సిన్హా, టి.జాన్ ఆధ్వర్యంలో ఆదివారం ప్రార్ధనలు నిర్వహిం చారు. రాజమహేంద్రవరం పార్లమెంట్ అనపర్తి నియోజకవర్గ ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రి కె.ఎస్.జవహర్, ఎంపీ అభ్యర్థి దగ్గుబాటి పురందేశ్వరి కుమారుడు దగ్గుబాటి హితేష్ పాల్గొన్నారు.



## ఆర్యవైశ్యులకు అండగా ఉంటా..

- **వేమూరు టీడీపీ అభ్యర్థి నక్కా ఆనందబాబు**
- **తెనాలిలో ఆత్మీయ సమావేశం**

**తెనాలి, మహానాడు:**

గుంటూరు జిల్లా తెనాలిలోని శుభమస్తు కల్యాణ మండపంలో ఆదివారం వేమూరు నియోజక వర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమావేశం జరిగింది. టీడీపీ అభ్యర్థి నక్కా ఆనందబాబు పాల్గొన్నా రు. ఈ సమావేశంలో ఆర్యవైశ్యుల సమస్యలు, వ్యాపారులు ఎదుర్కొంటున్న సమస్యలు, రాజకీయ అభివృద్ధి గురించి చర్చించారు. ఆర్యవైశ్యులకు తెలుగుదేశం పార్టీ, తన సహకారం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తూనుగుంట్ల సాయిబాబా, పెండేలా వెంకటరావు, కొల్లిపర రాధాకృష్ణమూర్తి, ఆలపాటి ఉపేంద్ర, పబ్బిశెట్టి వెంకట



సత్యకుమార్, నంబూరు గాంధీ, పొన్నగంటి నరేంద్రబాబు, పరుచూరి రవీంద్ర నాథ్,కల్వ మధు, కొల్లిపర వెంకట శివ బాపయ్య, చిదేళ్ల రంగారావు, వేమూరు నియోజకవర్గంలోని ఆర్య వైశ్యులు పాల్గొన్నారు.

## టీడీపీలోకి రొంపిచర్ల వైసీపీ నేత కాటం రామిరెడ్డి

- **వైసీపీలో నియంతృత్వ పోకడల వల్లే బయటకు...**
- **అరవిందబాబు, శ్రీకృష్ణదేవరాయలు విజయానికి కృషి చేస్తా**

**నరసరావుపేట, మహానాడు:**

రొంపిచర్ల మండలం సంతగుడిపాడు గ్రామానికి చెందిన వైసీపీ ముఖ్య నేత కాటం రామిరెడ్డి ఆదివారం ఉమ్మడి కూటమి నరసరావుపేట ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు లావు శ్రీకృష్ణదేవరా యలు, చదలవాడ అరవిందబాబు సమక్షంలో వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలోకి చేరారు. వారికి లావు, చదలవాడ పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ప్రస్తుతం మండలం లో జరుగుతున్న నాయకత్వ దోరణి, విలువ లేని విధానాల వల్లనే పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలోకి వచ్చినట్లు ఈ సందర్భంగా తెలిపారు. కులమతాలకు అతీతంగా ప్రజలకు సేవ చేస్తూ నిరంతరం అభివృద్ధి సాధించాలని తపనపడే లావు శ్రీకృష్ణదేవరాయలు వెంటే మా ప్రయాణం ఉంటుందని తెలిపారు. చదలవాడ అరవిందబాబు, లావు శ్రీకృష్ణదేవరాయలు విజయానికి



కృషిచేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా లావు శ్రీకృష్ణదేవ రాయలు మాట్లాడు తూ.. రామిరెడ్డి వంటి ముఖ్య నేతలు ఈరోజు తెలుగుదేశం పార్టీ వైపు మరలటం తమ విజయానికి సూచికమని తెలిపారు. వైసీపీకి చెందిన ఐ ప్యాక్ టీం సర్వేలు, అసత్య ప్రచారా లను ప్రజలు నమ్మాల్సిన అవసరం లేదని అన్నారు.

## సత్తనపల్లి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తాం

- **టీడీపీ అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ**

**సత్తెనపల్లి, మహానాడు:**

సత్తెనపల్లి పట్టణం 4వ వార్డు సంఘం బజారులో ఆదివారం కన్నా లక్ష్మీనారాయణ ప్రచారం నిర్వహించారు. అట్టహాసంగా భారీ ర్యాలీతో ఆయనకు స్వాగతం పలికారు. ఆయన మాట్లాడు తూ సత్తనపల్లి పట్టణంలో తాగునీటి సమస్య పరిష్కరిస్తామని తెలిపారు. జగన్ అధర్మ పాలన పై ధర్మాగ్రహ జ్వాల మొదల్కొంది. ఆయనకు రాజకీయ సమాధి కట్టడమే ప్రజాస్వామ్య న్యాయ మన్నారు. సత్తనపల్లి పట్టణంలో అభివృద్ధి జరిగింది అని స్థానికంగా ఉన్న నేతలు చెబుతున్నా రు. ఎక్కడ అభివృద్ధి జరిగిందో చూపిస్తారా అని ప్రశ్నించారు. డ్రైనేజీ వ్యవస్థలు సరిగ్గా లేవని , ఆయా రంగాల్లో సత్తెనపల్లి పట్టణం వెనుకబడి ఉందన్నారు. కొంచెం కూడా అభివృద్ధికి నోచుకోలేదని కూటమి



రాగానే అన్ని రంగాల్లో అభివృద్ధి చూపిస్తామని తెలిపారు. ఈ ప్రచారంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సుజనా వెంట క్యారేజీలు మోశావ్...సిగ్గులేదా?

- **అఫిడవిట్‌లో కేసులు దాచిపెట్టావ్**
- **ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తా**
- **కేశినేని నానిపై టీడీపీ నేత బుద్దా వెంకన్న ఫైర్**

**విజయవాడ, మహానాడు:**

టీడీపీ నేత బుద్దా వెంకన్న ఆదివారం విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. కేశినేని నానిని చూసి ఊసరవెల్లి కూడా సిగ్గు పడుతుందని మండిపడ్డారు. పశ్చిమ నియోజకవర్గంలో పర్యటించి సుజనా చౌదరి, చంద్రబాబుపై నోరు పారేసుకుంటున్నాడన్నారు. వెస్ట్ నియోజక వర్గాన్ని బెస్ట్ నియోజకవర్గం చేస్తామని సుజనా చెప్పారు. అర్థం చేసుకోకుండా ఈ సిగ్గులేని నాని నోటి కొచ్చినట్లు వాగుతున్నాడు. నానికి వాళ్ల అమ్మతో సహా కుటుంబసభ్యులే మద్దతు ఇవ్వడం లేదని వ్యాఖ్యానించారు. తమ్ముడు నీకు పోటీగా నిలబడితే..చెల్లి కూడా నీ చాయలకు రాలేదని, ఎవరి ద్వారా లబ్ధి, సాయం



పొందుతాడో వారినే తిట్టడం నాని నైజమన్నారు. సుజనా చౌదరి వెనుక క్యారేజీలు పట్టుకుని తిరిగేవాడివి..ఆయన నుంచి ఎంత సాయం పొందాడో మరచిపోయాడేమో అని హితవుపలికారు. 2014లో వేసిన అఫిడవిట్‌లో శ్రీరామ్ చిట్స్‌కు డబ్బులు ఇవ్వాలి. ఐవోబీకి ముప్పై కోట్లు బజాయిలు చెల్లించాలి. 2024 అఫిడవిట్ లో కూడా ఇవే అప్పులు రాశాడు. పదేళ్లుగా వాటిని ఎందుకు కట్టలేదని ప్రశ్నించారు. డబ్బులు ఎగ్గొట్టినందుకు చీటింగ్ కేసు పెట్టారు. కార్మికులను అన్యాయం చేసినందుకు కేసు పెట్టారు. ఈ కేసు విషయం అఫిడవిట్‌లో నాని ఎందుకు రాయలేదు. మోసం చేసిన నాని నామినేషన్ ను తిరస్కరించాలని కోరారు. కేసుల విషయం దాచిన కేశినేని నానిపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామని తెలిపారు.

## గ్రామాల్లో సమస్యలు పరిష్కరిస్తాం

**టీడీపీ అభ్యర్థి గోరంట్ల బుచ్చయ్య చౌదరి**

**రాజమండ్రి, మహానాడు:**

రాజమహేంద్రవరం రూరల్ కడియం మండలం జెగురుపాడు టీడీపీ గ్రామ కమిటీ నాయకు లు మర్రిడి రమేష్, పాతూరి రాజేష్ ఆధ్వర్యంలో ఆదివారం మీ ఇంటికి మీ గోరంట్ల కార్యక్ర మం నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే అభ్యర్థి గోరం ట్ల బుచ్చయ్య చౌదరి పాల్గొన్నారు. అనంతరం పలువురు వైసీపీ నాయకులు ఆయన సమక్షంలో పార్టీలో చేరారు. అనంతరం గోరంట, ఆయన



కుమార్తె కంఠంనేని శిరీష, టీడీపీ సీనియర్ నాయకులు గారపాటి అమర్నాథ్‌తో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ముఖ్యంగా డ్రైనేజీ సమస్య ఉందన్నారు. గ్రామాల్లో మురుగు నీరు పోయే విధంగా మెరుగు పరచాల్సిన అవసరం ఉందన్నారు. జగనన్న కాలనీలో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కూటమి అధికా రంలోకి వచ్చిన వెంటనే పాలెంలో 15 వేల ఇళ్ల నిర్మాణం చేసి ఇస్తామన్నారు.


Published by **Bodepudi Venkata Subbarao Managing Director** on behalf of Mahanadu Media pvt ltd. **Editor: Marthi Subrahmanyam** Phone: 9705311144